ఏదైనా ప్రయోగం విషయంలో దాని విమర్శకులు దానికి ఉంటారు. విదేశాల్లోని మాతృసంస్థల్లో అయ్యేదానితో పోల్చినప్పుడు తక్కువ ఖర్చుతో, విదేశీ విద్యావేత్తలతో భారతీయ విద్యార్థులు నాణ్యమైన విద్యను ఇక్కడే పొందేందుకు ఈ క్రమబద్ధీకరణ వీలు కల్పిస్తే, ఇది స్వాగతించాల్సిన విషయమే. అయితే ఐఐటీల వంటి మన ప్రథమశ్రేణి విద్యాసంస్థలను సాధారణంగా ఎంపిక చేసుకునే విద్యార్థులు కూడా ఈ కొత్త క్యాంపస్‌లలో చేరేలా ప్రభావితం అయితే, అది ఆందోళన కలిగించే అంశం అవుతుంది. అందుకే, నాణ్యతా ప్రమాణాలు ఎన్నో రెట్లు పెరిగినందున విద్యారంగానికి భారీ పెట్టుబడులు అవసరం. పరిశోధనా సౌకర్యాల్లో భారీ స్థాయి వృద్ధి అవసరం. ప్రభుత్వ నిధులను అలా ఉంచుతూనే, విదేశీ నిధులను అనుమతించడం, విజయవంతమైన వ్యవస్థలను అనుసరించడం మేలు.

ఎస్ఎస్ మంథా, ఏఐసీటీఈ (ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) మాజీ ఛైర్మన్; **అశోక్ ఠాకూర్**, కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖ మాజీ కార్యదర్శి ('ది హిందుస్థాన్ టైమ్స్' సౌజన్యంతో)

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

పరిస్థితి



ప్యూ రీసెర్చ్ సెంటర్ కొత్త అంచనాల ప్రకారం, యూఎస్‌లో 7,25,000 మంది భారతీయులు అక్రమంగా నివసిస్తున్నారు. అసలు సంఖ్య ఇంకా ఎక్కువ కూడా ఉండొచ్చు.

– మహమ్మద్ జుబేర్, జర్నలిస్ట్

తప్పదా?



ఉత్తరకాశిలోని సొరంగంలో చిక్కుకున్న ఆ 41 మంది చిట్టచివరికి బయటకు రాగానే, స్వాగతించడానికి 'ఆయన' అక్కడ ఉండి, వారి వెన్ను తడతాడేమో అన్న ఫీలింగ్ వస్తోంది.

– అతుల్ ఖత్రీ, కమెడియన్

జాగ్రత్త



తుర్కులకు (తుర్కియే) సమర్థమైన సైన్యం ఉంది. నెల రోజుల లోపలే తమ బలగాల సంఖ్యను 20 లక్షల సంఖ్యకు పెంచుకోగలరు. గమనిస్తూ ఉండండి.

– డగ్లస్ మాక్‌గ్రెగర్, యూఎస్ ఆర్మీ రిటైర్డ్ కల్నల్

బ్రాహ్మణ ఘనత



మీకు తెలుసా? ఉమ్మడి శకం 629లో భారత్‌కు హ్యూయన్ త్సాంగ్ ప్రయాణించక ముందే, సుయీ వంశ అధికారిక చరిత్ర (ఉమ్మడి శకం 610)... ఖగోళ శాస్త్రం, గణితం, రసాయన శాస్త్రం మీద బ్రాహ్మణులు రాసిన 12 పుస్తకాలను ఉపయుక్త గ్రంథ సూచిగా ఇచ్చింది. సుయీ వంశం చైనీస్ చరిత్రలో స్వర్ణయుగానికి పునాది వేసింది. (ఇక్కడ బ్రాహ్మణ అనేది పుస్తక శీర్షికల్లో భాగం కావడం విశేషం. ఉదా: పొలొమే సువాన్ ఫా– బ్రాహ్మణ గణితం; పొలొమే థియెన్ వెన్ చింగ్– బ్రాహ్మణ ఖగోళ కరదీపిక.)

– సావిత్రి ముముక్షు, డిజైనర్

రోజూ తినొచ్చు



ఒక్క ఖర్జూరం (8 గ్రా.) 23 కేలరీలను ఇస్తుంది. అది పొటాషియం, మ్యాగ్నీషియంలకు మంచి వనరు. రోజుకు 1–2 తినొచ్చు. స్థూలకాయులు, మధుమేహం ఉన్నవాళ్లు మాత్రం ఎక్కువ తినకుండా ఉంటే మంచిది.

– సుధీర్ కుమార్, న్యూరాలజిస్ట్

దశాబ్దాల విద్యాసుమ గంధం

స్వాతంత్య్రం వచ్చిన కొత్తలో దేశవ్యాప్తంగా పాఠశాలల స్థాపనకు ప్రాధాన్యం ఇచ్చారు. గుంటూరు జిల్లా రేపల్లె తాలుకా చాట్రగడ్డ (మైనేనివారిపాలెం) గ్రామంలో 1953లో 7 ఎకరాల స్థలంలో స్థాపించిన పాఠశాల అందులో ఒకటి. దీనికి ప్రధాన సంకల్పం చేసింది– రాజర్షి వీరమాచనేని ఆంజనేయశాస్త్రి. వారు మైనేనివారిపాలెం, నల్లూరు, శింగుపాలెం, మొర్తోట తదితర గ్రామాల ప్రజలను ఉత్తేజపరచి మలయాళ స్వాముల వారు పెట్టిన ఆశ్రమం పేరుతో 'సనాతన వేదాంత నిష్ఠాశ్రమ పాఠశాల' నెలకొల్పారు. అప్పటికి మద్రాసు రాష్ట్రంలో ఈ ప్రాంతం ఉండేది. పాఠశాల ప్రారంభించటానికి కావలసిన ఉత్తర్వులు వెలగపూడి రామకృష్ణ (కేసీపీ) ఇప్పించారు. గ్రామస్థులే పాఠశాల నిర్మించి, కొంత కాలం నిర్వహిస్తేనే ప్రభుత్వపరమైన సహాయం ఇస్తామనడంతో చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు చందాలు ఇచ్చి రెండు అంతస్తుల భవనం నిర్మించుకొని 'టాగూర్ బిల్డింగ్స్' అని నామకరణం చేసుకొన్నారు. గ్రామం నుండే సన్యాసాశ్రమం తీసుకున్న ఏర్పేడు వ్యాసాశ్రమ రెండవ పీఠాధిపతి శ్రీ విమలానంద స్వాములు పాఠశాల భవనం అయిన టాగూర్ బిల్డింగ్స్‌పై 'యా విద్యా సా విముక్తియే' అని ఆశీర్వదించి, ప్రకటించారు.



సనాతన వేదాంత నిష్ఠాశ్రమ పాఠశాల

గత ఏడు దశాబ్దాలలో ఈ పాఠశాల దేశం గర్వించ దగ్గ నాయకులు, డాక్టర్లు, విద్యావేత్తలు, వ్యాపార వేత్తలు, ఇంజినీర్లు, సైనికాధికారులు వంటివారిని ఎంతోమందిని తయారుచేసింది. ఇక్కడ చదివిన ఎందరో విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా స్థిరపడ్డారు. కాలక్రమేణా ఈ పాఠశాలలో చేరే విద్యార్థులు తగ్గిపోయారు. ఇది తెలుగు మాధ్యమ పాఠశాల కావడం, ఇందులో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకే ఉండడం వల్ల పిల్లలు చేరడం లేదు. పెద్దలు పెట్టిన పాఠశాలను ఎలాగైనా ముందుకు తీసుకు వెళ్ళాలనీ, ఎల్‌కేజీ నుండి 12 వరకు ఆంగ్ల మాధ్యమంలో పాఠశాల నిర్వహిస్తేనే మనుగడ ఉంటుందనీ భావించారు. అయితే దానికి సరిపోయే వనరులు సనాతన వేదాంత నిష్ఠాశ్రమ సంఘానికి లేవని భావించి, నిర్వహణ భారాన్ని ఈ పాఠశాల ఆశయాలకు దగ్గరగా ఉన్న 'శ్రీసరస్వతీ విద్యామందిర్' వారికి మార్చిలో అప్పగించటం జరిగింది. ఈ ఏడాది జూన్ 10న ఎస్.వి.ఎస్.ఎ. శ్రీ సరస్వతీ విద్యామందిర్ పునఃప్రారంభమైంది. తొలి సంవత్సరంలో ఎల్‌కేజీ నుండి 5వ తరగతి వరకు తరగతులు ప్రారంభించగానే 105 మంది చేరారు. క్రమేణా 12వ తరగతివరకు నిర్వహింపబడుతుంది.

ఈ సందర్భంగా ఏడు దశాబ్దాలపాటు ఈ పాఠశాలలో విద్య నభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఈ నవంబర్ 26న ఉదయం పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నాం. అందరూ ఆహ్వానితులైన ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుండి ఎంతోమంది పూర్వ విద్యార్థులు వారి కుటుంబాలతో కలిసి పాల్గొననున్నారు.

– సనాతన వేదాంత నిష్ఠాశ్రమ విద్యాసంఘం
(నవంబర్ 26న పూర్వ విద్యార్థుల సమ్మేళనం)


పిల్లల్లో వైజ్ఞానిక జిజ్ఞాస పెంచాలి!

సందర్భం



డా॥ దేవరాజు మహారాజు

ఇంగ్లిష్ నేచురలిస్ట్ ఛార్లెస్ డార్విన్ తన జీవ పరిణామ సిద్ధాంతం 'ఆన్ ది ఆరిజిన్ ఆఫ్ స్పెసీస్' (ON THE ORIGIN OF SPECIES)ను 1859 నవంబర్ 24న ప్రకటించారు. ఈ ఆధునిక వైజ్ఞానిక కాలానికి ఆ సిద్ధాంతం ఎంత ముఖ్యమో గ్రహించడానికి, ఆ శాస్త్రవేత్త మీద ఉన్న గౌరవం ప్రకటించుకోవడానికి 24 నవంబర్‌ను 'ఎవల్యూషన్ డే'గా ప్రపంచ దేశాలన్నీ జరుపుకొంటున్నాయి. దీన్ని పెద్ద ఎత్తున మన దేశంలో కూడా జరపడం చాలా అవసరం. ఎందుకంటే వైజ్ఞానిక దృక్పథం దేశంలో బలపడాలని చెప్పిన భారత తొలి ప్రధాని నెహ్రూ స్థాయిని తగ్గించాలని ప్రయత్నిస్తున్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ చర్యల్ని తిప్పి కొట్టడానికి సామాన్య ప్రజలు వివేకవంతులై ఇలాంటి వైజ్ఞానిక కార్యక్రమాల్లో పాల్గొనడం తప్పనిసరి. జీవ పరిణామ సిద్ధాంతం (థియరీ ఆఫ్ ఎవల్యూషన్) పనికి రానిదని ప్రభుత్వం సిలబస్ నుండి తొలగిస్తోంది. భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని ప్రవేశపెడతామంటోంది. ఇలాంటి వాటిని అడ్డుకోవాలంటే, ప్రగతిశీల భావాలు గల వారంతా వైజ్ఞానిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుపుకోవాలి.



'నిన్ను నువ్వు తెలుసుకో' అని దేవుణ్ణి ధ్యానిస్తూ కళ్ళు మూసుకోవడం కాదు, నువ్వెవరు? ఎన్ని పరిణామాలు జరిగి, నువ్వు ఇలా మారావు అన్నది తెలుసుకుంటే నీ కళ్ళు తెరుచుకుంటాయి. ఎన్నెన్ని మానవ జాతులు ఉద్భవించి అంతరించాయి. ఎన్ని వలసల తర్వాత నీ జాతి ఇప్పుడు నువ్వున్న ప్రాంతానికి చేరింది వంటి విషయాలు క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే, తప్పదు – జీవ పరిణామం గురించి పూర్తిగా తెలుసు కోవాలి. ఆ భగవంతుడి సృష్టిలో నీ పుటక ఒక భాగమని నువ్వింకా భావిస్తూ ఉంటే గనక, నీ మెదడ్లో చీకటి తొలగిపోలేదని అర్థం. చీకట్లోనే జీవితం బాగుందనుకునే వారితో మనకు పేచీ లేదు. జీవితంలో వెలుగులు కావాలనుకునేవారు తప్పక వైజ్ఞానిక స్పృహ పెంచుకుంటారు. జీవ పరిణామం గురించి తెలుసుకుంటారు. మత మౌఢ్యాన్ని చావు దెబ్బ తీసిన డార్విన్ పరిణామ సిద్ధాంతం వెలువడిన ఆ రోజును గుర్తు చేసుకుంటారు. ప్రతి సంవత్సరం 'ఎవల్యూషన్ డే' జరుపుకుంటారు.

అర్థవంతమైన వైజ్ఞానిక కార్యక్రమాలు విద్యాసంస్థల్లో గానీ, పౌర సమాజాల్లో గానీ, కుటుంబాల్లో గానీ ఏ ఒక్కటైనా నిర్వహిస్తున్నారా? లేదు కదా? అందుకే ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సైన్సు కార్యకర్తలు, బాధ్యతగల పౌరులు, వివేకవంతులైన అధికారులు, మరీ ముఖ్యంగా మహిళలు పూనుకుని దేశంలో కొనసాగుతున్న విషమ పరిస్థితులను అర్థం చేసుకుని, ఎక్కడికక్కడ ఎవరికి వారు వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించే కార్యక్రమాలకు రూపకల్పన చేసుకోవాలి. ఉట్టి ఆలోచనలతో పని జరగదు. వాటిని ఆచరణలో పెట్టాలి. విద్యాసంస్థల్లో పని చేసే వారిపై బాధ్యత మరింతగా ఉంది. విద్యార్థులకు జీవపరిణామంపై, డార్విన్‌పై, సందర్భాన్ని బట్టి ఇంకా అనేక వైజ్ఞానిక అంశాలపై వ్యాస రచన / ఉపన్యాస పోటీలు పెడుతూ వారిలో వైజ్ఞానిక జిజ్ఞాస పెంచాలి. భావి భారత పౌరులు వారే గనక, మనం వారి మీదే శ్రద్ధ పెట్టాలి. వారిని హేతుబద్ధంగా ఆలోచింప జేయాలి. మానవవాదులుగా తీర్చిదిద్దుకోవాలి. చేస్తున్న కార్యక్రమాలతో మనం మరొకరికి స్ఫూర్తినిస్తూ ఉండాలి.

వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత
(నేడు జీవ పరిణామ దినోత్సవం)

ఏది అధర్మం?

ధర్మం గురించి తెలుసుకోవటం ఎంత ముఖ్యమో, అధర్మం గురించి తెలుసుకోవటం కూడా అంతే ముఖ్యమని చెప్పాయి మన శాస్త్రాలు. రోగి స్వస్థత కోసం వైద్యుడు ముందుగా రోగ లక్షణాలు తెలుసుకొని వాటిని తొలగించటానికి ఏ విధంగా ప్రయత్నిస్తాడో, ఆ విధంగా ధర్మాచరణానికి ఆటంకం కలిగించే అధర్మం ఏమిటో తెలుసుకొని, దానిని అవశ్యం పరిహరించవలసిన విషయంగా మన వారు భావించారు. ఏది చెయ్యకూడదని పూజ్యులు మహాత్ములైన వారు నిర్ణయించారో, దానిని బుద్ధిపూర్వకంగా చెయ్యటం అధర్మమని పెద్దలు నిర్వచించారు.

అధర్మపరులు తాత్కాలికంగా భోగభాగ్యాలు అనుభవిస్తుండటం చూసి ధార్మికుడైనవాడు ఆశపడో, మోసపోయో తాను ఆ ఉచ్చులో చిక్కుకొనకూడదు. తాను తన ధర్మం విడనాడకూడదు. అధర్మాచరణ వల్ల ప్రాప్తించిన పాపం, పక్వమైనపుడు ఆ పాపం అధార్మికుణ్ణి సమూలంగా నాశనం చేస్తుంది. ధర్మ కార్యం పుణ్యం, అధర్మకార్యం పాపం. పాప పుణ్యాలు ఈ జన్మకే పరిమితమైనవి కావు. వచ్చే జన్మలో కూడా వెంట వస్తాయి. 'ఆత్మావై పుత్ర నామాసి' అని వేదం చెప్తోంది. తానే పుత్రుడుగా జన్మించినందున, అతడు అప్పుడు జన్మించినా, పుత్రుడి రూపంలో అనుభవించేది తానే.

జ్యోతిర్మయం

అధర్మవర్తనుడు తను చేసిన పాపం ఫలితాలను ఏ విధంగా అనుభవిస్తాడు అంటే, అతడు వ్యాధిగ్రస్తుడు కావచ్చు, అతడికి ధన నష్టం కలగవచ్చు, మతిస్థిమితం కరువు కావచ్చు, అతడిని దౌర్భాగ్యం వెన్నాడవచ్చు, సొంత మనుషులే పరాభవించవచ్చు, ఇట్లా అనేక విధాలుగా ఉండవచ్చు.

అధర్మజనితమైన పాపాల్లో మహాపాతకాల నుండి సామాన్య పాతకాల వరకు – భ్రూణ హత్య నుండి సరదా కోసం ఆడే అబద్ధాల వరకు – అనేక రకాలైన పెద్దా చిన్నవి ఉన్నవని శాస్త్రాల్లో చెప్పబడ్డవి. ఏ పాపమైనా అనుభవించనిదే తీరదన్నారు.

పాపాల్లో మళ్ళీ వ్యక్తిగతమైనవీ, దేశారిష్ట కారకమైనవీ ఉన్నాయంటారు. వ్యక్తిగతమైనవి అతడితో సరి. వాడి పాపం వాడినే కట్టి కుడుపుతుంది. దేశోపద్రవకారకమైనది అలా కాదు. అది దావానలంలా అందరినీ చుట్టుముడుతుంది. గ్రామానికీ, నగరానికీ, దేశానికీ అధిపతులుగా ఉన్నవారు తాము అధర్మం ఆచరించి, వారి వారి ప్రజల చేత ఆ అధర్మం ఆచరింపజేసినపుడు, ఆ అధర్మం వల్ల ఆ గ్రామానికీ, నగరానికీ, దేశానికీ అరిష్టం వాటిల్లుతుందని శాస్త్రం చెబుతోంది. ఉదాహరణకు రావణుడు 'సీతాపహరణం' అనే అధర్మం ఆచరించి, లంకలోని రాక్షసుల చేత కూడా అధర్మం ఆచరింపజేసినందున, రావణుడు నాశనం అవటమే కాక, వంశ నాశనం, లంకాదహనం వంటి అరిష్టాలు సంభవించాయి.

– దీవి సుబ్బారావు

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, కార్తీక మాసం, **తిథి:** శు.ఏకాదశి రా.10.22 వరకు, తదుపరి ద్వాదశి, **నక్షత్రం:** ఉత్తరాభాద్ర సా.5.24 వరకు, తదుపరి రేవతి, **వర్జ్యం:** తె.4.43 నుండి 6.13 వరకు (తెల్లవారితే శుక్రవారం), **దుర్ముహూర్తం:** ఉ.9.55 నుండి 10.43 వరకు, తదుపరి ప.2.25 నుండి 3.13 వరకు, **అమృత ఘడియలు:** ప.12.54 నుండి 2.24 వరకు, ప్రబోధనైకాదశి ; **రాహుకాలం:** ప.1.30 నుండి 3.00 వరకు, **యమగండం:** ఉ.6.00 నుండి 7.30 వరకు, **సూర్యోదయం:** 6.12, **సూర్యాస్తమయం:** 5.20.

చిట్టడవిలో 108 సిబ్బంది సాహసం

- నాలుగు కిలోమీటర్లు నడిచివెళ్లి అత్యవసర చికిత్స
- నిలిచిన గొర్రెల కాపరి ప్రాణాలు


ఫోల్డబుల్ క్లాత్‌స్ట్రెచర్‌లో గురవాంజినేయులు

గుర్రంకొండ: జనసంచారం లేని చిట్టడవిలో నాలుగు కిలోమీటర్లు నడుచుకొంటూ వెళ్లి అపస్మారక స్థితిలో ఉన్న ఓ గొర్రెల కాపరి ప్రాణాలను 108 సిబ్బంది నిలబెట్టిన ఘటన పలువురి ప్రశంసలను అందుకుంటుంది. వివరాల్లోకి వెళితే.. అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలంలోని టి.పసలవాండ్లపల్లె పంచాయతీ టి.మొరంపల్లె గ్రామానికి చెందిన గురవాంజినేయులు గొర్రెలు కాసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 20న ఇదే గ్రామానికి చెందిన మరో కాపరి రెడ్డెప్పతో కలసి గొర్రెల మందతో గ్రామానికి దక్షిణం వైపున్న ఎల్లుట్ల కొండల్లోకి వెళ్లారు. రాత్రిళ్లు అక్కడే మకాం వేశారు. గత సోమవారం రాత్రి గురువాంజినేయులు అన్నం తినలేదు. మంగళవారం వర్షం ఎక్కువగా కురడవంతో బాగా తడిసిపోయారు. దీనికి తోడు శరీరంలో చక్కెర నిల్వల శాతం బాగా తగ్గిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. తోడుగా వెళ్లిన మరో కాపరి రెడ్డెప్ప ఈ విషయాన్ని గురువాంజినేయులు భార్యకు తెలిపాడు. స్పందించిన 108 సిబ్బంది ఉమాపతి, రమేష్, శ్రీధర్‌రెడ్డి గ్రామానికి చెరుకుని.. గురవాంజినేయులు భార్య, కుమారుడ్ని తమ వెంట బెట్టుకుని అడవివైపు వెళ్లారు. కొద్దిదూరం వెళ్లిన తరువాత 108 వాహనం ముందుకు వెళ్లే పరిస్థితి కనిపించలేదు. దీంతో 108 సిబ్బంది వాహనంలో ఉన్న అత్యవసర మందులు, ఫోల్డ్‌బుల్ క్లాత్‌స్ట్రెచర్‌ను తమ వెంట తీసుకుని కొండల్లో రాళ్లు, ముళ్ల దారిలో సుమారు నాలుగు కిలో మీటర్లు ప్రయాణించి అపస్మారక స్థితిలో ఉన్న గురవాంజినేయులుకు వైద్య సేవలు అందించారు. వెంటనే ఫోల్డ్‌బుల్ క్లాత్‌స్ట్రెచర్‌పై గురవాంజినేయులను పడుకోబెట్టి మోసుకుంటూ అతి కష్టం మీద 108 వాహనం వద్దకు చేరుకున్నారు. అక్కడ మరోసారి అత్యవసర వైద్యసేవలు అందించడంతో గొర్రెల కాపరి స్పృహలోకి వచ్చాడు. వెంటనే వాల్మీకిపురం ప్రభుత్వాస్పత్రికి 108 వాహనంలో సిబ్బంది తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్పించి వైద్యసేవలు అందించారు. గొర్రెల కాపరి ఆరోగ్యం కుదుటపడటంతో క్షేమంగా ఇంటికి చేరుకొన్నాడు. 108 సిబ్బంది చూపిన చొరవను గ్రామస్తులు అభినందించారు.

అరకు కాఫీని ప్రోత్సహించేందుకు చర్యలు

- ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు నివేదిక పంపండి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి



సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని అరకు ప్రాంతంలో సాగు చేస్తున్న కాఫీని ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి పేర్కొన్నారు. అరకు కాఫీ సాగు, మార్కెటింగ్ సౌకర్యాలు తదితర అంశాలపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో వివిధ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. అరకు కాఫీ ఎంత విస్తీర్ణంలో సాగు అవుతోంది, దానికి గల మార్కెటింగ్ సౌకర్యాలు, కాఫీ పండ్లను కాఫీ గింజలుగా.. తదుపరి కాఫీ పౌడర్, ఇతర ఉత్పత్తులుగాను ప్రాసెస్ చేసేందుకు ఆ ప్రాంతంలో ఉన్న సదుపాయాలను ఆయన ఆరా తీశారు. కాఫీ బోర్డు పంటను కొనుగోలు చేస్తోందా, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడంలో దాని పాత్ర ఏమిటనే విషయాలపై సమావేశంలో చర్చించారు. రాయలసీమ ప్రాంతంలో వేరుశనగ, టమాటా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసిన విధంగానే కాఫీ పంటను ప్రాసెస్ చేసేందుకు వీలుగా స్థానికంగా ఒక మెగా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు తక్షణం ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేసి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ పంటను జాతీయ, అంతర్జాతీయంగా మార్కెటింగ్ చేసేందుకు టాటా వంటి బహుళజాతి సంస్థలతో టైఅప్ చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

గిరిజన యువతకు శిక్షణ

ప్రకృతి వ్యవసాయ కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ.. అరకు కాఫీకి జాతీయ, అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించే విధంగా వివిధ సంస్థలతో మాట్లాడుతున్నట్టు చెప్పారు. నైపుణ్య శిక్షణ సంస్థ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్ మాట్లాడుతూ.. అరకు కాఫీ మార్కెటింగ్, ఇతర అంశాల్లో స్థానిక గిరిజన యువతకు శిక్షణ ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అల్లూరి జిల్లా కలెక్టర్ సుమీత్‌కుమార్ వీడియో లింక్ ద్వారా అరకు కాఫీ సాగు, విస్తీర్ణం, ప్రాసెసింగ్, మార్కెటింగ్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేస్తూ ప్రస్తుతం లక్ష ఎకరాలకు పైగా విస్తీర్ణంలో అరకు కాఫీని సాగు చేస్తున్నట్టు తెలిపారు. గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ జె.వెంకట మురళి, జీజీజీ ఎండి సురేశ్‌కుమార్, మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఆహార శుద్ధి సంస్థ సీఈవో ఎల్.శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

హామీలా, హిందుత్వా?



ఆసక్తికరంగా రాజస్థాన్ పోరు

ఏ పార్టీకీ కనిపించని 'వేవ్'	గెహ్లోత్ పథకాలపై ప్రజల్లో సంతృప్తి	దిగజారిన శాంతిభద్రతలపై ఆందోళన

ప్రచారానికి నేటితో తెర, 25న పోలింగ్

ఎడారి రాష్ట్రం రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోరు చివరి దశకు చేరుకుంది. ఇక్కడ పాలక కాంగ్రెస్, విపక్ష బీజేపీ హోరాహోరీగా తలపడుతున్నాయి. నెల రోజులకు పైగా రాష్ట్రవ్యాప్తంగా పోటాపోటీ ప్రచారంతో ఇరు పార్టీలూ హోరెత్తించాయి. బీజేపీ ప్రచారానికి స్వయంగా ప్రధాని మోదీయే సారథ్యం వహించి కాలికి బలపం కట్టుకుని సుడిగాలి పర్యటనలు చేశారు. కాంగ్రెస్ తరఫున ప్రచార భారాన్ని ప్రధానంగా సీఎం అశోక్ గెహ్లోతే మోశారు. మోదీ మేనియాకు ప్రతి ఐదేళ్లకోసారి ప్రభుత్వాన్ని మార్చే ఆనవాయితీ తోడై తాము అందలమెక్కుతామని బీజేపీ నమ్మకం పెట్టుకుంది. గెహ్లోత్ వరుసబెట్టి ప్రకటిస్తూ వచ్చిన జనాకర్షక పథకాలు ఆ ఆనవాయితీకి ఈసారి అడ్డుకట్ట వేసి తమను మరోసారి గెలిపిస్తాయని కాంగ్రెస్ భావిస్తోంది. అయితే పోలింగ్ తేదీ సమీపించినా ఓటరు నాడి మాత్రం ఎవరికీ అందడం లేదు. ఏ పార్టీకీ అనుకూలంగా స్పష్టమైన 'వేవ్' కనిపించడం లేదు. దాంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇరు పార్టీలూ సర్వశక్తులూ ఒడ్డాయి. కాంగ్రెస్ ప్రధానంగా ఎన్నికల హామీలపై ఆధారపడగా బీజేపీ ఎప్పట్లాగే హిందుత్వ కార్డును వీలైనంతగా ప్రచారంలో పెట్టింది...

పథకాలకు థమ్సప్...

గెహ్లోత్ ప్రభుత్వ పనితీరుపై క్షేత్రస్థాయిలో పెద్దగా వ్యతిరేకత కన్పించకపోవడం విశేషం. సంక్షేమ పథకాలపై ప్రజల్లో బాగా సంతృప్తి ఉంది. సంక్షేమ పథకాలు పేదలను ఎంతగానో ఆదుకున్నాయని బీజేపీ మద్దతుదారులు కూడా అంగీకరిస్తుండటం విశేషం! చిరంజీవి బీమా యోజన లక్షల మంది పేద, మధ్య తరగతి కుటుంబీకులకు ఎంతో ఆదుకుందని సవాయ్ మధోపూర్‌లో పవన్ మీనా అనే పాన్ షాప్ యజమాని చెప్పుకొచ్చారు. ''నేను బీజేపీ మద్దతుదారును. కానీ ఈసారి కాంగ్రెస్ పాలనలో ప్రజలకు జరిగిన మంచి కొట్టొచ్చినట్టు కన్పిస్తూనే ఉంది'' అన్నారాయన. కాకపోతే ఇదంతా ఓట్ల రూపంలో బదిలీ అవుతుందా అన్నది చూడాలంటూ ముక్తాయించారు. 10 లక్షల ఉద్యోగాలతో పాటు తక్షణం కులగణన చేపట్టి, మైనారిటీలకు జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తామని కూడా కాంగ్రెస్ తాజా మేనిఫెస్టోలో చెప్పింది. ఇవన్నీ ఓటర్లను ఏ మేరకు ప్రభావితం చేస్తాయో చూడాల్సిందే.

శాంతిభద్రతలపై పెదవి విరుపు...

పథకాల సానుకూలతకు శాంతిభద్రతల విషయంలో జనంలో నెలకొన్న తీవ్ర అసంతృప్తి బాగా గండి కొట్టేలా కనిపిస్తోంది. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి మాత్రం దారుణంగా దిగజారిందని మెజారిటీ ప్రజలు వాపోతుండటం ప్రమాద ఘంటికేనంటున్నారు. ముఖ్యంగా ఇస్లాంను కించపరిచాడంటూ గతేడాది ఉదయ్‌పూర్‌లో ఓ టైలర్ షాప్ యజమానిని పట్టపగలే తల నరికి చంపిన తీరును ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నారు. దానికి తోడు మహిళలపై అకృత్యాలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోయిన తీరుపైనా జనం గగ్గోలు పెడుతున్నారు. పథకాల ఫలాలు అందరికీ అందుతున్నా ప్రాణాలకే భద్రత లేకపోతే ఏం లాభమని కోటాలో బట్టల షాపు నడుపుతున్న వినోద్ చేసిన వ్యాఖ్యలు జనాభిప్రాయానికి అద్దం పట్టేవే. ''గెహ్లోత్ ప్రభుత్వం బాగానే పని చేసింది. కానీ మార్పు అవసరం. బీజేపీ వస్తే బాగుంటుంది'' అన్నారాయన. బీజేపీకి ఓటేయడం చాలా అవసరమని కోటాకు చెందిన అమృత్ చౌహాన్ అనే ఆటోడ్రైవర్ చేసిన వ్యాఖ్యలు కూడా ఈ ధోరణినే ప్రతిఫలించాయి. ''శాంతిభద్రతలను చక్కదిద్దాలంటే యూపీ తరహా పాలన కావాల్సిందే. అప్పుడే ప్రధాని మోదీ చెబుతున్న హిందూ రాష్ట్ర స్థాపన సాధ్యం. కాంగ్రెస్ కేవలం ఒక్క సామాజిక వర్గానికే కొమ్ము కాస్తూ వస్తోంది'' అని చౌహాన్ చెప్పుకొచ్చారు.

ఈసారీ 199 సీట్లలోనే పోలింగ్!

రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి గురువారం సాయంత్రంతో తెర పడనుంది. పోలింగ్ శనివారం జరుగుతుంది. ఎన్నికల ఫలితాలు మరో నాలుగు రాష్ట్రాలతో కలిపి డిసెంబర్ 3న వెల్లడవుతాయి. అయితే రాష్ట్రంలో 200 అసెంబ్లీ స్థానాలకు గాను 199 స్థానాల్లో మాత్రమే పోలింగ్ జరగనుంది! కరణ్‌పూర్ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్‌సింగ్ కున్నర్ మృతితో అక్కడ పోలింగ్ వాయిదా పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇలా 199 స్థానాల్లోనే పోలింగ్ జరుగుతుండటం రాష్ట్ర చరిత్రలో ఇది వరుసగా మూడోసారి కావడం విశేషం! బీఎస్పీ అభ్యర్థుల మృతి కారణంగా 2018లో, 2013 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇలాగే ఒక అసెంబ్లీ స్థానంలో పోలింగ్ నిలిచిపోయింది.

- సాక్షి, నేషనల్ డెస్క్

తుది దశకు రెస్క్యూ ఆపరేషన్

57 మీటర్ల శిథిలాల గుండా 45 మీటర్ల డ్రిల్లింగ్ పూర్తి

మరో 12 మీటర్లు పూర్తయితే కార్మికులు బయటపడే అవకాశం

- నేడో, రేపో తీసుకొచ్చేందుకు అధికారుల ప్రయత్నాలు
- ముమ్మరంగా కొనసాగుతున్న 'ఉత్తర కాశీ' ఆపరేషన్

ఉత్తరకాశీ/న్యూఢిల్లీ: పది రోజులకుపైగా సిల్‌క్యారా సొరంగంలో చిక్కుకుపోయిన 41 మంది కార్మికులను సురక్షితంగా బయటకుతెచ్చే డ్రిల్లింగ్ పనులు తుది దశకు చేరుకున్నాయి. దేశ, విదేశీ నిపుణుల పర్యవేక్షణలో కొనసాగుతున్న సహాయక, డ్రిల్లింగ్ పనుల్లో భారీ పురోగతి కనిపిస్తోందని అక్కడి వర్గాలు వెల్లడించాయి. ఉత్తరాఖండ్‌లోని ఛార్‌ధామ్ ప్రాజెక్టులో భాగంగా సిల్‌క్యారా వద్ద కొండను తవ్వుతుండగా లోపల 57 మీటర్లమేర సొరంగం కూలిందని సహాయక బృందాలు అంచనావేస్తున్నాయి. ఇందులో ఇప్పటికే 39 మీటర్లమేర తవ్వగా బుధవారం సాయంత్రానికి మరో ఆరు మీటర్ల మేర డ్రిల్లింగ్ చేసి 'సహాయక' పైపును విజయవంతంగా జొప్పించారు. వీరి అంచనా ప్రకారం మరో 12 మీటర్లు తవ్వితే కార్మికులు చిక్కుకున్న చోటుకు పైపు చేరుకోవచ్చు. దాదాపు మీటరు వ్యాసమున్న ఈ స్టీల్ పైపులోంచి కార్మికులను బయటకు తీసుకురావాలని ప్రణాళిక సిద్ధంచేసిన సంగతి తెల్సిందే. కార్మికులను బయటకు రాగానే వారికి అత్యవసర ప్రథమ చికిత్స అందించేందుకు ఛాతి డాక్టర్లతో కూడిన 14 మంది వైద్య బృందాన్ని ఘటనాస్థలి వద్ద సిద్ధంగా ఉంచారు. 12 అంబులెన్సులను, 41 పడకల తాత్కాలిక ఆస్పత్రిని సిద్ధంచేశారు. మరీ అత్యవసరమనుకుంటే వారిని వెంటనే దగ్గర్లోని ఆస్పత్రికి ఆగమేఘాల మీద తరలించేందుకు హెలీకాప్టర్‌ను తెప్పించనున్నట్లు సమాచారం.

బగ్వాల్ పండుగ వారితోనూ చేసుకుందాం

''డ్రిల్లింగ్ విజయవంతంగా కొనసాగుతోంది. వారిని సురక్షితంగా బయటకు తీసుకొస్తాం. వారితో కలిసే స్థానిక బగ్వాల్ పండగ జరుపుకుందాం'' అని ప్రధాని కార్యాలయం మాజీ సలహాదారు భాస్కర్ ఖుల్బే ఘటనాస్థలి వ్యాఖ్యానించారు. దీపావళి పండగ తర్వాత స్థానిక గర్వాల్ ప్రాంతంలో బగ్వాల్ పండగ జరుపుకోవడం ఆనవాయితీ. అక్కడి బగ్వాల్‌ను ఈ ఏడాది గురువారం జరుపుకుంటున్నారు. మరోవైపు, రెస్క్యూ ఆపరేషన్ పురోగతిపై రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీతో ప్రధాని మోదీ బుధవారం మాట్లాడారు.

సొరంగంలో కూలింది ఎక్కడ ?

సిల్‌క్యారా బెండ్ నుంచి మొదలుపెట్టి బార్కోట్ వరకు కొండ కింద 4.531 కి.మీ.ల మేర సొరంగం తవ్వుతున్నారు. సిల్‌క్యారా వైపు నుంచి 2.340 కి.మీ.ల మేర సొరంగం తవ్వకం, అంతర్గత నిర్మాణం పూర్తయింది. సొరంగం ముఖద్వారం నుంచి దాదాపు 205–260 మీటర్ల మార్క్ వద్ద దాదాపు 57 మీటర్ల పొడవునా సొరంగం కూలింది. అదే సమయంలో ఆ మార్క్ దాటి సొరంగం లోపలి వైపుగా కార్మికులు పనిలో ఉన్నారు. అంటే దాదాపు రెండు కిలోమీటర్ల మేర విశాలమైన ప్రాంతంలో కార్మికులు చిక్కుకుపోయారు. 57 మీటర్ల వెడల్పైన శిథిలాలున్నాయి. ఇంతే వెడల్పున శిథిలాల గుండా పైపును జొప్పించి వారిని బయటకు తెచ్చేందుకు యత్నిస్తున్నారు.




బుధవారం టన్నెల్‌లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్న ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది



41 మంది కార్మికులు బయటికి రాగానే వారికి తక్షణం చికిత్స అందించేందుకు ఉత్తర కాశీ జిల్లా ఆస్పత్రిలో సిద్ధమవుతున్న పడకలు

టన్నెల్‌లో ప్రస్తుత పరిస్థితి ఊహాచిత్రం



మళ్లీ ఓపెన్‌ఏఐలోకి సామ్ ఆల్ట్‌మన్



శాన్ ఫ్రాన్సిస్కో: కృత్రిమ మేధ(ఏఐ) రంగంలో సంచలనం సృష్టించిన చాట్‌జీపీటీ తయారీసంస్థ ఓపెన్‌ఏఐ మరోసారి వార్తల్లో నిలిచింది. సీఈవో బాధ్యతల నుంచి తప్పుకున్న సామ్ ఆల్ట్‌మన్‌ను తిరిగి అదే పదవిలోకి తీసుకుంటున్నట్లు ఓపెన్‌ఏఐ తాజాగా ప్రకటించింది. తనను తొలగించిన కంపెనీ బోర్డును పునర్‌వ్యవస్థీకరించాలని సామ్ పెట్టిన షరతుకు ఓపెన్‌ఏఐ ఒప్పుకున్నట్లు సమాచారం. ఇందుకు అనుగుణంగానే కొత్తగా బ్రెట్ టైలర్ నేతృత్వంలో నూతన బోర్డును ఏర్పాటుచేస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఇటీవల బహిష్కరణ తర్వాత సామ్‌ను మైక్రోసాఫ్ట్‌కు చెందిన నూతన అడ్వాన్స్‌డ్ ఏఐ పరిశోధనా బృందంలో చేర్చుకుంటున్నట్లు మైక్రోసాఫ్ట్ సారథి సత్య నాదెళ్ల ప్రకటించడం తెల్సిందే. సామ్‌ను మళ్లీ సంస్థలోకి తీసుకోవాలని వాటాదారుల నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో అతని షరతులకు సంస్థ ఒప్పుకోకతప్పలేదని తెలుస్తోంది. సంస్థలోకి పునరాగమనాన్ని సామ్ ధ్రువీకరించారు. మళ్లీ కృత్రిమ మేధ విభాగంలో అవిశ్రాంతంగా పనిచేస్తానని ప్రకటించారు.

సరిహద్దుల్లో ఉగ్రకాల్పులు

రాజౌరీ/జమ్మూ: జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు కెప్టెన్‌లు, ఒక హవీల్దార్, ఒక జవాను వీరమరణం పొందారు. కాల్పులు జరుగుతున్న అటవీప్రాంతంలో నక్కిన ఇద్దరు ఉగ్రవాదులను తుదముట్టించేందుకు మరింతగా భద్రతా బలగాలు అక్కడకు చేరుకుంటున్నాయని సైన్యాధికారులు బుధవారం చెప్పారు. నక్కిన ఇద్దరు ఉగ్రవాదులు విదేశీయులని సైన్యం వెల్లడించింది. గులాబ్‌గఢ్ అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు దాక్కున్నారనే సమాచారంలో గాలింపు చేపట్టగా ధరమ్‌సాల్ పరిధిలోని బజిమాల్ సమీపంలో ఈ కాల్పుల ఘటన చోటుచేసుకుందని ఆర్మీ ట్వీట్‌చేసింది. ఈ ఘటనలో ఒక మేజర్, ఒక జవాను గాయపడ్డారు.

కెనడాకు మళ్లీ ఈ వీసా సేవలు

ఒట్టావా/న్యూఢిల్లీ: కెనడాతో దౌత్య వివాదం నేపథ్యంలో ఆ దేశస్తులకు నిలిపేసిన ఎలక్ట్రానిక్ వీసాల జారీ సేవలను కేంద్రం పునరుద్ధరించింది. ఒట్టావాలోని భారత హై కమిషన్ బుధవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో చేసిన పోస్ట్‌లో ఈ మేరకు వెల్లడించింది. చేసింది. కెనడాలో ఖలిస్తానీ వేర్పాటువాద నేత హర్దీప్‌సింగ్ నిజ్జర్ గుర్తు తెలియని వ్యక్తుల కాల్పుల్లో మరణించడం, అది భారత గూఢచారుల పనేనని ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించడం తెలిసిందే. దాంతో ఇరు దేశాల సంబంధాలు బాగా క్షీణించాయి.

కాల్పులకు విరామం

ఇజ్రాయెల్-హమాస్ ఒప్పందం

- నేటి నుంచి 4 రోజుల పాటు అమలు
- ఇజ్రాయెల్ మంత్రివర్గం ఆమోదముద్ర
- ఖతార్, ఈజిప్ట్, యూఎస్ మధ్యవర్తిత్వం
- హమాస్ చెర నుంచి 50 మందికి విముక్తి
- బదులుగా 150 మంది పాలస్తీనా ఖైదీల విడుదల!
- ప్రతి 10 మంది విడుదలకు ఒక్కో రోజు అదనపు విరామం



జెరూసలేం/ఐరాస: తాత్కాలికంగానైనా ప్రార్థనలు ఫలించాయి. ప్రపంచ దేశాల విన్నపాలు ఫలితమిచ్చాయి. తీవ్ర ప్రతీకారేచ్ఛతో గాజాపై ఆరు వారాలుగా వైమానిక, భూతల దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ ఓ మెట్టు దిగొచ్చింది. అంతర్జాతీయ సమాజం విజ్ఞప్తి మేరకు తాత్కాలికంగా కాల్పుల విరమణకు ఎట్టకేలకు అంగీకరించింది. ఈ మేరకు ఒప్పందాన్ని ఇజ్రాయెల్ మంత్రివర్గం బుధవారం ఆమోదించింది. ''ఇజ్రాయెల్ నాలుగు రోజుల పాటు కాల్పులను పూర్తిగా నిలిపేస్తుంది. బదులుగా హమాస్ తన చెరలో ఉన్న 240 మందిపై చిలుకు బందీల్లో 50 మందిని విడిచిపెడుతుంది'' అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కార్యాలయం పేర్కొంది. బందీలందరినీ విడిపించేందుకు కట్టుబడి ఉన్నట్టు తెలిపింది. ఒప్పందంలో భాగంగా తమ జైళ్లలో మగ్గుతున్న పాలస్తీనియన్లను విడుదల చేసేందుకు ఇజ్రాయెల్ అంగీకరించినట్టు సమాచారం. హమాస్ చెర నుంచి బయట పడేవారిలో అత్యధికులు మహిళలు, పిల్లలే ఉంటారని చెబుతున్నారు. ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా మహిళలు, పిల్లలను విడిచి పెట్టనుందని ఖతర్ వెల్లడించింది. ఈజిప్ట్, అమెరికాతో పాటు ఖతర్ కూడా ఇరు వర్గాల చర్చలకు మధ్యవర్తిగా వ్యవహరించడం తెలిసిందే. నిత్యావసరాలతో సహా సర్వం నిండుకుని మానవీయ సంక్షోభంతో అల్లాడిపోతున్న గాజాకు ఈ నాలుగు రోజుల్లో అదనపు సాయాన్ని అనుమతించేందుకు ఇజ్రాయెల్ అంగీకరించినట్టు ఖతర్ విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఒప్పందం మలి దశలో భాగంగా మున్ముందు ఇరువైపుల నుంచి మరింత మంది బందీలు విడుదలవుతారని చెప్పుకొచ్చింది. కాల్పుల విరమణ గురువారం ఉదయం పదింటి నుంచి అమల్లోకి రానుంది. యుద్ధాన్ని ఆపేది లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కుండబద్దలు కొట్టారు! నాలుగు రోజుల విరామం ముగియగానే గాజాపై దాడులు పునఃప్రారంభం అవుతాయని ఆయన స్పష్టం చేశారు. ''మేం ముట్టడిలో ఉన్నాం. హమాస్‌ను నిర్మూలించి మా లక్ష్యాలన్నింటినీ సాధించేదాకా యుద్ధాన్ని కొనసాగించి తీరతాం'' అని ప్రకటించారు. దీర్ఘకాలిక యుద్ధానికి సైన్యం మరింతగా సన్నద్ధమయ్యేందుకు విరామం ఉపయోగపడుతుంది తప్ప సైనికుల స్థైర్యాన్ని తగ్గించబోదని ఆయన అన్నారు. అయితే హమాస్ చెరలోని బందీల్లో ప్రతి 10 మంది విడుదలకు ప్రతిగా కాల్పుల విరామాన్ని ఒక రోజు చొప్పున పెంచేందుకు ఇజ్రాయెల్ సమ్మతించింది. కాల్పుల విరమణను ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సహా పలు దేశాధినేతలు స్వాగతించారు. ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7న హమాస్ ఇస్లామిక్ మిలిటెంట్లు మెరుపు దాడికి దిగడం తెలిసిందే. 1,200 మందికి పైగా ఇజ్రాయెలీలను హతమార్చడంతో పాటు 240 మందికి పైగా బందీలుగా గాజాకు తరలించారు. ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు దిగి గాజాపై ఆరు వారాలుగా క్షిపణులు, బాంబుల వర్షం కురిపిస్తోంది.

ఏం జరగనుంది...

- ఇజ్రాయెల్, హమాస్ రెండూ నాలుగు రోజుల పాటు కాల్పులను పూర్తిగా నిలిపేస్తాయి.
- ముందు తమ వద్ద ఉన్న బందీల్లోంచి 50 మంది మహిళలు, చిన్నారులను రోజుకు 12 మంది చొప్పున హమాస్ విడుదల చేస్తుంది.
- అనంతరం ఇజ్రాయెల్ కూడా తన జైళ్లలో మగ్గుతున్న పాలస్తీనియన్లను విడుదల చేస్తుందని ఖతర్ ప్రకటించింది.
- బహుశా గురువారమే బందీల విడుదల ప్రక్రియ మొదలవ్వొచ్చని వైట్‌హౌస్ అభిప్రాయపడింది.
- ఈ నాలుగు రోజుల్లో గాజాకు అదనపు మానవీయ సాయాన్ని ఇజ్రాయెల్ అనుమతిస్తుంది.

ఇప్పట్లో మళ్లీ కాల్పులుండనట్టే...!

విరామానికి స్వస్తి చెప్పి ఇజ్రాయెల్ ఇప్పట్లో గాజాపై మళ్లీ దాడులకు దిగడం కష్టమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ''50 మంది బందీలు విడుదలైతే మిగతా వారినీ విడిపించాలంటూ కుటుంబీకుల నుంచి ఇజ్రాయెల్ ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుంది. అందులోనూ హమాస్ తన చెరలో ఉన్న సైనికులను చిట్టచివరన గానీ వదిలిపెట్టదు. అప్పటిదాకా దాడులు మొదలుపెట్టేందుకు వారి కుటుంబాలు ఒప్పుకోకపోవచ్చు'' అని పరిశీలకులు అంటున్నారు. అదే సమయంలో హమాస్ దీన్ని తమ విజయంగా చెప్పుకుంటే అది నెతన్యాహూ సర్కారుకు ఇబ్బందికరంగా పరిణమించవచ్చు. మరోవైపు, గాజాపై ఇజ్రాయెల్ దాడులు బుధవారం కూడా తీవ్ర స్థాయిలో కొనసాగాయి. ఉత్తర గాజాలో జబాలియా శరణార్థి శిబిరం బాంబు దాడులతో దద్దరిల్లింది. హమాస్ కూడా రోజంతా ఇజ్రాయెల్‌పైకి రాకెట్ దాడులు కొనసాగించింది.

ప్రాంతీయ సంక్షోభంగా మారొద్దు: మోదీ

న్యూఢిల్లీ: ఇజ్రాయెల్–హమాస్ పోరు ప్రాంతీయ సంక్షోభంగా రూపుదాల్చకుండా అడ్డుకోవాలని ప్రధాని మోదీ జీ20 దేశాధినేతలకు పిలుపునిచ్చారు. బుధవారం జీ20 శిఖరాగ్ర సదస్సు వర్చువల్ భేటీ సందర్భంగా జీ20 దేశాధినేతలనుద్దేశిస్తూ ప్రధాని మోదీ ప్రసంగించారు. '' ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించేది లేదు. ఉగ్రవాదం కారణంగా ప్రపంచంలో ఎక్కడ పౌరులు మరణించినా తీవ్రంగా ఖండించాల్సిందే. బందీలను వదిలేస్తామంటూ హమాస్ మిలిటెంట్లు ప్రకటించడం నిజంగా స్వాగతించాల్సిన విషయం. గాజాలో నిరంతర మానవతా సాయం అందించడం తప్పనిసరి. ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం ప్రాంతీయ సంక్షోభంగా పరిణామం చెందకుండా చూడాల్సిన బాధ్యత మనందరిది. పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరత నెలకొనాలి' అని మోదీ వ్యాఖ్యానించారు. ' ఇటీవలి కాలంలో కృత్రిమ మేధ(ఏఐ) దుర్వినియోగమవడం ఆందోళకరం. ఈ విషయంలో భారత వైఖరి సుస్పష్టం. ఏఐ రంగం అంతర్జాతీయ క్రమబద్ధీకరణకు ప్రపంచదేశాలతో కలిసి పనిచేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది'' అని మోదీ స్పష్టంచేశారు. ఉక్రెయిన్ యుద్ధంలో మాదిరి గాజా స్ట్రిప్‌లో అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం తనను షాక్‌కు గురిచేసిందని భేటీ సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యాఖ్యానించారు. వర్చువల్ భేటీలో బ్రెజిల్, యూఏఈ, రష్యా, కెనడా, బంగ్లాదేశ్ దేశాధినేతలతోపాటు ఐరాపా కమిషన్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సారథులు పాల్గొన్నారు.

నిజం మాట్లాడే సొంత నేతలనూ బహిష్కరిస్తుంది

రాజస్తాన్‌లో ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శలు



జైపూర్: రాజస్తాన్‌లో ఎన్నికల ప్రచారసభల్లో అధికార కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ మరింతగా విమర్శనాస్త్రాలు సంధించారు. బిల్వాడా జిల్లాలోని కోట్రీ గ్రామంలో భారీ బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. ' కాంగ్రెస్ కుటుంబం ముందు ఎవరైనా నిజం మాట్లాడితే ఇక అంతే. సొంత పార్టీ నేతలు అని కూడా చూడకుండా నిర్దాక్షిణ్యంగా పార్టీ నుంచి బహిష్కరిస్తారు. ఒకప్పుడు రాజేశ్ పైలట్ ఆహార సమస్యపై కాంగ్రెస్ కుటుంబాన్నే సవాల్ చేశారు. దీంతో అప్పటి నుంచి రాజేశ్ పైలటే కాదు ప్రస్తుతం ఆయన కుమారుడు సచిన్ పైలట్ సైతం పార్టీ ఆగ్రహానికి గురికావాల్సి వచ్చింది. 1997లో పార్టీ అధ్యక్ష పదవికి సీతారాం కేసరికి పోటీగా ఎన్నికల్లో నిల్చున్నందుకు రాజేశ్ పైలట్‌పై పార్టీ కన్నెర్రజేసింది. ఇప్పుడు ముఖ్యమంత్రి పదవి కోసం అశోక్ గెహ్లోత్‌తో పోటీపడినా అధిష్టానం దీవెనలు సచిన్‌కు దక్కలేదు'' అన్నారు.

అసెంబ్లీ సాక్షిగా రేపిస్టులకు క్లీన్ చిట్

''అసెంబ్లీ సాక్షిగా రేపిస్టులకు రాష్ట్ర మంత్రులే క్లీన్‌చిట్ ఇస్తున్నారు. ఇలాంటి పాలనలో మన తల్లులు, కూతుళ్లు, అక్కాచెల్లెళ్లకు రక్షణ ఏది? ఈ ఐదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకోవడంలో ఏ ఒక్క అవకాశాన్నీ కాంగ్రెస్ వదిలిపెట్టలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు ముగింపు పలకాల్సిన సమయమొచ్చింది. కమలానికి మీరు వేసే ఒక్కో ఓటు కాంగ్రెస్‌ను తుడిచిపెట్టేందుకు దోహదపడుతుంది'' అని మోదీ అన్నారు. అంతకుముందు దుంగార్‌పూర్ జిల్లాలోని సాగ్వారా పట్టణంలో ర్యాలీలో మోదీ ప్రసంగించారు. కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. మరోవైపు, మోదీ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీతో పాటు సచిన్ పైలట్ కూడా ఖండించారు. ఆయన సొంత పార్టీపై దృష్టి పెడితే మంచిదని సచిన్ సూచించారు.

మేమొస్తే రాజస్తాన్‌లో కులగణన

రాష్ట్రంలో ఎన్నికల ప్రచార సభలో రాహుల్ హామీ



జైపూర్: రాజస్తాన్ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. బుధవారం ధోల్‌పూర్, భరత్‌పూర్‌లలో జరిగిన ప్రచారసభల్లో రాహుల్ పాల్గొని ప్రసంగించారు. ' దేశ రక్షణ కోసం పాటుపడేందుకు సైన్యంలో చేరాలని కలలు కనే లక్షలాది మంది యువత ఆశలను మోదీ సర్కార్ అగ్నిపథ్ పథకం తెచ్చి చిదిమేసింది. ఈ ఎన్నికల్లో గెలిచాక రాష్ట్రంలో, సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు తర్వాత దేశవ్యాప్తంగా కులగణన చేపడతాం. దళితులు, వెనుకబడిన తరగతుల జనాభా వంటి సమగ్ర వివరాలు బహిర్గతంకావాలంటే కులగణన జరగాల్సిందే. మోదీ హయాంలో దేశవ్యాప్తంగా ప్రజా సంపద పంపిణీ ఏ విధానంలో జరుగుతోందనేది పెద్ద ప్రశ్నగా మారింది'' అని రాహుల్ వ్యాఖ్యానించారు.

అప్పుడలా.. ఇప్పుడిలా

''తాను ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తినని మోదీ పదేపదే చెప్పుకునేవారు. నేను ఎప్పుడైతే కులగణన డిమాండ్ తెరపైకి తీసుకొచ్చానో అప్పటి నుంచి ఆయన మాట మార్చారు. దేశంలో ఒక్కటే కులం ఉందట. అది 'పేదకులమట'' అని రాహుల్ ఎద్దేవాచేశారు. 'ప్రజాధనం లూటీ చేయడంలో మోదీ, కుబేరుడు గౌతమ్ అదానీ, హోం శాఖ మంత్రి అమిత్ షా బిజీగా మారారు. ముందుగా ప్రధాని మోదీ టీవీల్లో ప్రత్యక్షమై హిందువుల, ముస్లింల గురించి ప్రసంగాలు దంచేస్తూ ప్రజల దృష్టి మరల్చుతారు. వెంటనే గౌతమ్ అదానీ వెనక నుంచి వచ్చి ప్రజల జేబుల్లోని సొమ్ము నొక్కేస్తారు. ఆ తర్వాత ప్రజా వ్యతిరేకత, ఆందోళన అణచివేసేందుకు లాఠీ పట్టుకుని అమిత్ షా సిద్ధంగా ఉంటారు. ఇపుడు దేశంలో ప్రభుత్వం ఇలాగే నడుస్తోంది. మోదీ అనుక్షణం చానెళ్లలో కనిపిస్తూనే ఉంటారు. ఎందుకంటే ఆ చానెళ్లకు అధిపతి అదానీ కదా. మోదీనే ప్రజాధనాన్ని అదానీకి ముట్టజెప్తారు. విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, సిమెంట్ కర్మాగారాలను ధారాదత్తం చేస్తారు. అదానీకి అనుగుణంగా చట్టాలు చేస్తారు. పెద్ద నోట్లను రద్దుచేస్తారు'' అని రాహుల్ విమర్శించారు.

గుంజీలు తీస్తూ విద్యార్థి మృతి

జాజ్‌పూర్(ఒడిశా): బడి ఆవరణలో స్నేహితులతో ఆడుకుంటున్న విద్యార్థికి టీచర్ వేసిన శిక్ష ప్రాణం మీదకు తెచ్చింది. నాలుగో తరగతి విద్యార్థి గుంజీలు తీస్తూ కుప్పకూలి ఆస్పత్రిలో కన్నుమూసిన విషాద ఘటన ఒరాలీ గ్రామం దగ్గర్లోని సూర్యనారాయణ్ నోడల్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో జరిగింది. రసూల్‌పూర్ బ్లాక్ విద్యాధికారి(బీఈఓ) నీలాంబర్ మిశ్రా తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం పదేళ్ల పిల్లాడు రుద్ర నారాయణ్ సేథీ బడి ప్రాంగణంలో మధ్యాహ్నం పూట మూడు గంటలకు తోటి విద్యార్థులతో ఆడుకుంటున్నాడు. అది క్లాసులు జరిగే సమయం కావడంతో ''క్లాస్ వదిలేసి ఏంటీ ఆటలు?'' అంటూ కోప్పడి అక్కడి టీచర్.. సేథీసహా ఐదుగురిని గుంజీలు తీయండని ఆదేశించారు. దీంతో గుంజీలు తీస్తూ సేథీ కొద్దిసేపటికి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే అతడిని దగ్గర్లోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి, మెరుగైన వైద్యం కోసం కటక్‌లోని ఎస్‌సీబీ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రికి తీసుకొచ్చేలోపే చిన్నారి ప్రాణాలు కోల్పోయాడని వైద్యులు ధృవీకరించారు. ' చిన్నారి మరణానికి వీళ్లే కారకులు అంటూ ఎవ్వరూ మాకు ఫిర్యాదు చేయలేదు. కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని బీఈఓ నీలాంబర్ స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. C1/202/2023 Dt : 22-11-2023

ఫారం నెం.VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం లో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన ఏలూరు జిల్లా [illegible] మండలం, [illegible] గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూరు + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే ఇళ్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం [illegible] 2013వ సంవత్సరం 30 వ చట్టంలోని 15వ విభాగం [illegible] సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఇళ్ళు వగైరాలను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కొరకు సంస్థ వారు ఆవశ్యకమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18నకు [illegible]. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలో 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువను అనుబంధించిన షెడ్యూల్ దాఖలా ఇళ్లు మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనముకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కొరకు అవసరమైనవని ఇందుమూలముగా ప్రకటన చేయుచున్నారు.

షెడ్యూలు

మండలం: వేలేరుపాడు గ్రామం: [illegible] గూడెం

వరుస సంఖ్య	ఆర్.ఎస్. నెం.	విస్తీర్ణం (Sq.ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	కట్టడముల వివరము	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	—	5/120	పద్మ సదానంద రావు తండ్రి వెంకయ్య	పుంజ	ఖాళీ స్థలం	దారి	దారి	దారి	డాబా ఇల్లు, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, వంట పాక, పశువుల పాక	మామిడి-4, జామ 3, జీడి 1
2	గ్రామ కంఠం	—	5/119	పద్మ మహాలక్ష్మి భర్త లక్ష్మయ్య	పుంజ	ఖాళీ స్థలం	పద్మ మంత్రమ్మ	దారి	దారి	ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, ఏసి షీట్ షెడ్, ఏసి షీట్ వంట షెడ్, బాత్ రూమ్	అరటి 4, బొప్పాయి -1, జామ-1
3	గ్రామ కంఠం	---	3/57	పద్మ సీతమ్మ భర్త కిష్టయ్య	పుంజ	దారి	దారి	సున్నం రాముడు	దారి	ఏసి షీట్ షెడ్	---
4	గ్రామ కంఠం	---	5/113	పద్మ భీమమ్మ భర్త ముసలయ్య	పుంజ	జల్లి పుల్లేష్	పద్మ కన్నమ్మ	దారి	ఖాళీ స్థలం	డాబా ఇల్లు, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, వంట పాక	జామ-1, మామిడి-1
5	గ్రామ కంఠం	---	5/114	జల్లి పుల్లేష్ తండ్రి నాగులు	పుంజ	దారి	పద్మ భీమమ్మ	దారి	ఖాళీ స్థలం	డాబా ఇల్లు, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, వంట పాక, పశువుల పాక, బాత్ రూమ్	జామ-1, జీడి-1, సీతాఫలం -1, బొప్పాయి 2
6	గ్రామ కంఠం	---	5/129	జల్లి భీమయ్య తండ్రి నాగులు	పుంజ	జల్లి వెల్లమ్మ	దారి	పద్మ కిష్టయ్య	దారి	డాబా ఇల్లు, వెదురు దబ్బల గోడలు, వంట పాక, పశువుల పాక	మామిడి-1, నిమ్మ 1, కొబ్బరి 1, చింత 1
7	గ్రామ కంఠం		5/130	జల్లి వెల్లమ్మ భర్త [illegible]	పుంజ	ఖాళీ స్థలం	జల్లి భీమయ్య	పద్మ కిష్టయ్య	దారి	డాబా ఇల్లు, వంట పాక	మామిడి 1, నిమ్మ 1, జామ 1
8	గ్రామ కంఠం		5/128	పద్మ మంత్రమ్మ భర్త వెంకయ్య	పుంజ	పద్మ లక్ష్మీ రాజ్యం	పద్మ మంత్రమ్మ	దారి	దారి	డాబా ఇల్లు, సిమెంట్ గోడలు, ఏసి షీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్, పశువుల పాక, బాత్ రూమ్	జీడి 1, చింత 2, కొబ్బరి-1, రావి -1
9	గ్రామ కంఠం	---	5/125	పద్మ వీరయ్య తండ్రి రాముడు	పుంజ	దారి	బడిస కోగమ్మ	పద్మ చంద్రమ్మ	దారి	ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్	చింత-1, నిమ్మ-1
10	గ్రామ కంఠం	---	3/32	పద్మ సంద్రమ్మ భర్త పాపయ్య	పుంజ	దారి	బొడిస కోగమ్మ	దారి	పద్మ వీరయ్య	డాబా ఇల్లు, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్	---
11	గ్రామ కంఠం	---	5/117	పద్మ లక్ష్మయ్య తండ్రి వెంకయ్య	పుంజ	ఖాళీ స్థలం	మడకం ఆదెమ్మ	ఖాళీ స్థలం	దారి	డాబా ఇల్లు, వెదురు దబ్బల గోడలు, పెంకు పాక, పశువుల పాక	జామ-1, వేప-1, మామిడి-2, [illegible] -2
12	గ్రామ కంఠం	---	5/118	మడకం గాంధీ రాజు తండ్రి [illegible]	పుంజ	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	మడకం ఆదెమ్మ	డాబా ఇల్లు, వెదురు గోడలు, వంట పాక	తాటి-1
13	గ్రామ కంఠం	---	5/119	మడకం ఆదెమ్మ భర్త [illegible]	పుంజ	పద్మ లక్ష్మయ్య	దారి	మడకం గాంధీ రాజు	దారి	డాబా ఇల్లు, వెదురు గోడలు, పెంకు పాక	జామ-1
14	గ్రామ కంఠం	---	5/122	బాడిస కోగమ్మ భర్త సింగయ్య	పుంజ	పద్మ చంద్రమ్మ	దారి	దారి	పద్మ రామమ్మ	డాబా ఇల్లు, వెదురు దబ్బల గోడలు, వంట పాక, పశువుల పాక	నిమ్మ-1
15	గ్రామ కంఠం	---	5/122	బాడిస కాంత తండ్రి సింగయ్య	పుంజ	పద్మ చంద్రమ్మ	దారి	దారి	బడిస కోగమ్మ	డాబా ఇల్లు, వెదురు దబ్బల గోడలు	[illegible] 1
16	గ్రామ కంఠం		5/123	పద్మ రామమ్మ భర్త వల్లయ్య	పుంజ	పద్మ వీరయ్య	దారి	బడిస కోగయ్య	దారి	డాబా ఇల్లు, వెదురు దబ్బల గోడలు, పశువుల పాక, బాత్ రూమ్	నిమ్మ 1
17	గ్రామ కంఠం		5/124	పద్మ ముత్తయ్య తండ్రి వల్లయ్య	పుంజ	దారి	రోడ్డు	దారి	పద్మ లక్ష్మయ్య	డాబా ఇల్లు, ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, వంట పాక, పశువుల పాక, బాత్ రూమ్	గానుగ 1
18	గ్రామ కంఠం	---	5/124	పద్మ రాజ్ కుమార్ తండ్రి ముత్తయ్య	పుంజ	దారి	దారి	పద్మ ముత్యాలు	పద్మ లక్ష్మీ	ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్	సీతా ఫలం-2, బొప్పాయి-2
19	గ్రామ కంఠం	---	5/128	పద్మ లక్ష్మీ భర్త బజారు	పుంజ	దారి	రోడ్డు	పద్మ రాజ్ కుమార్	పద్మ ముత్తమ్మ	డాబా ఇల్లు	మామిడి -1, సీతా ఫలం-2
20	గ్రామ కంఠం	---	7/5	పద్మ ముత్తమ్మ భర్త బొజ్జి	పుంజ	దారి	రోడ్డు	పద్మ లక్ష్మీ	దారి	డాబా ఇల్లు	గానుగ-1
21	గ్రామ కంఠం	---	7/3	పద్మ బాల రాజు తండ్రి బజారు	పుంజ	ఖాళీ స్థలం	పద్మ రాజేశ్వరి	దారి	పద్మ నాగేశ్వర రావు	డాబా ఇల్లు, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, వంట పాక, డాబా బ్రాయిలర్ పాక, పశువుల పాక, బాత్ రూమ్	బొప్పాయి-1, తాటి-4, కొబ్బరి-4
22	గ్రామ కంఠం		7/6	పద్మ రాజేశ్వరి భర్త బజారు	పుంజ	పద్మ బాల రాజు	[illegible]	దారి	దారి	డాబా ఇల్లు	జీడి 1
23	గ్రామ కంఠం		5/135	పద్మ నాగేశ్వర రావు తండ్రి రాముడు	పుంజ	ఖాళీ స్థలం	[illegible]	[illegible] రాము	ఖాళీ స్థలం	ఏసి షీట్ రూఫ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, వంట పాక, పశువుల పాక, బాత్ రూమ్, మేకల పాక	నిమ్మ 1
24	గ్రామ కంఠం	---	5/132	[illegible] రాము తండ్రి [illegible]	పుంజ	పద్మ రాజేశ్వరి	[illegible]	దారి	పద్మ నాగేశ్వర రావు	డాబా ఇల్లు, సిమెంట్ వర్క్, సిసి ఫ్లోరింగ్, వంట పాక	తాటి-1, మామిడి-3, జామ-2, సీతా ఫలం-2, నిమ్మ-1
25	గ్రామ కంఠం	---	5/123	పద్మ రాజులు తండ్రి బజారు	పుంజ	[illegible] నాగమ్మ	పద్మ ప్రసాద్	దారి	పోడియం లక్ష్మణ్ రావు	ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, వంట పాక, బాత్ రూమ్	నిమ్మ-1, తాటి -1
26	గ్రామ కంఠం	---	5/123	పద్మ ప్రసాద్ తండ్రి రాజులు	పుంజ	పద్మ రాజులు	దారి	దారి	పోడియం లక్ష్మణ్ రావు	ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్	---
27	గ్రామ కంఠం	---	5/136	పోడియం లక్ష్మణ్ రావు తండ్రి [illegible]	పుంజ	పద్మ నాగేశ్వర రావు	ఖాళీ స్థలం	పద్మ రాజులు	పద్మ రాజులు	డాబా ఇల్లు, సిసి ఫ్లోరింగ్, ఐరన్ షీట్ షెడ్, బాత్ రూమ్	అరటి-5, చింత 1, [illegible], మామిడి 1
28	గ్రామ కంఠం		5/138	జోడే వెంకటేష్ తండ్రి వీరయ్య	పుంజ	కుంజ [illegible]	తెల్లం [illegible]	దారి	జోడే వీరయ్య	ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్	మామిడి 2, జామ 2, బొప్పాయి-5
29	గ్రామ కంఠం		5/138	జోడే రంగారావు తండ్రి వెంకయ్య	పుంజ	ఖాళీ స్థలం	దారి	పోడియం లక్ష్మణ్ రావు	జోడే వెంకయ్య	ఐరన్ షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్	నిమ్మ 1
30	గ్రామ కంఠం	---	5/139	తెల్లం బజారు తండ్రి [illegible]	పుంజ	రోడ్డు	తెల్లం లక్ష్మీ	స్కూల్	తెల్లం రాము	డాబా ఇల్లు, బాత్ రూమ్	బాదం-1, వేప-1, నిమ్మ-1, బొప్పాయి-1
31	గ్రామ కంఠం	---	5/141	తెల్లం లక్ష్మీ భర్త రాజు	పుంజ	తెల్లం బజారు	సున్నం సీతా	స్కూల్	జోడే సత్యనారాయణ	డాబా ఇల్లు	జామ-1
32	గ్రామ కంఠం	---	5/140	తెల్లం పొసమ్మ భర్త రాము	పుంజ	రోడ్డు	సున్నం [illegible]	తెల్లం బజారు	జోడే సత్యనారాయణ	డాబా ఇల్లు	మామిడి-2, తాటి-4, బొప్పాయి-3
33	గ్రామ కంఠం	---	5/145	జోడే రాములమ్మ భర్త సత్యనారాయణ	పుంజ	రోడ్డు	దారి	తెల్లం రాము	కారం [illegible]	డాబా ఇల్లు, బాత్ రూమ్	వేప-1, మామిడి-1, సీతాఫలం-1, నిమ్మ-1, జామ-1
34	గ్రామ కంఠం	---	3/149	కారం కుమారి భర్త కిష్టయ్య	పుంజ	రోడ్డు	సున్నం మంత్రమ్మ	దారి	రోడ్డు	డాబా ఇల్లు, ఐరన్ షెడ్, బాత్ రూమ్	గానుగ-1
35	గ్రామ కంఠం	---	5/142	శ్రీరామ పద్మమ్మ భర్త లక్ష్మయ్య	పుంజ	సున్నం భద్రమ్మ	సున్నం సరోజిని	స్కూల్	సున్నం సత్తి రాజు	ఏసి షీట్, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్	జామ-3, వేప-1, [illegible]-1, సీతా ఫలం-2
36	గ్రామ కంఠం	---	8/13	తాటి ముత్తయ్య తండ్రి [illegible]	పుంజ	కారం రాజమ్మ	సోడే బాబు	మడకం సురేష్	ఖాళీ స్థలం	ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్	---
37	గ్రామ కంఠం	---	8/14	కారం రాజమ్మ భర్త గంగ రాజు	పుంజ	దారి	మడకం సురేష్	దారి	ఖాళీ స్థలం	డాబా ఇల్లు, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్	---
38	గ్రామ కంఠం	---	8/15	మడకం సురేష్ తండ్రి బుచ్చయ్య	పుంజ	కారం రాజమ్మ	సోడే బాబు	దారి	ఖాళీ స్థలం	ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్	తాటి-2, రావి-1, మామిడి-1
39	గ్రామ కంఠం	---	7/10	సోడే బాబు తండ్రి [illegible]	పుంజ	మడకం సురేష్	దారి	దారి	సున్నం బాబు	ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, వంట పాక, రూమ్, మేకల పాక	జీడి-1, తాటి-2, మామిడి-3
40	గ్రామ కంఠం	---	8/16	సున్నం బాబు తండ్రి ముత్తయ్య	పుంజ	ఖాళీ స్థలం	దారి	సోడే బాబు	దారి	డాబా ఇల్లు, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్, పశువుల పాక	తాటి-1
41	గ్రామ కంఠం		8/17	బంధం సీత బాబు తండ్రి సీతా రాముడు	పుంజ	బంధం మారమ్మ	దారి	దారి	ఖాళీ స్థలం	ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, డాబా ఇల్లు, బాత్ రూమ్	జామ 1, గానుగ 1, మామిడి-1, సపోటా-2, అరటి -1
42	గ్రామ కంఠం	---	8/18	బంధం మారమ్మ భర్త సీతా రాముడు	పుంజ	దారి	బంధం సీత బాబు	దారి	ఖాళీ స్థలం	అరటిగ షీట్ హౌస్, సిమెంట్ గోడలు	మామిడి-1, గానుగ-1
43	గ్రామ కంఠం	---	8/19	పూసం రామలక్ష్మి భర్త మల్లయ్య	పుంజ	పూసం చంద్ర రావు	దారి	ఐంతం [illegible] బాబు	సవలం నాగ రాజు	డాబా ఇల్లు, వెదురు గోడలు	వేప-1, మామిడి-1, టేకు-1, తాటి-1
44	గ్రామ కంఠం	---	8/20	పూసం చంద్ర రావు తండ్రి మల్లయ్య	పుంజ	ఖాళీ స్థలం	పూసం రామమ్మ	ఐంతం [illegible] బాబు	సవలం నాగ రాజు	డాబా ఇల్లు, బాత్ రూమ్	తాటి-5, టేకు-1, మామిడి-2
45	గ్రామ కంఠం	---	8/21	సవలం నాగ రాజు తండ్రి కన్నయ్య	పుంజ	కోడి ముత్తమ్మ	దారి (రోడ్డు)	పూసం రాములమ్మ	కుంజ తమ్మయ్య	డాబా ఇల్లు, వెదురు దబ్బల మట్టి గోడలు, వంట పాక	గానుగ-1, తాటి-1, మామిడి-4, సుబాబుల్-1
46	గ్రామ కంఠం	---	8/22	జోడే ముత్తమ్మ భర్త రాముడు	పుంజ	ఖాళీ స్థలం	సవలం నాగ రాజు	పూసం సుందర రావు	కుంజ తమ్మయ్య	డాబా ఇల్లు, బాత్ రూమ్	తాటి-1, గానుగ-1, సుబాబుల్ -1, చింత-1, మామిడి 2
47	గ్రామ కంఠం	---	8/23	కుంజ తమ్మయ్య తండ్రి కన్నయ్య	పుంజ	ఖాళీ స్థలం	దారి	సవలం నాగ రాజు	ఖాళీ స్థలం	డాబా ఇల్లు, వెదురు మట్టి గోడలు, వంట పాక, పశువుల పాక	మామిడి-2, చింత-1, కొబ్బరి 1
48	గ్రామ కంఠం		5/150	సున్నం నారాయణ తండ్రి బజారు	పుంజ	దారి	దారి	దారి (ఖాళీ స్థలం)	సున్నం సీత	డాబా ఇల్లు	
49	గ్రామ కంఠం	---	8/5	సున్నం సరోజిని తండ్రి ముత్తయ్య	పుంజ	శ్రీరామ బాల కృష్ణ	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఏసి షీట్ షెడ్, బాత్ రూమ్	సీతాఫలం-1, జామ 4, మునగ 1, బొప్పాయి
50	గ్రామ కంఠం		8/2	సున్నం నాగ తండ్రి ముత్తయ్య	పుంజ	దారి	ఖాళీ స్థలం	చెరువు	సున్నం నాగ మణి	డాబా ఇల్లు, ఏసి షీట్ సిమెంట్ వాల్స్, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్, పశువుల పాక	జామ 2, మామిడి 3, బొప్పాయి-2, సీతాఫలం-3, సుబాబుల్-1
51	గ్రామ కంఠం	---	8/3	సున్నం నాగ మణి భర్త జోగా రావు	పుంజ	దారి	సున్నం శివ కృష్ణ	దారి	సున్నం అప్పమ్మ	డాబా ఇల్లు, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్	బొప్పాయి-7, మామిడి-2, కరివేపాకు-1, చింత-2
52	గ్రామ కంఠం	---	3/103	సున్నం శివ కృష్ణ తండ్రి జోగయ్య	పుంజ	సున్నం లక్ష్మమ్మ	ఖాళీ స్థలం	దారి	సున్నం సీతా రాజు	ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, పశువుల పాక	మామిడి-1, జామ-1, నిమ్మ-1
53	గ్రామ కంఠం	---	8/8	సున్నం సీత రాజు తండ్రి రాజయ్య	పుంజ	సున్నం సింగయ్య	సున్నం నాగేష్	సున్నం శివ కృష్ణ	రోడ్డు	ఐరన్ షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్, పశువుల పాక	మామిడి-3, రావి-1, జీడి-1
54	గ్రామ కంఠం	---	8/9	సున్నం రామయ్య తండ్రి చిన్నయ్య	పుంజ	సున్నం పాపారావు	మడెం [illegible]	ఖాళీ స్థలం	రోడ్డు	డాబా ఇల్లు, బాత్ రూమ్	సీతాఫలం-4, మామిడి-2, జామ-1, నిమ్మ-1
55	గ్రామ కంఠం	---	8/56	సున్నం రామమ్మ భర్త శ్రీను	పుంజ	కారం వెంక టేశ్వర్లు	సున్నం నర సమ్మ	రోడ్డు	కారం రాము దేవి	డాబా ఇల్లు, ఐరన్ షెడ్, బాత్ రూమ్	మామిడి-2, జామ-2, వేప-2, బొప్పాయి 2, కరివేపాకు 1
56	గ్రామ కంఠం		8/51	సున్నం నరసమ్మ తండ్రి మంగయ్య	పుంజ	సున్నం రాజయ్య	సున్నం వెంకమ్మ	రోడ్డు	సున్నం బుల్లెమ్మ	డాబా ఇల్లు	నిమ్మ 1, [illegible] 1, బొప్పాయి 1, మామిడి 1
57	గ్రామ కంఠం		8/53	సున్నం వెంకయ్య తండ్రి నాగయ్య	పుంజ	దారి	జల్లి [illegible]	రోడ్డు	పద్మ బాబు	ఐరన్ షీట్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, పశువుల పాక, బాత్ రూమ్, మేకల పాక	జామ 2, మామిడి 2, బొప్పాయి 2, నిమ్మ-1, సీతాఫలం-1, బాదం-1
58	గ్రామ కంఠం	---	8/140	జల్లి జానకి భర్త బోజ్జి	పుంజ	సున్నం వెంకయ్య	బంధం రాముడు	రోడ్డు	మొట్టం నర్సమ్మ	డాబా ఇల్లు, బాత్ రూమ్	తాటి-4, మామిడి-1
59	గ్రామ కంఠం	---	8/38	మడివి పద్మమ్మ తండ్రి మరయ్య	పుంజ	జల్లి జానకి	రోడ్డు	రోడ్డు	బంధం రాముడు	డాబా ఇల్లు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్, పశువుల పాక	కొబ్బరి-1, మామిడి-1, నిమ్మ-1, జామ-1
60	గ్రామ కంఠం	---	8/38	మడివి రాంబాబు తండ్రి చిరయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	డాబా ఇల్లు	---
61	గ్రామ కంఠం	---	7/12	బంధం రాముడు తండ్రి కన్నయ్య	పుంజ	బంధం కన్నా రావు	రోడ్డు	రోడ్డు	బంధం ముత్తయ్య	డాబా ఇల్లు	మామిడి-1, నిమ్మ-2, టేకు-1
62	గ్రామ కంఠం	---	7/12	బంధం కన్నా రావు తండ్రి రాముడు	పుంజ	మొట్టం నర్సమ్మ	బంధం రాముడు	మాడివి చిన్నయ్య	బంధం పెద్ద కన్నయ్య	డాబా ఇల్లు	కొబ్బరి-1, జామ-2
63	గ్రామ కంఠం	---	7/36	బంధం ముత్తయ్య తండ్రి కన్నయ్య	పుంజ	బంధం పెద్ద కన్నయ్య	రోడ్డు	బంధం రాముడు	మొట్టం వెంకటేష్	డాబా ఇల్లు, వంట పాక, పశువుల పాక	మామిడి-2, జామ-2, అరటి -1, తాటి-1, జామాయిల్-1
64	గ్రామ కంఠం	---	8/85	మొట్టం వెంకటేష్ తండ్రి భద్రయ్య	పుంజ	ఖాళీ స్థలం	రోడ్డు	బంధం పెద్ద కన్నయ్య	మడకం ప్రశాంత్	డాబా ఇల్లు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్-2	మామిడి-8, జామ-2, సీతాఫలం-2, వేప 2, నిమ్మ 1, తాటి 5, అరటి-1
65	గ్రామ కంఠం		8/42	బంధం రామారావు తండ్రి పెదయ్య	పుంజ	పద్మ బాబు	పద్మ రాజు	మొట్టం నర్సమ్మ	మడకం సురేష్	ఏసి షీట్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్, వంట పాక	మామిడి 5, సీతా ఫలం-4, కొబ్బరి-1, వేప-1, నిమ్మ-1, జామ-2, బాదం-1
66	గ్రామ కంఠం	---	8/43	పద్మ బాబు తండ్రి కన్నయ్య	పుంజ	బంధం బుచ్చమ్మ	బంధం రామారావు	సున్నం వెంకయ్య	[illegible] కృష్ణ	డాబా ఇల్లు, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, వంట పాక, బాత్ రూమ్	మామిడి-2, తాటి-2, బాదం-2, జామ-1
67	గ్రామ కంఠం	---	8/48	పద్మ పవన్ కళ్యాణ్ తండ్రి బాబు	పుంజ	సున్నం శివ	మొట్టం పద్మ	సున్నం వెంకయ్య	పద్మ బాబు	డాబా ఇల్లు	---
68	గ్రామ కంఠం	---	3/127	సున్నం శివ తండ్రి రాజులు	పుంజ	సున్నం బుల్లెమ్మ	సున్నం వెంకమ్మ	దారి	పద్మ బాబు	డాబా ఇల్లు, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, వంట పాక	నిమ్మ-1, జామ-1, మామిడి 1, [illegible] 1
69	గ్రామ కంఠం		3/126	సున్నం బుల్లెమ్మ భర్త రాజులు	పుంజ	కారం లక్ష్మి దేవి	సున్నం శివ	సున్నం నర సమ్మ	బద్దులు రమణ	ఏసి షీట్ సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్	జామ 1, కరివేపాకు 1
70	గ్రామ కంఠం		8/49	కారం లక్ష్మి దేవి భర్త వెంకటేశ్వర్లు	పుంజ	కారం రాము	సున్నం బుల్లెమ్మ	పద్మ మంత్ర లక్ష్మి	సున్నం రాజయ్య	ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్, వంట పాక, పశువుల పాక	బత్తాయి 1, జామ-1
71	గ్రామ కంఠం	---	3/100	కారం రాము తండ్రి వీరయ్య	పుంజ	రోడ్డు	కారం రాము దేవి	కారం వెంక టేశ్వర్లు	పద్మ కిష్టయ్య	డాబా ఇల్లు, బాత్ రూమ్, పశువుల పాక	వేప-1, నిమ్మ-1, జామ-1, కరివేపాకు-1
72	గ్రామ కంఠం	---	8/48	పద్మ సుజాత భర్త కిష్టయ్య	పుంజ	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్	మామిడి-3, చింత-1, జామ-1
73	గ్రామ కంఠం	---	8/48	పద్మ కిష్టయ్య తండ్రి మల్లయ్య	పుంజ	రోడ్డు	పద్మ మంత్ర లక్ష్మి	దారి	పద్మ లక్ష్మయ్య	ఏసి షీట్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, వంట పాక, బాత్ రూమ్, కోళ్ల పాక, పశువుల పాక	మామిడి -3, నిమ్మ 2, సపోటా-1, వేప-1, జామ-1, కరివేపాకు -1
74	గ్రామ కంఠం	---	6/134	పద్మ ముత్యాలక్ష్మి భర్త కిష్టయ్య	పుంజ	పద్మ కన్నయ్య	బద్దం రమణ	దారి	పుల్లి మురళీ కృష్ణ	డాబా ఇల్లు	మామిడి-2, సీతా ఫలం-2
75	గ్రామ కంఠం	---	6/141	బద్దం రమణ తండ్రి ఎర్రయ్య	పుంజ	పద్మ కన్నయ్య	పద్మ బాబు	సున్నం బుల్లెమ్మ	సున్నం వెంకమ్మ బాబు	డాబా ఇల్లు, బాత్ రూమ్	మామిడి-3, జామ-1, నిమ్మ-1, జామాయిల్-1
76	గ్రామ కంఠం	---	3/47	పుల్లి మురళీ కృష్ణ తండ్రి సత్యనారాయణ మూర్తి	పుంజ	రోడ్డు	సున్నం వెంకమ్మ బాబు	పద్మ ముత్యాలక్ష్మి	రోడ్డు	డాబా ఇల్లు	---
77	గ్రామ కంఠం	---	3/45	సున్నం వెంకమ్మ బాబు తండ్రి జోగయ్య	పుంజ	పుల్లి మురళీ కృష్ణ	బద్దం బాబు	పద్మ ముత్యాలక్ష్మి	రోడ్డు	డాబా ఇల్లు, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్, వంట పాక, పశువుల పాక	మామిడి-1
78	గ్రామ కంఠం		3/46	బద్దం బాబు తండ్రి ఎర్రయ్య	పుంజ	సున్నం వెంకమ్మ బాబు	బడిసి శ్రీను	బద్దం రమణ	రోడ్డు	డాబా ఇల్లు, వంట పాక	జామ 1, మామిడి 1
79	గ్రామ కంఠం		6/142	పద్మ లక్ష్మమ్మ తండ్రి మల్లయ్య	పుంజ	రోడ్డు	సున్నం పొట్టయ్య	రోడ్డు	గంగల రాముడు	డాబా ఇల్లు, ఐరన్ షెడ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్, ఐరన్ షెడ్	వేప 1, మామిడి 2, చింత-2
80	గ్రామ కంఠం	---	3/26	కుంజా రాముడు తండ్రి మల్లయ్య	పుంజ	రోడ్డు	సున్నం కృష్ణ	పద్మ లక్ష్మయ్య	సున్నం రాజు	డాబా ఇల్లు, వంట పాక, బాత్ రూమ్, పశువుల పాక	మామిడి-3, జామ-2
81	గ్రామ కంఠం	---	3/25	సున్నం రాజు తండ్రి ముసలయ్య	పుంజ	రోడ్డు	కుంజ రమేష్	కుంజా రాముడు	ఖాళీ స్థలం	ఐరన్ షీట్ సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్, వంట పాక, పశువుల పాక	మామిడి-2, సీతా ఫలం-1, కరివేపాకు-1
82	గ్రామ కంఠం	---	3/28	సున్నం కృష్ణ తండ్రి పొట్టయ్య	పుంజ	కుంజా రాముడు	కుంజ సీతయ్య	సున్నం పొట్టయ్య	ఖాళీ స్థలం	డాబా ఇల్లు	చింత-2, మామిడి-4, గానుగ-4, వేప 1, తాటి 1, జామ 1, [illegible] 1
83	గ్రామ కంఠం	---	3/28	సున్నం ముత్తమ్మ భర్త వెంకయ్య	పుంజ	సున్నం బుచ్చయ్య	సున్నం నాగ మణి	సున్నం సరోజిని	ఖాళీ స్థలం	ఏసి షీట్ షెడ్, బాత్ రూమ్	---
84	గ్రామ కంఠం		3/29	సున్నం పొట్టయ్య తండ్రి ముత్తయ్య	పుంజ	పద్మ లక్ష్మయ్య	కుంజ సీతయ్య	దారి	సున్నం కృష్ణ	డాబా ఇల్లు	
85	గ్రామ కంఠం		3/30	కుంజ సీతయ్య తండ్రి మల్లయ్య	పుంజ	సున్నం కృష్ణ	జోడే వీరయ్య	దారి	ఖాళీ స్థలం	డాబా ఇల్లు, బాత్ రూమ్, పశువుల పాక	చింత 2, మామిడి 1, వేప-1, బొప్పాయి -1
86	గ్రామ కంఠం		3/31	జోడే వీరయ్య తండ్రి ముత్తయ్య	పుంజ	కుంజ సీతయ్య	తెల్లం జానకి	జోడే వెంకటేశ్	ఖాళీ స్థలం	డాబా ఇల్లు, బాత్ రూమ్, పశువుల పాక	బొప్పాయి 3, జామ-3, మామిడి-3, నిమ్మ-3, అరటి-2
87	గ్రామ కంఠం	---	3/33	తెల్లం జానకమ్మ భర్త వెంకయ్య	పుంజ	కోడే వెంకటేష్	మాడివి లక్ష్మి	దారి	ఖాళీ స్థలం	డాబా ఇల్లు, వంట పాక, బాత్ రూమ్, పశువుల పాక	మామిడి-2, వేప-1, కరివేపాకు-1
88	గ్రామ కంఠం	---	3/58	మొట్టం వెంకయ్య తండ్రి లక్ష్మయ్య	పుంజ	రోడ్డు	మొట్టం రమేష్	దారి	మడకం రమణ	డాబా ఇల్లు, మేకల పాక	వేప-1, ఎర్ర చందనం-1, టేకు-1, కొబ్బరి-1
89	గ్రామ కంఠం	---	3/58	మొట్టం రమేష్ తండ్రి వెంకయ్య	పుంజ	మొట్టం వెంకయ్య	కొలారి రమణయ్య	దారి	మడకం రమణ	డాబా ఇల్లు	---
90	గ్రామ కంఠం	---	3/58	మొట్టం చిన్నమ్మ తండ్రి వెంకయ్య	పుంజ	రోడ్డు	మొట్టం కోగయ్య	దారి	రోడ్డు	డాబా ఇల్లు	---
91	గ్రామ కంఠం	---	6/133	కొలారి రమణయ్య తండ్రి సీతా రాముడు	పుంజ	మొట్టం రమేష్	మాడివి కళ్యాణ్	దారి	కుంజ [illegible]	డాబా ఇల్లు, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్	మామిడి-1, టేకు-1, జామ-1
92	గ్రామ కంఠం	---	3/39	మడివి కళ్యాణ్ తండ్రి పుల్లయ్య	పుంజ	కొలారి రమణయ్య	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	డాబా ఇల్లు	తాటి-4, బొప్పాయి 5
ఏఎన్‌యూ: నిరంతరం తీరికలేకుండా ఉండే డాక్టర్లు క్రీడాపోటీల్లో పాల్గొనడం సమాజానికి గొప్ప సందేశమని ఏపీ టూరిజం, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. ఐఎంఏ(ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి డాక్టర్స్ ఒలింపియాడ్ – 2023 ప్రారంభోత్సవ సభ బుధవారం రాత్రి జరిగింది. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ఐఎంఏ క్రీడా మైదానంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి రోజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డాక్టర్లు క్రీడలకు ఇంత ప్రాధాన్యతనివ్వడం అభినందించదగ్గ పరిణామమన్నారు. డాక్టర్ల క్రీడల్లో జయాపజయాలకంటే వారు క్రీడలు ఆడుతున్నారనేది ఆదర్శనీయమన్నారు. కోవిడ్ సమయంలో, ఏపీ ప్రభుత్వం నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలోను డాక్టర్లు ఎంతో అంకితభావంతో విధులు నిర్వహించారన్నారు. విజయవాడ డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ కె.బాబ్జీ ప్రసంగిస్తూ తమ యూనివర్సిటీ వైద్య విద్యతోపాటు క్రీడారంగానికి కూడా అత్యధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ప్రతి ఏటా రూ. 2కోట్లు వెచ్చించి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మెడికల్ డిగ్రీ పూర్తి చేసిన ప్రతి డాక్టర్ వెంటనే ఐఎంఏలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఐఎంఏకి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శరద్ కుమార్ అగర్వాల్, కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సాంబశివారెడ్డి, ఐఎంఏ ఏపీ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జి.రవికృష్ణ, డాక్టర్ ఫణిధర్, ఐఎంఏ మాజీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సమరం, జాతీయ ఫైనాన్స్ కార్యదర్శి బాలి, ఉపాధ్యక్షుడు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. పోటీలలో 19 రాష్ట్రాల నుంచి డాక్టర్లు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు.

మంగళవారం చిత్ర యూనిట్ సందడి..



చిత్ర యూనిట్ సభ్యులు

గుణదల (విజయవాడ తూర్పు): మంగళవారం చిత్ర విజయోత్సవంలో భాగంగా విజయవాడలోని ఓ హోటల్ లో ఆ చిత్ర యూనిట్ సభ్యులు బుధవారం సందడి చేశారు. ప్రముఖ హీరోయిన్ పాయల్‌రాజ్‌పూత్ నటించిన మంగళవారం అనే సినిమా ఇటీవల విడుదలైంది. ఈ చిత్రం విజయం సాధించినందుకు గాను యూనిట్ సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. రింగ్ రోడ్డు సమీపంలోని ఓ హోటల్ జరిగిన ఈ సమావేశంలో హీరోయిన్ పాయల్ మాట్లాడుతూ ఆర్‌ఎక్స్ 100 సినిమా తరువాత ఈ సినిమాకు మంచి పేరు వచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ మూవీగా ఈ సినిమా తెరకెక్కిందని తెలిపారు. సినిమాలో శైలజ పాత్ర పోషించేందుకు తొలుత సంకోచించినా తరువాత సాహసోపేతంగా చేశానని పేర్కొన్నారు. ఈ చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం చిత్ర దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ ఆర్‌ఎక్స్ 100 సినిమా తరువాత మరలా ఈ చిత్రం ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. చిత్రంలో ప్రతి సన్నివేశం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. ఆఖరి 40 నిమిషాలు ఎంతో ఉత్కంఠగా ఉంటుందన్నారు. ఈ చిత్రం విజయవంతం కావడానికి హీరోయిన్ పాయల్ ప్రధాన కారణం కాగా చిత్ర కథనం కూడా కీలక పాత్ర పోషించిందని వివరించారు. మంగళవారం చిత్రం పార్ట్ 2 కూడా త్వరలోనే షూటింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం చిత్ర నటుడు శ్రీతేజ్ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము,
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

రిఫ్ నెం.సి1/201/2023 ఫారమ్ నెం.VII తేది : 22-11-2023

(2013వ, సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, ఎర్రమెట్ల గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇళ్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరముల పై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్ల తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా ఇళ్లు మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఖచ్చితముగా ప్రకటన చేయుచున్నారు.

షెడ్యూలు

మండలం : వేలేరుపాడు గ్రామం : ఎర్ర మెట్ల


వరుస సంఖ్య	రి.సర్వే నెం.	విస్తీర్ణం (Sq.ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడము	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	1-113	కలిది రామలక్ష్మి భర్త రామమూర్తి	పుంజ	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	సిసి రోడ్	ఏసి షీట్ షెడ్ రూఫ్ విత్ కాంపౌండ్‌వాల్, సిసిఫ్లోరింగ్, బాత్ రూమ్, వంట పాక	కొబ్బరి-1, మామిడి-1, సీతాఫలం-6
2	గ్రామ కంఠం	---	1/56	కుంజ పోలయ్య తండ్రి జోగయ్య	పుంజ	వాటర్ ట్యాంక్	దారి స్థలం	ఖాళీ కాంపౌండ్	సిసి రోడ్	టిన్ షెడ్ రూఫ్ హౌస్ విత్ కాంపౌండ్‌వాల్, సిసి ఫ్లోరింగ్	మల్లె-1, వేప-1, తాటి-12, సీతాఫలం-4, మామిడి-1
3	గ్రామ కంఠం	---	4-110	సోడే వీరయ్య తండ్రి రాజులు	పుంజ	కుంజ మల్లయ్య	వాటర్ ట్యాంక్	ఖాళీ స్థలం	సిసి రోడ్	తాటాకుల ఇల్లు, వెదురు మట్టిగోడలతో, రేకులపాక, బాత్ రూమ్	----
4	గ్రామ కంఠం	---	4-109	కుంజ వెంకటలక్ష్మి భర్త మల్లిఖార్జునరావు	పుంజ	తాటి లక్ష్మీదేవి	సోడే వీరయ్య	ఖాళీ స్థలం	సిసి రోడ్	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు	నిమ్మ-1, సీతాఫలం-1
5	గ్రామ కంఠం	---	2/106	పడకం రామకృష్ణ తండ్రి మల్లయ్య	పుంజ	గడుపుల ముత్యమ్మ	కుంజ మల్లయ్య	ఖాళీ స్థలం	అట్ల లక్ష్మీ దేవి	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు	అరటి-2, సీతాఫలం-3, నిమలి-1, బొప్పాయి-1
6	గ్రామ కంఠం	---	4-108	తాటి లక్ష్మీదేవి భర్త వెంకటరావు	పుంజ	కుంజ వెంకట లక్ష్మి	కుంజ వెంకట లక్ష్మి	పడకం రామకృష్ణ	సిసి రోడ్	ఏసిసి షీట్ షెడ్ విత్ కాంపౌండ్‌వాల్, సిసిఫ్లోరింగ్, పశువుల పాక, గడిసె	సీతాఫలం-6, జామ-1
7	గ్రామ కంఠం	---	4-107	గడుపుల ముత్యమ్మ తండ్రి రాజులు	పుంజ	కొవ్వాసి సందరావు	పడకం రామకృష్ణ	ఖాళీ స్థలం	గడుపుల సీతమయ్య	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు, బాత్ రూమ్	మునగ-1, నిమ్మ-1, అరటి-10, మామిడి-2
8	గ్రామ కంఠం	---	4-106	గడుపుల సీతమయ్య తండ్రి రాజులు	పుంజ	కొవ్వాసి చిరంజీవి	తాటి లక్ష్మీ దేవి	గడుపుల ముత్యమ్మ	సిసి రోడ్	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు	నిమ్మ-1
9	గ్రామ కంఠం	---	6/11	కొవ్వాసి చిరంజీవి తండ్రి వెంకటేశ్వర్లు	పుంజ	వెల్లి వెంకమ్మ	గడుపుల ముత్యమ్మ	కుంజ వెంకటరావు	కొవ్వాసి వెంకటరావు	పెంకుటిల్లు	
10	గ్రామ కంఠం	---	4-103	కొవ్వాసి వెంకటరావు తండ్రి [illegible]	పుంజ	వెల్లి వెంకటేశ్వరరావు	గడుపుల సీతమయ్య	కొవ్వాసి చిరంజీవి	సిసి రోడ్	ఏసిసి షీట్ విత్ కాంపౌండ్ వాల్, సిసిఫ్లోరింగ్, బాత్‌రూమ్	అరటి-4, మామిడి-2, జామ-3, నిమ్మ-1, సీతాఫలం-3
11	గ్రామ కంఠం	---	4-100	కుంజ దుర్గమ్మ భర్త రామచంద్రరావు(లేట్)	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కొవ్వాసి చిరంజీవి	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు	---
12	గ్రామ కంఠం	---	2-64	వెల్లి వెంకమ్మ భర్త రాజులు	పుంజ	దారి	కొవ్వాసి చిరంజీవి	ఖాళీ స్థలం	వెల్లి వెంకటేశ్వరరావు	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు, బాత్‌రూమ్, రేకుల పాక	జామ-1
13	గ్రామ కంఠం	---	2-53	వెల్లి వెంకటేశ్వరరావు తండ్రి రాజులు	పుంజ	దారి	కొవ్వాసి సందరావు	వెల్లి వెంకమ్మ	సిసి రోడ్	ఏసి షీట్ షెడ్	---
14	గ్రామ కంఠం	---	2/50	కొవ్వాసి మంగమ్మ భర్త జోగయ్య	పుంజ	కొవ్వాసి మాలమ్మ	దారి	కొవ్వాసి మల్లయ్య	సిసి రోడ్	తాటాకులఇల్లు, వెదురుమట్టి గోడలు, బాత్ రూమ్	సీతాఫలం-2, కుంకుడు-1, అరటి-4
15	గ్రామ కంఠం	---	4-98	కొవ్వాసి మాలమ్మ భర్త జోగయ్య	పుంజ	దారి	కొవ్వాసి మంగమ్మ	కొవ్వాసి రాంబాబు	సిసి రోడ్	తాటాకులఇల్లు, వెదురుమట్టి గోడలు	మామిడి-1, బొప్పాయి-2, సీతాఫలం-3
16	గ్రామ కంఠం	---	4-23	కొవ్వాసి వెంకటరావు తండ్రి శ్రీరాములు	పుంజ	దారి	కొవ్వాసి మల్లయ్య	ఖాళీ స్థలం	కొవ్వాసి రాంబాబు	తాటాకులఇల్లు, వెదురుమట్టి గోడలు	మామిడి-5
17	గ్రామ కంఠం	---	4-94	కొవ్వాసి మల్లేష్ తండ్రి శ్రీరాములు	పుంజ	కొవ్వాసి సాంబరావు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కొవ్వాసి మంగ	తాటాకులఇల్లు, వెదురుమట్టి గోడలు, కోళ్ళపాక, [illegible]	సీతాఫలం-8, వేప-1
18	గ్రామ కంఠం	---	4-97	కుంజ చిలకమ్మ భర్త జోగయ్య	పుంజ	కుంజ వెంకన్న	దారి	ఖాళీ స్థలం	సిసి రోడ్	ఏసిసిషీట్ షెడ్, సిసిఫ్లోరింగ్, రేకుల పాక, బాత్ రూమ్	చింత-1, సీతాఫలం-2, కుంకుడు-2, నిమ్మ-1, ఎర్ర చందనం-1
19	గ్రామ కంఠం	---	4/96	కుంజ మల్లయ్య తండ్రి కన్నయ్య	పుంజ	గడుపుల లక్ష్మయ్య	కుంజ చిలకమ్మ	ఖాళీ స్థలం	కుంజ పెంటయ్య	తాటాకులఇల్లు, వెదురుమట్టి గోడలు	---
20	గ్రామ కంఠం	---	4-96	కుంజ పెంటయ్య తండ్రి మల్లయ్య	పుంజ	గడుపుల లక్ష్మయ్య	కుంజ చిలకమ్మ	కుంజ మల్లయ్య	సిసి రోడ్	ఏసిసిషీట్ షెడ్ కాంపౌండ్‌వాల్, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్	సీతాఫలం-3, జామ-1, జీడిమామిడి-2
21	గ్రామ కంఠం	---	2-71	కొవ్వాసి రాజు తండ్రి [illegible]	పుంజ	కొవ్వాసి [illegible]	పడకం చుక్కమ్మ	సిసి రోడ్	కళ్యాణ మండపం	పెంకుటిల్లు, వంట పాక	సీతాఫలం-20, వేప-3, వేప-6, మామిడి-6, కొబ్బరి-1, నిమ్మ-1, జామ-2, బొప్పాయి-2, కుంకుడు-1
22	గ్రామ కంఠం	---	6-12	కలిది పెంటయ్య తండ్రి మల్లయ్య	పుంజ	కొవ్వాసి మల్లమ్మ	కొవ్వాసి రాజు	కొవ్వాసి రాజు	సోడే లక్ష్మయ్య	తాటాకు ఇల్లు, బాత్ రూమ్	వేప-6, మామిడి-2, జీడిమామిడి-1, నేరేడు-1, వేప-2, సీతాఫలం-6
23	గ్రామ కంఠం	---	5-5	సోడే లక్ష్మయ్య తండ్రి పెద్దరాజులు	పుంజ	దారి	కల్లూరి అర్జున్	కొవ్వాసి ముత్యమ్మ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, బాత్ రూమ్	మామిడి-3, వేప-1, నిమ్మ-1
24	గ్రామ కంఠం	---	5-10	కొవ్వాసి ముత్యమ్మ భర్త సంకురు	పుంజ	దారి	కల్లూరి పెంటయ్య	కొవ్వాసి [illegible]	సోడే లక్ష్మయ్య	ఏసి షీట్ షెడ్, బాత్ రూమ్	-----
25	గ్రామ కంఠం	---	2-65	కొవ్వాసి అభిలేష్, తండ్రి సీతమయ్య	పుంజ	దారి	కొవ్వాసి రాజు	సిసి రోడ్	కొవ్వాసి ముత్యమ్మ	పెంకుటిల్లు	---
26	గ్రామ కంఠం	---	1/15	కొవ్వాసి వెంకటేష్ తండ్రి కన్నయ్య	పుంజ	కొమ్మెర [illegible]	దారి	సిసి రోడ్	కుంజ [illegible]	తాటాకు ఇల్లు, ఏసి షీట్, సిసిఫ్లోరింగ్, కాంపౌండ్‌వాల్, బాత్ రూమ్	బాదం-1, రావి-1
27	గ్రామ కంఠం	---	2-61	కుంజ లక్ష్మమ్మ భర్త జోగడు	పుంజ	కొమ్మెర లక్ష్మణరావు	దారి	కొవ్వాసి వెంకటేష్	కొవ్వాసి వెంకన్న	తాటాకు ఇల్లు	---
28	గ్రామ కంఠం	---	5-9	కుంజ వెంకన్నబాబు, తండ్రి జోగయ్య	పుంజ	కొమ్మెర లక్ష్మణరావు	దారి	కుంజ బుచ్చమ్మ	తెల్లం రాజు	తాటాకు ఇల్లు, బాత్ రూమ్	కొబ్బరి-1
29	గ్రామ కంఠం	---	5-6	కొమ్మెర రాజు తండ్రి గంగులు	పుంజ	స్కూల్	కొమ్మెర లక్ష్మణ రావు	కొవ్వాసి సురేష్	కుంజ ఎల్లయ్య	ఏసి షీట్ షెడ్, వంట పాక	[illegible]-1, బొప్పాయి-3, మామిడి-1, సీతాఫలం-3, జామ-1
30	గ్రామ కంఠం	---	2/17	కొమ్మెర లక్ష్మణరావు తండ్రి గంగులు	పుంజ	కొమ్మెర రాజు	కుంజ వెంకన్న బాబు	కొమ్మెర సీతమ్మ	తెల్లంపెద్ద రాజులు	తాటాకు ఇల్లు, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్	---
31	గ్రామ కంఠం	---	5-7	కొమ్మెర సీతమ్మ భర్త గంగులు	పుంజ	కొమ్మెర రాజు	కుంజ బుచ్చమ్మ	కొమ్మెర [illegible]	కొమ్మెర లక్ష్మణరావు	పెంకుటిల్లు	---
32	గ్రామ కంఠం	---	4-123	గడుపుల దుర్గయ్య తండ్రి రాజులు	పుంజ	కొవ్వాసి ఎల్లయ్య	కొవ్వాసి రామయ్య	సిసి రోడ్	స్కూల్	ఏసిసిషీట్ కాంపౌండ్‌వాల్, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్	నిమ్మ-1, సీతాఫలం-1
33	గ్రామ కంఠం	---	4/27	కొవ్వాసి మల్లయ్య భర్త [illegible]	పుంజ	సోడే రామయ్య	ఖాళీ స్థలం	రోడ్	సోడే [illegible]	తాటాకు ఇల్లు	సీతాఫలం-3, నిమ్మ-1
34	గ్రామ కంఠం	---	4-115	సోడే కామయ్య తండ్రి భీమడు	పుంజ	సోడే భీమయ్య	కొవ్వాసి మల్లయ్య	రోడ్	కనుముల రాజులు	తాటాకు ఇల్లు, వంట పాక, రేకుల పాక	మామిడి-1, మునగ-1, బొప్పాయి-1, సీతాఫలం-11, జామ-1, అరటి-10
35	గ్రామ కంఠం	---	4-93	కనుముల రాజులు తండ్రి లక్ష్మయ్య	పుంజ	సోడే జోగయ్య	సోడే జోగరావు	సోడే కామయ్య	కనుముల శేఖర్	తాటాకు ఇల్లు	---
36	గ్రామ కంఠం	---	4-90	సోడే చిన్నరాజులు తండ్రి భీమడు	పుంజ	సోడే [illegible]	సోడే రమయ్య	సోడే భీమయ్య	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వంటపాక, కోళ్ళ పాక, పశువులపాక	మామిడి-1
37	గ్రామ కంఠం	---	6-14	సోడే తమ్మయ్య తండ్రి చిన్నరాజులు	పుంజ	సోడే చిన్న రాజులు	కనుముల రాజులు	సోడే భీమయ్య	సోడే చిన్న రాజులు	తాటాకు ఇల్లు	---
38	గ్రామ కంఠం	---	4-116	సోడే భీమయ్య తండ్రి పెద్దరాజులు	పుంజ	దారి	సోడే కామయ్య	రోడ్డు	సోడే [illegible]	ఏసిసిషీట్ సిమెంట్‌వాల్, సిసి ఫ్లోరింగ్, బాత్‌రూమ్, వంటపాక	మామిడి-3, నిమ్మ-2, జామ-1
39	గ్రామ కంఠం	---	4-117	పడకం చుక్కమ్మ తండ్రి [illegible]	పుంజ	కొవ్వాసి రాజు	దారి	రోడ్డు	సోడే పోసి	తాటాకు ఇల్లు	అరటి-3, మామిడి-2, వేప-1, జామ-1, పనస-1, బొప్పాయి-1, సీతాఫలం-2
40	గ్రామ కంఠం	---	2-70/1	సోడే పోసి తండ్రి వీరయ్య	పుంజ	కొవ్వాసి రాజు	దారి	పడకం చుక్కమ్మ	దారి	ఏసిషీట్ షెడ్, సిసిఫ్లోరింగ్	---
41	గ్రామ కంఠం	---	2/109	కలిది లక్ష్మమ్మ తండ్రి సంకురు	పుంజ	కల్లూరి శేఖర్	దారి	సోడే పోసి	ఖాళీ స్థలం	ఏసిసీషీట్, షెడ్, సిసిఫ్లోరింగ్, సిమెంట్‌గోడలు, బాత్‌రూమ్	చింత-11
42	గ్రామ కంఠం	---	5-4	తెల్లం రాజులు తండ్రి వీరయ్య	పుంజ	కుంజ ఎల్లయ్య	దారి	కుంజ వెంకన్నబాబు	ఖాళీ స్థలం	పెంకుటిల్లు, బాత్ రూమ్, వంట పాక	తాటి-6, జామ-1, అరటి-1, మామిడి-1, సీతాఫలం-9
43	గ్రామ కంఠం	---	5-3	కుంజ ఎల్లయ్య తండ్రి బుచ్చయ్య	పుంజ	స్కూల్	తెల్లంపెద్ద రాజులు	కొమ్మెర రాజు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	నిమలి-1, మామిడి-3, తాటి-4, చింత-1, సీతాఫలం-5
44	గ్రామ కంఠం	---	1-121	కొమ్మెర పరమేశు తండ్రి రాజులు	పుంజ	కొవ్వాసి రాములు	కొవ్వాసి వెంకటేష్	సిసి రోడ్డు	కొమ్మెర సీతమ్మ	ఏసిసిషీట్‌షెడ్, సిమెంట్‌వాల్స్, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్	మామిడి-2, సపోటా-1
45	గ్రామ కంఠం	---	4-122	కొవ్వాసి రాములు తండ్రి [illegible]	పుంజ	గడుపుల దుర్గారావు	కొమ్మెర పరమేశు	సిసి రోడ్డు	కొమ్మెర రాజు	తాటాకులఇల్లు, బాత్‌రూమ్	మామిడి-1, సీతాఫలం-4
46	గ్రామ కంఠం	---	5-16	[illegible] తండ్రి [illegible]	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఏసి షీట్ షెడ్	-----
47	గ్రామ కంఠం	---	5-11	కల్లూరి అర్జున్ తండ్రి సంకురు మరియు కల్లూరి శేఖర్ తండ్రి అర్జున్	పుంజ	సోడే లక్ష్మయ్య	కల్లూరి లక్ష్మమ్మ	కల్లూరి పెంటయ్య	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	-----
48	గ్రామ కంఠం	---	5-12	కల్లూరి వర లక్ష్మి భర్త పెంటయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	సిసి ఫ్లోరింగ్	ఖాళీ స్థలం	ఏసిసీషీట్‌షెడ్, సిమెంట్‌వాల్స్, సిసి ఫ్లోరింగ్	వేప-1, మామిడి-5
49	గ్రామ కంఠం	---	5-22/1	కొవ్వాసి రాంబాబు తండ్రి లక్ష్మయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కొవ్వాసి మాలమ్మ	తాటాకు ఇల్లు, వెదురు తాపు, గోడలు	-----

వాగు గనులు, ఇసుక రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూమిలో గాని వుంటే అటువంటి భూమిలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- ఎస్.సరళ వందనం,
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

మా హక్కులను పరిరక్షించాకే అనుసంధానం చేపట్టాలి

- గోదావరి-కావేరి అనుసంధానంపై కేంద్రానికి స్పష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- బెడ్తి-వరద నదుల తరహాలోనే చేపట్టాలని ప్రతిపాదన
- దీనిపై విజయవాడలో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని సూచన
- బేసిన్‌లోని రాష్ట్రాలు ఏకాభిప్రాయంతో ముందుకొస్తేనే అనుసంధానమన్న కేంద్రం



సాక్షి, అమరావతి: గోదావరి నదిలో నీటి లభ్యతను శాస్త్రీయంగా తేల్చి.. తమ రాష్ట్ర హక్కులను పరిరక్షించాకే కావేరికి గోదావరి నీటిని తరలించాలని జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ)కు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి తేల్చిచెప్పింది. గోదావరి-కావేరి అనుసంధానంలో భాగంగా కర్ణాటకలో బెడ్తి-వరద నదుల అనుసంధానం చేపట్టనున్న తరహాలోనే రాష్ట్రంలోనూ నదుల అనుసంధానాన్ని చేపట్టాలని కోరింది. ఈ అంశంపై చర్చించడానికి విజయవాడలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలంటూ చేసిన సూచనకు కేంద్రం అంగీకరించింది. కేంద్ర జల్ శక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ అధ్యక్షతన ఎన్‌డబ్ల్యూడీఏ 72వ పాలకమండలి సమావేశం వర్చువల్ విధానంలో బుధవారం జరిగింది. ఇందులో ఎన్‌డబ్ల్యూడీఏ డైరెక్టర్ జనరల్ భోపాల్‌సింగ్, సీడబ్ల్యూసీ చైర్మన్ కుశ్వీందర్‌సింగ్ వోరాతోపాటు అన్ని రాష్ట్రాల జలవనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రం తరఫున అంతర్ రాష్ట్ర జలవనరుల విభాగం సీఈ శ్రీనివాస్ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులో సాగు, తాగునీటి కొరతను అధిగమించే లక్ష్యంతో చేపట్టనున్న గోదావరి-కావేరి అనుసంధానానికి అంగీకరిస్తూ అవగాహన ఒప్పందం(ఎంవోయూ)పై సంతకాలు చేస్తే పనులు ప్రారంభిస్తామని కేంద్ర జల్ శక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ బేసిన్ పరిధిలోని రాష్ట్రాలకు సూచించారు. గోదావరిలో 75 శాతం లభ్యత ఆధారంగా (నికర జలాలు) మిగులు జలాలు లేవని సీడబ్ల్యూసీ తేల్చిన నేపథ్యంలో అనుసంధానం ఎలా చేపడతారని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. నీటి లభ్యతను శాస్త్రీయంగా తేల్చాలని డిమాండ్ చేశాయి. నికర జలాల్లో మిగిలిన జలాలు, వరద జలాలపై దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు గోదావరి ట్రిబ్యునల్ పూర్తి హక్కులు ఇచ్చిందని.. వాటిని పరిరక్షిస్తూ అనుసంధానం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో అనుసంధానంపై బేసిన్‌లోని రాష్ట్రాలు వ్యక్తం చేస్తున్న అనుమానాలను నివృత్తి చేయాలని ఎన్‌డబ్ల్యూడీఏ, సీడబ్ల్యూసీ అధికారులను దేబశ్రీ ముఖర్జీ ఆదేశించారు. అన్ని రాష్ట్రాలు ఏకాభిప్రాయంతో ముందుకొస్తేనే గోదావరి-కావేరి చేపడతామని స్పష్టం చేశారు.

కుల గణనపై సీఎం జగన్ సంకల్పానికి సలాం

కులగణన ఒక చరిత్రాత్మక కార్యక్రమం

- వందేళ్ల కలను సాకారం చేస్తున్న నాయకుడు సీఎం జగన్
- బడుగు, బలహీనవర్గాలకు ఆయనే బలం, బలగం
- అందుకే అందరి మద్దతు ఆయనకే
- బీసీల వ్యతిరేకి చంద్రబాబు
- బీసీల తోక కత్తిరిస్తానన్నాడు.. మత్స్యకారుల తోలు తీస్తానన్నాడు
- కులగణనపై టీడీపీ విమర్శల్లో అర్థం లేదు
- రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



సాక్షి, అమరావతి: 'కుల గణన' ఒక చరిత్రాత్మక కార్యక్రమమని, ఇలాంటి మహత్తరమైన కార్యక్రమాన్ని ఎంతో ధైర్యంగా చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పానికి ఎవరైనా సలాం చెప్పక తప్పదని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య చెప్పారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో పేదవర్గాలకు మేలు కలిగించడంలో కులగణన కీలకమని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకూ ఇది ఆదర్శవంతమైన కార్యక్రమమని అన్నారు. ఆయన బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. బీసీలు సీఎంలుగా ఉన్న రాష్ట్రాల్లోనూ కులాల లెక్కలు తీసేందుకు సాహసం చేయలేదన్నారు. ప్రధాని మోదీ బీసీ వర్గానికే చెందినా బీసీ లెక్కలు తీయించే ఆలోచన చేయలేదని అన్నారు. ఆ ధైర్యం ఒక్క సీఎం జగన్కే ఉందన్నారు. కులాల లెక్కలు తీసి, బలహీన వర్గాలకు విద్య, వైద్యంతో పాటు అన్ని రకాలుగా మెరుగైన సంక్షేమం అందించేందుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం ఆయా కులాల వారికి అవకాశాలు దక్కేందుకు సీఎం జగన్ బాటలు వేస్తున్నారు. 100 ఏళ్ల తర్వాత ఇక్కడ జరుగుతున్న కులగణన బీసీలకే కాకుండా మిగతా కులాల వారికీ మేలు చేస్తుందని తెలిపారు. అందుకే రాష్ట్రంలోని బీసీ సంఘాలు, ఇతర ఉప కుల సంఘాల వారంతా సీఎం జగన్ ఔన్నత్యాన్ని కొనియాడుతున్నారని, ఆయనకు కృతజ్ఞతలు చెబుతున్నారని చెప్పారు. బడుగు, బలహీనవర్గాలకు సీఎం జగనే బలం, బలగం అని తెలిపారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా అందరూ సీఎం జగన్‌కు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. కుల గణన గిట్టని కొందరు విపక్ష నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, టీడీపీ నేతల మాయమాటల్ని, అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. చంద్రబాబు బీసీల వ్యతిరేకి అని ధ్వజమెత్తారు. బీసీల పార్టీ అని చెప్పుకొనే టీడీపీ.. మంత్రివర్గంలో ఆ వర్గాలకు బొటాబొటీ పదవులిచ్చేదన్నారు. చంద్రబాబు హయాంలో రాజ్యసభ సభ్యుల్లో అసలు బీసీలే లేరని చెప్పారు. జడ్జిలుగా బీసీలు పనికి రారని కేంద్రానికి లేఖ రాసిన ఘనుడు చంద్రబాబని అన్నారు. బీసీల తోకలు కత్తిరిస్తానని, మత్స్యకారుల తోలు తీస్తానని అహంకారంతో హుంకరించిన వ్యక్తి చంద్రబాబు అని చెప్పారు.

సామాజిక సాధికార యాత్రలకు విశేష స్పందన

పేద కుటుంబాలు సొంత ఇంట్లో ఉండాలని సీఎం జగన్ 32 లక్షల ఇళ్ల స్థలాలు ఇస్తే, అందులో మెజార్టీ బీసీలకే వచ్చాయని తెలిపారు. పదవులు, ఉద్యోగాల్లో 83 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతకే ఇచ్చారని చెప్పారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా 2.30 లక్షల ఉద్యోగాలివ్వగా, అందులో 80శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలవారేనన్నారు. బీసీలకు శాశ్వత కమిషన్ ఏర్పాటు చేశారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్, 139 బీసీ కులాలను గుర్తించి 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారన్నారు. అందుకే సీఎం జగన్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పక్షపాతి అని స్పష్టంగా చెప్పగలుగుతున్నామని తెలిపారు. అందువల్లే సీఎం జగన్ ఈ వర్గాలకు చేసిన మేలును వివరిస్తూ చేస్తున్న సామాజిక సాధికార యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని వివరించారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

ఉన్నతాధికారులకు '1104' యూనియన్ వినతి



ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని కలిసిన ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నూతన కార్యవర్గం

సాక్షి, అమరావతి: విద్యుత్ రంగంలో అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఇంధన శాఖ ఉన్నతాధికారులను ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (1104) కార్యవర్గ సభ్యులు కోరారు. ఈనెల 16న కొత్తగా ఏర్పడ్డ కార్యవర్గంతో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సానా కృష్ణయ్య బుధవారం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే విజయానంద్, ఏపీ జెన్‌కో ఎండీ కేవీఎస్ చక్రధర్‌బాబు, ట్రాన్స్‌కో విజిలెన్స్ జేఎండీ మల్లారెడ్డిలను విద్యుత్ సౌధలో కలిశారు. పీఆర్సీతో పాటు పలు సమస్యలను వారికి వివరించారు. ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని విజయానంద్ వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.గోపాలరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు జగదీశ్, సలహాదారు శోభనాద్రి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

కుల ఉగ్రవాదులను తరిమికొడతాం..

1,151వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకుల హెచ్చరిక



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: అధికారంలో ఉండగా అడుగడుగునా అవినీతికి పాల్పడి.. అడ్డగోలు రాజకీయాలు చేస్తున్న బాబు అండ్‌కో కుల ఉగ్రవాదులను తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని బహుజన పరిరక్షణ సమితి నాయకులు హెచ్చరించారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 1,151వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో బుధవారం పలువురు మాట్లాడారు. అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లి.. న్యాయ వ్యవస్థను తప్పుదారి పట్టించి తనకు అనారోగ్యంగా ఉందంటూ కట్టు కథలతో బెయిల్ తెచ్చుకున్న బాబు బహిరంగంగా ఎలా తిరుగుతాడని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీల పేరుతో ఉన్మాదిలా వ్యవహరించిన బాబును నమ్మి ప్రజలు ఎలా ఓట్లేయాలో చెప్పాలన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల వైఎస్ జగన్ పాలనలో ఏపీలోని బహుజనులంతా సంతోషంగా ఉన్నారని చెప్పారు. బాబు పాలనలో తమకు ఎక్కడైనా జానెడు జాగా ఇచ్చాడేమో పునఃపరిశీలన చేసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అసైన్డ్ భూములపై హక్కులు కల్పించిన జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటామని స్పష్టం చేశారు. నాయకులు మాదిగాని గురునాథం, ఈపూరి ఆదాం, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో మత్స్యకారులకు గౌరవం

రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు



విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలు ఇస్తున్న మంత్రి అప్పలరాజు, చీఫ్ విప్ ముదునూరి, కలెక్టర్ ప్రశాంతి

నరసాపురం: మత్స్యకారులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న చరిత్ర ఒక్క సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు చెప్పారు. వైఎస్సార్‌సీపీ పాలనలోనే మత్స్యకారులకు గౌరవం, గుర్తింపు దక్కాయని, గంగపుత్రుల అభివృద్ధికి మార్గం ఏర్పడిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో ఏర్పాటు చేసిన మత్స్య విశ్వవిద్యాలయంలో 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలు పొందిన తొలి బ్యాచ్ విద్యార్థులకు బుధవారం స్థానిక కాటన్‌పార్కులో నిర్వహించిన కార్యక్రమంలో అడ్మిషన్ పత్రాలు అందజేసి ఆక్వా యూనివర్సిటీ కార్యక్రమాలను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో మత్స్యకారులకు రూపాయి మేలు చేయలేదన్నారు. జగన్ సీఎం అయిన తొలినాళ్లలోనే పాకిస్తాన్‌లో చిక్కుకున్న మత్స్యకారులను రాష్ట్రానికి రప్పించారని, కరోనా సమయంలో గుజరాత్‌లో చిక్కుకున్న 300 మంది మత్స్యకారులను బస్సుల ద్వారా రాష్ట్రానికి రప్పించారని గుర్తుచేశారు. విశాఖ బీచ్‌లో పడవల దగ్ధం ఘటనపై వెంటనే స్పందించిన సీఎం జగన్.. బాధితులకు 80 శాతం నష్టపరిహారం వెంటనే ఇచ్చారని చెప్పారు. వైజాగ్‌లో తిత్లీ తుఫాన్ సమయంలో బోట్లు ధ్వంసమైన మత్స్యకారులకు చంద్రబాబు రూపాయి కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తారు.

ఆక్వా యూనివర్సిటీ ఓ చరిత్ర: నరసాపురంలో ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటు ఓ చరిత్ర అని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. యూనివర్సిటీ పనులు శరవేగంగా సాగుతున్నాయని, ఈ విద్యాసంవత్సరం నుంచి తరగతులను ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. యూనివర్సిటీ ఓఎస్డీ ప్రొఫెసర్ సుధాకర్ మాట్లాడుతూ తొలి బ్యాచ్‌లో 60 మందికి వెంటనే తరగతులు ప్రారంభమవుతాయన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా కులగణన

సులభంగా వివరాల నమోదు, ఈ-కేవైసీ కోసం యాప్‌లో మార్పులు

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వివరాలు సేకరించేందుకు, కుటుంబంలో ఒకరికి ఈ-కేవైసీ నమోదుకు అధికారులు చర్యలు చేపట్టారు. అత్యంత సులభంగా ఈ ప్రక్రియను నిర్వహించేలా కులగణన యాప్‌లో మార్పులు, చేర్పులు చేయనున్నారు. పైలట్ ప్రాజెక్టుగా ఈ నెల 15, 16 తేదీల్లో శ్రీకాకుళం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, ఎన్టీఆర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో ఒక్కో సచివాలయం పరిధిలో కులగణన నిర్వహించారు. అక్కడ ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాల సేకరణ కోసం ఉపయోగించిన మొబైల్ యాప్ పనితీరుపై గ్రామ, వార్డు సచివాలయాల శాఖ అదనపు డైరెక్టర్ ధ్యానచంద్ర బుధవారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ జేవీ మురళి, గ్రామ, వార్డు సచివాలయ శాఖ డిజిటల్ సర్వీసెస్ ఇన్‌చార్జ్ రామ్‌నాథ్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతోపాటు ఐదు సచివాలయాల పరిధిలో కులగణన నిర్వహించిన మండల అధికారులు, సిబ్బంది, జిల్లా పర్యవేక్షకులు పాల్గొన్నారు. కులగణన సందర్భంగా ఎదురైన సాంకేతిక, క్షేత్రస్థాయి సమస్యలపై చర్చించారు. కులగణన కోసం రూపొందించిన సర్వే యాప్‌లో కొన్ని మార్పులు, చేర్పులు చేయాలని సిబ్బంది సూచనలు చేశారు. యాప్‌లో సర్వే కోసం అన్ని రకాల ప్రశ్నలను చేర్చడం, ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రతి కుటుంబంలో ఒకరికి ఈ-కేవైసీ నమోదుకు చర్యలు చేపట్టారు. ఫేషియల్, వేలిముద్రలు, ఐరిస్, ఓటీపీ విధానాల ద్వారా ఈ-కేవైసీ నమోదుకు అవకాశం కల్పించినట్లు ధ్యానచంద్ర తెలిపారు.

నేటి నుంచి భవానీ దీక్షలు ప్రారంభం

ఐదురోజుల పాటు మండల దీక్షల స్వీకరణ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సన్నిధిలో గురువారం నుంచి భవానీ మండల దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 6–30 గంటలకు అమ్మవారి ఉత్సవ మూర్తిని మహామండపం ఆరో అంతస్తులో ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో దీక్షల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం అమ్మవారి ఆలయంతో పాటు మహామండపం ఆరో అంతస్తు, ఘాట్‌రోడ్డులోని కామధేను అమ్మవారి ఆలయం వద్ద గురు భవానీలు, ఆలయ అర్చకుల చేతుల మీదుగా భక్తులు దీక్షలను స్వీకరించనున్నారు. గురువారం నుంచి ఐదు రోజుల పాటు భక్తులు అమ్మవారి మండల దీక్షలను స్వీకరిస్తారు. ఇతర ప్రాంతాల్లోని భక్తులు తమ గురు భవానీల చేతుల మీదుగా దీక్షలను స్వీకరించనున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. No.C1/161/2023 Date : 22-11-2023

ఫారం నెం.VII

(2013 వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25.సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, కాకీస్నూర్ గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరముల పై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్ళ తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా ఇల్లు మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

గ్రామం: కాకీస్నూర్ మండలం: వేలేరుపాడు

వరుస సంఖ్య	రి.సర్వే. నెం.	విస్తీర్ణం (చ.గ)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	ఇందుగల కట్టడము	ఇందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	6-43	సోపుల చిట్టి బాబు రెడ్డి తండ్రి రామిరెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	కెద్బాల ప్రసాద్	కాళ్ళ దారి	గుట్ట	తాటాకు ఇల్లు, వంట పాక	బొప్పాయి -10, వేప -2
2	గ్రామ కంఠం	---	6-42	కెద్బాల ప్రసాద్ రెడ్డి తండ్రి వీరప్ప రెడ్డి	పుంజ	సోపుల చిట్టి బాబు రెడ్డి	సిద్ది వెల్లమ్మ	కాళ్ళ దారి	గుట్ట	తాటాకు ఇల్లు	బొప్పాయి -3
3	గ్రామ కంఠం	---	6-46	సిద్ది వెల్లమ్మ భర్త లచ్చి రెడ్డి	పుంజ	ప్రసాద్ రెడ్డి	గొల్ల రాఘమ్మ	అందాల కాంతమ్మ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	బొప్పాయి-1, సీతాఫలం-1, చింత మొక్క -5
4	గ్రామ కంఠం	---	6-77	గొల్ల రాఘమ్మ భర్త మునలయ్య రెడ్డి	పుంజ	సిద్ది వెల్లెమ్మ	సిద్ది చిట్టి బాబు రెడ్డి	సిద్ది చిన్నమ్మ	కెద్బాల అనంతలక్ష్మి	తాటాకు ఇల్లు	సీతాఫలం -1
5	గ్రామ కంఠం	---	6-66	సిద్ది చిట్టి బాబు రెడ్డి తండ్రి పెంటారెడ్డి	పుంజ	దారి	ఖాళీ స్థలం	సిద్ది గోపాల రెడ్డి	కెద్బాల అనంతలక్ష్మి	తాటాకు ఇల్లు	సీతాఫలం -4
6	గ్రామ కంఠం	---	6-50	సిద్ది చిన్నమ్మ భర్త రాజారెడ్డి	పుంజ	సిద్ది వెల్లెమ్మ	సిద్ది గోపాలరెడ్డి	ఖాళీ స్థలం	గొల్ల రాఘమ్మ	తాటాకు ఇల్లు	సీతాఫలం -1
7	గ్రామ కంఠం	---	6-59	ముర్ల కృష్ణా రెడ్డి తండ్రి గంగిరెడ్డి	పుంజ	గురుగుంట్ల సత్తిబాబురెడ్డి	వేట్ల గోపాల రెడ్డి	దారి	వేట్ల కన్నం రెడ్డి	తాటాకు ఇల్లు	---
8	గ్రామ కంఠం	---	6-63	వెట్ల గోపాల్ రెడ్డి తండ్రి గంగిరెడ్డి	పుంజ	ముర్ల కృష్ణ రెడ్డి	వేట్ల శ్రీరాములు రెడ్డి	దారి	వేట్ల కన్నం రెడ్డి	తాటాకు ఇల్లు	తాడి -1
9	గ్రామ కంఠం	---	6-62	వెట్ల శ్రీ రాములు రెడ్డి తండ్రి గంగిరెడ్డి	పుంజ	వేట్ల గోపాల రెడ్డి	దారి	దారి	దారి	తాటాకు ఇల్లు	మామిడి -1
10	గ్రామ కంఠం	---	6-74	కెర్పల నారాయణ రెడ్డి తండ్రి భూమిరెడ్డి	పుంజ	దారి	కెద్బాల భూమి రెడ్డి	దారి	వేట్ల కన్నమ్మ	తాటాకు ఇల్లు	నిమ్మ-2, సీతాఫలం -1, తాడి -1
11	గ్రామ కంఠం	---	6-73	కెర్పల భూమి రెడ్డి తండ్రి పోతు రెడ్డి	పుంజ	కెద్బాల ఆది నారాయణ	దారి	దారి	వేట్ల విజయ రెడ్డి	తాటాకు ఇల్లు	బొప్పాయి-1, సీతాఫలం -3, తాడి -1
12	గ్రామ కంఠం	---	6-60	వెట్ల కన్నమ్మ భర్త లచ్చి రెడ్డి	పుంజ	దారి	వేట్ల విజయరెడ్డి	కెద్బాల ఆది నారాయణ రెడ్డి	వేట్ల శేఖర్ రెడ్డి	తాటాకు ఇల్లు	నిమ్మ -1, తాడి -4, జామ -1, సీతాఫలం -4, బొప్పాయి -1
13	గ్రామ కంఠం	---	6-61	వెట్ల విజయ రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	వెట్ల కన్నమ్మ	దారి	కెద్బాల భూమి రెడ్డి	ఖాళీ స్థలం	పెంకుటిల్లు	తాడి -1, సీతాఫలం -1
14	గ్రామ కంఠం	---	6-67	సిద్ది ప్రవీణ్ కుమార్ రెడ్డి తండ్రి పెంటారెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	సిద్ది గంగి రెడ్డి	కాళ్ళ దారి	సిద్ది పెంట రెడ్డి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
15	గ్రామ కంఠం	---	6-65	సిద్ది పెంటా రెడ్డి తండ్రి తమ్మిరెడ్డి	పుంజ	కాళ్ళ దారి	సిద్ది గంగి రెడ్డి	సిద్ది ప్రవీణ్ కుమార్ రెడ్డి	విద్ది పార్వతి (అంగన్వాడి స్కూల్)	పెంకుటిల్లు, తడికల గోడలు	తాడి -2
16	గ్రామ కంఠం	---	6-69	సిద్ది గంగిరెడ్డి తండ్రి తమ్మి రెడ్డి	పుంజ	సిద్ది పెంట రెడ్డి	కాళ్ళ దారి	కాళ్ళ దారి	కెద్బాల వీరప్ప రెడ్డి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	సీతాఫలం -2, అరటి -4
17	గ్రామ కంఠం	---		చింతల తమ్మిరెడ్డి తండ్రి గంగి రెడ్డి	పుంజ	వెన్నెల కృష్ణ రెడ్డి	కెద్బాల పక్కి	దారి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
18	గ్రామ కంఠం	---	6-81	విద్ది పార్వతి భర్త దేవి రెడ్డి	పుంజ	దారి	విద్ది సీత దేవమ్మ	సిద్ది ప్రవీణ్ రెడ్డి	వేట్ల లక్ష్మమ్మ	పెంకుటిల్లు, జరిన్ షీట్	నిమ్మ -1, తాడి -1, కొబ్బరి -1
19	గ్రామ కంఠం	---	6-57	విద్ది మాధవ రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి	పుంజ	వేట్ల లక్ష్మమ్మ	ఖాళీ స్థలం	విద్ది పార్వతి	కనుల ఎర్రమ్మ	పెంకుటిల్లు	నిమ్మ -1, బొప్పాయి -3
20	గ్రామ కంఠం	---	6-58	వెట్ల లక్ష్మణమ్మ భర్త లచ్చి రెడ్డి	పుంజ	దారి	విద్ది మాధవ రెడ్డి	విద్ది పార్వతి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మేకల పాక	మామిడి -1, వేప -1, సీతాఫలం -2
21	గ్రామ కంఠం	---	6-41	విద్ది సీత దేవమ్మ భర్త కృష్ణా రెడ్డి	పుంజ	విద్ది పార్వతి	విద్ది సుధాకర్ రెడ్డి	కెద్బాల వీరప్ప రెడ్డి	కనుల ఎర్రమ్మ	పెంకుటిల్లు, తడికల గోడలు	---
22	గ్రామ కంఠం	---	6-40	కెర్పల వీరప్ప రెడ్డి తండ్రి పోతురెడ్డి	పుంజ	విద్ది పార్వతి	విద్ది సుధాకర్ రెడ్డి	సిద్ది గంగి రెడ్డి	కెద్బాల వీరప్ప రెడ్డి	పెంకుటిల్లు, తడికల గోడలు, మేక పాక, యడ్ల పాక	సీతాఫలం -4
23	గ్రామ కంఠం	---	6-40 /1	కెర్పల వద్మ భర్త విన్నం రెడ్డి	పుంజ	చింతాల తమ్మి రెడ్డి	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	---
24	గ్రామ కంఠం	---	6-81	విద్ది సుధాకర్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి	పుంజ	కెద్బాల వీరప్ప రెడ్డి	ఖాళీ స్థలం	సిద్ది శ్రీనివాస రెడ్డి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, తడికల గోడలు	సీతాఫలం -4
25	గ్రామ కంఠం	---	6-49	సిద్ది శ్రీనివాస రెడ్డి తండ్రి రామిరెడ్డి	పుంజ	కాళ్ళ దారి	కాళ్ళ దారి	కాళ్ళ దారి	సిద్ది సుధాకర్ రెడ్డి	పెంకుటిల్లు, తడికల గోడలు	సీతాఫలం -2
26	గ్రామ కంఠం	---	6-51	ముర్ల రాజా రెడ్డి తండ్రి పోతు రెడ్డి	పుంజ	కాళ్ళ దారి	ఖాళీ స్థలం	ముర్ల ఆనంద్ రెడ్డి	ఖాళీ స్థలం	పెంకుటిల్లు, సి సి ఫ్లోరింగ్, తడికల గోడలు	చింత చెట్లు, సీతాఫలం, రావి చెట్లు, నిమ్మ చెట్లు, జామ చెట్లు
27	గ్రామ కంఠం	---	6-55	ముర్ల శ్రీరాములు రెడ్డి తండ్రి గంగిరెడ్డి	పుంజ	సిద్ది లచ్చి రెడ్డి	ముర్ల ఆనంద్ రెడ్డి	ఖాళీ స్థలం	ముర్ల రాజా రెడ్డి	పెంకుటిల్లు	సీతాఫలం
28	గ్రామ కంఠం	---	6-52	ముర్ల ఆనంద్ రెడ్డి తండ్రి గంగిరెడ్డి	పుంజ	ముర్ల శ్రీరాముడు రెడ్డి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ముర్ల రాజా రెడ్డి	తాటాకు ఇల్లు	---
29	గ్రామ కంఠం	---	6-44	విద్ది జోగి రెడ్డి తండ్రి రామిరెడ్డి	పుంజ	వేట్ల ధర్మ రెడ్డి	ఖాళీ స్థలం	ముర్ల పండ రెడ్డి	కాళ్ళ దారి	తాటాకు ఇల్లు	---
30	గ్రామ కంఠం	---	6-48	ముర్ల పండా రెడ్డి తండ్రి గంగిరెడ్డి	పుంజ	సిద్ది మంగి రెడ్డి	కాలువ	కాలువ	ముర్ల జోగి రెడ్డి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	చింత చెట్లు
31	గ్రామ కంఠం	---	6-94	సిద్ది మంగి రెడ్డి తండ్రి పోతిరెడ్డి	పుంజ	వేట్ల నారాయణ రెడ్డి	ముర్ల పండ రెడ్డి	కాలువ	వేట్ల ధర్మ రెడ్డి	పెంకుటిల్లు, తడికల గోడలు	చింత -1, సీతాఫలం -1
32	గ్రామ కంఠం	---	6-85	సిద్ది బాబురావు రెడ్డి తండ్రి మంగి రెడ్డి	పుంజ	కాళ్ళ దారి	ముర్ల పండ రెడ్డి	సిద్ది మంగి రెడ్డి	కాళ్ళ దారి	తాటాకు ఇల్లు	---
33	గ్రామ కంఠం	---	6-45	వెట్ల ధర్మ రెడ్డి తండ్రి గంగిరెడ్డి	పుంజ	కాళ్ళ దారి	విద్ది జోగి రెడ్డి	సిద్ది మంగి రెడ్డి	కాళ్ళ దారి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	కొబ్బరి , సీతాఫలం తాడి-1, బొప్పాయి-3, నిమ్మ -1
34	గ్రామ కంఠం	---	6-76	సిద్ది లచ్చి రెడ్డి తండ్రి పోతురెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	ముర్ల శ్రీరాముల రెడ్డి (కాళ్ళదారి)	కాళ్ళ దారి	కాళ్ళ దారి	పెంకుటిల్లు, తాటాకుల మట్టి గోడలు	తాడి -4, సీతాఫలం -5, మునగ -1
35	గ్రామ కంఠం	---	6-88	వెట్ల నారాయణ రెడ్డి తండ్రి గంగిరెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	కాళ్ళ దారి	కాలువ (కాళ్ళదారి)	కాళ్ళ దారి	తాటాకు ఇల్లు	సీతాఫలం -2, తాడి చెట్లు-6
36	గ్రామ కంఠం	---	6/71	కనకాల యర్రమ్మ భర్త జైరాం రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కెద్బాల వీరప్ప రెడ్డి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	తాడి -1, సీతాఫలం -1, చింత -1
37	గ్రామ కంఠం	---	6-72	భూజారి ముత్యమ్మ భర్త రామిరెడ్డి	పుంజ	అందల రాధమ్మ	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	తాడి -1, బొప్పాయి -2, సీతాఫలం -6, జామా -1
38	గ్రామ కంఠం	---	6-82	అందాల రాధమ్మ భర్త వెల్లా రెడ్డి	పుంజ	కెద్బాల పార్వతి	భుజారి ముత్యమ్మ	దారి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	సీతాఫలం -5, నిమ్మ -1
39	గ్రామ కంఠం	---	6-78	కెర్పల పార్వతి భర్త వెంకటేశ్వర రెడ్డి	పుంజ	దారి	అందాల రాధమ్మ	దారి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	చింత -2, సీతాఫలం -9, నిమ్మ -1, మామిడి -4, జామా -1
40	గ్రామ కంఠం	---	6-84	కోపల రాఘవమ్మ భర్త భాస్కర రెడ్డి	పుంజ	కొండ్ల కన్నమ్మ	దారి	దారి	దారి	తాటాకు ఇల్లు	సీతాఫలం -3
41	గ్రామ కంఠం	---	6-85	కొండ్ల కన్నమ్మ భర్త వెంకట రెడ్డి	పుంజ	వేట్ల జన్నా రెడ్డి	కోపల రాఘవమ్మ	దారి	దారి	పెంకుటిల్లు	సీతాఫలం -10
42	గ్రామ కంఠం	---	6-88	వెట్ల కన్నం రెడ్డి తండ్రి రామిరెడ్డి	పుంజ	కెద్బాల అనంత లక్ష్మి	కొండ్ల కన్నమ్మ	ఖాళీ స్థలం	దారి	పెంకుటిల్లు	చింత -1, మామిడి -1, నిమ్మ-1, సీతాఫలం -2, వేప -1
43	గ్రామ కంఠం	---	6-83	అందాల బాలానంద రెడ్డి తండ్రి వెల్లా రెడ్డి	పుంజ	కెద్బాల చిట్టి బాబు రెడ్డి	ఖాళీ స్థలం	దారి	గుట్ట	తాటాకు ఇల్లు, వంట పాక	నారింజ-1, సీతాఫలం -2, తాడి -2
44	గ్రామ కంఠం	---	6-31	వెన్నెల పెంటమ్మ భర్త భీమిరెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	దారి	వెన్నెల కృష్ణ రెడ్డి	తాటాకు ఇల్లు	---
45	గ్రామ కంఠం	---		ముత్తి శ్రీనివాసరావు తండ్రి వెంకట నారాయణ	పుంజ	దారి	వల్ల కన్నమ్మ	వల్ల బాబు రావు రెడ్డి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	తాడి -1
46	గ్రామ కంఠం	---	6-16	వెన్నెల కృష్ణ రెడ్డి తండ్రి భీమిరెడ్డి	పుంజ	ఖాళీ స్థలం (కొండ)	చింతల తమ్మి రెడ్డి	వెన్నెల పెంటమ్మా	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
47	గ్రామ కంఠం	---		వల్ల లక్ష్మణ రెడ్డి తండ్రి దేవి రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	సిద్ది సుబ్బి రెడ్డి	వెన్నెలబాబు రావు రెడ్డి	కెద్బాల పోసుబాబు రెడ్డి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
48	గ్రామ కంఠం	---	6-32	వల్ల కనకమ్మ భర్త గంగిరెడ్డి	పుంజ	ముత్తి శ్రీనివాసరావు	నడపాల జోగిరెడ్డి	వల్ల బాబు రావు రెడ్డి	కెద్బాల లక్ష్మణ్ రెడ్డి	పెంకుటిల్లు	తాడి -1, మామిడి -1
49	గ్రామ కంఠం	---	6-10	వల్ల బాబు రావు రెడ్డి తండ్రి గంగిరెడ్డి	పుంజ	దారి	భుజారి రాములు రెడ్డి	దారి	వల్ల కన్నమ్మ	తాటాకు ఇల్లు	---
50	గ్రామ కంఠం	---	6-25	నడపాల జోగి రెడ్డి తండ్రి ముత్యా రెడ్డి	పుంజ	వల్ల కనకమ్మ	కెద్బాల లక్ష్మణ్ రెడ్డి	భుజారి శ్రీరాములు రెడ్డి	కెద్బాల లక్ష్మణ్ రెడ్డి	తాటాకు ఇల్లు	---
51	గ్రామ కంఠం	---	6-3	కెద్బాల లక్ష్మణ రెడ్డి తండ్రి సోమి రెడ్డి	పుంజ	దారి	ఖాళీ స్థలం	నడపాల జోగిరెడ్డి	దారి	తాటాకు ఇల్లు	---
52	గ్రామ కంఠం	---	6-2	భుజారి చిట్టి బాబు రెడ్డి తండ్రి తమ్మి రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	పోకల రమేష్ రెడ్డి	ఖాళీ స్థలం	చింతల సీతమ్మ , పోకల రామ	ఏసి షీట్ షెడ్, సి సి ఫ్లోరింగ్, తాటాకుల ఇల్లు	బత్తాయి, చింత చెట్లు, తాడి -5
53	గ్రామ కంఠం	---	6-14	పోకల రమేష్ రెడ్డి తండ్రి మంగి రెడ్డి	పుంజ	సోకుల రామపార్వతి	దారి	ఖాళీ స్థలం	నడపాల వసుమతి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
54	గ్రామ కంఠం	---	6-26	చింతల జాని బాబు రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి	పుంజ	దారి	చింతల సీతమ్మ	ఖాళీ స్థలం	కెద్బాల మంగి రెడ్డి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
55	గ్రామ కంఠం	---	6-27	భుజారి రామ తీర్థ రెడ్డి తండ్రి తమ్మి రెడ్డి	పుంజ	భుజారి తమ్మి రెడ్డి	దారి	దారి	భుజారి యెర్రంరెడ్డి	తాటాకు ఇల్లు	బొప్పాయి -1
56	గ్రామ కంఠం	---	6-37	భుజారి తమ్మిరెడ్డి తండ్రి గంగి రెడ్డి	పుంజ	కెద్బాల చిన్న రెడ్డి	భుజారి రామ తీర్థ రెడ్డి	దారి	భుజారి యెర్రంరెడ్డి	పెంకుటిల్లు, వంట పాక, పశువుల పాక	జామ -1, బొప్పాయి -4
57	గ్రామ కంఠం	---	6-8	భుజారి ఎర్రం రెడ్డి తండ్రి గంగిరెడ్డి	పుంజ	భుజారి బుల్లెమ్మ	దారి	సుత్రు రాధమ్మ	దారి	పెంకుటిల్లు, మేకల పాక	సీతాఫలం -2
58	గ్రామ కంఠం	---	6-29	కెన్నెల మంగి రెడ్డి తండ్రి ముత్యరెడ్డి	పుంజ	దారి	నడపాల వసుమతి	చింతల జానీ బాబు రెడ్డి	దారి	తాటాకు ఇల్లు	మామిడి -1
59	గ్రామ కంఠం	---	6-64	నడపాల వసుమతి కూతురు పండారెడ్డి	పుంజ	కెద్బాల తిరుపతమ్మ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	భుజారి సీతమ్మ	తాటాకు ఇల్లు, పెంకుటిల్లు, సి సి ఫ్లోరింగ్, మేకల పాక, ఆవుల పాక	సీతాఫలం -3, పనస -1, నిమ్మ -1
60	గ్రామ కంఠం	---	6-24	భుజారి సీతమ్మ భర్త కన్నం రెడ్డి	పుంజ	సిద్ది సుబ్బి రెడ్డి	ఖాళీ స్థలం (కొండ)	నడపాల వానంతమ్మ	నడపాల రాజా రెడ్డి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	మామిడి -2, జామా
61	గ్రామ కంఠం	---	6-21	నడపాల రంగారెడ్డి తండ్రి బుల్లా రెడ్డి	పుంజ	దారి	నడపాల రాజా రెడ్డి	సిద్ది సుబ్బి రెడ్డి	నడపాల మంగి రెడ్డి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
62	గ్రామ కంఠం	---	6-20	భుజారి శ్రీ రామ కృష్ణ రెడ్డి తండ్రి పోతు రెడ్డి	పుంజ	దారి	కెద్బాల తిరుపతమ్మ	కెద్బాల మంగి రెడ్డి	సిద్ది సుబ్బి రెడ్డి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	మామిడి -1
63	గ్రామ కంఠం	---	6-5	సిద్ది సుబ్బారెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	దారి	భుజారి సీతమ్మ	భుజారి శ్రీరామ కృష్ణ రెడ్డి	నడపాల గంగి రాజా రెడ్డి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	తాడి -1
64	గ్రామ కంఠం	---	6-19	నడపాల రాజారెడ్డి తండ్రి ముత్యారెడ్డి	పుంజ	నడపాల మంగి రెడ్డి	ఖాళీ స్థలం	భుజారి సీతమ్మ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, తడికల గోడలు	జామా, ఎర్రచందనం, మామిడి -3, పనస -1, కొబ్బరి చెట్లు
65	గ్రామ కంఠం	---	6-23	వాళ్ళ పాపమ్మ భర్త భూపతి రెడ్డి	పుంజ	దారి	కొండ	నడపాల మంగి రెడ్డి	ఖాళీ (కొండ)	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
66	గ్రామ కంఠం	---	6-23	వాళ్ళ ప్రసాద్ రెడ్డి తండ్రి భూపతి రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	దారి	కెద్బాల పోసు బాబు రెడ్డి	దారి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
67	గ్రామ కంఠం	---	6-18	కెన్నెల చిట్టెమ్మ భర్త రాజీ రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	సిద్ది సుబ్బి రెడ్డి	కెద్బాల పోసు బాబు రెడ్డి	వల్ల ప్రసాద్ రెడ్డి	తాటాకు ఇల్లు	కొబ్బరి , తాడి
68	గ్రామ కంఠం	---	6-11	వెన్నెల బాబురావు రెడ్డి తండ్రి రామిరెడ్డి	పుంజ	వెన్నెల శంకర్ రెడ్డి	కెద్బాల తిరుపతమ్మ	వెన్నెల బుల్లెమ్మ	వల్ల లక్ష్మణ్ రెడ్డి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
69	గ్రామ కంఠం	---	6-39	వల్ల లచ్చి రెడ్డి తండ్రి ధర్మ రెడ్డి	పుంజ	కెద్బాల పండ రెడ్డి	వల్ల సీతమ్మ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	నారింజ -1, చింత -1, తాడి -1
70	గ్రామ కంఠం	---	6-38	కెర్పల పండా రెడ్డి తండ్రి సోమిరెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	వల్ల లక్ష్మణ్ రెడ్డి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	మామిడి -2, నిమ్మ-3, తాడి -10
71	గ్రామ కంఠం	---	6-9	సుత్రు రాధమ్మ భర్త లచ్చి రెడ్డి	పుంజ	భుజారి బుల్లెమ్మ	దారి	భుజారి రామ తీర్థ రెడ్డి	భుజారి యర్రం రెడ్డి	పెంకుటిల్లు	---
72	గ్రామ కంఠం	---	6-13	కెన్నెల సోమ బాబు రెడ్డి తండ్రి రాజీ రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	సిద్ది సుబ్బి రెడ్డి	వల్ల లక్ష్మణ్ రెడ్డి	కెద్బాల వెల్లెమ్మ	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
73	గ్రామ కంఠం	---	8/78	నడపాల మంగిరెడ్డి తండ్రి చిన్నప్పరెడ్డి	పుంజ	దారి	నడపాల రాజా రెడ్డి	నడపాల గంగి రాజు రెడ్డి	వల్ల పాపమ్మ	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
74	గ్రామ కంఠం	---	6-87	కెద్బాల గోపాల్ రెడ్డి తండ్రి సోమిరెడ్డి	పుంజ	గోదావరి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	---
75	గ్రామ కంఠం	---		కెన్నెల అనంత నాగ లక్ష్మి భర్త వెంకట రామి రెడ్డి	పుంజ	కెద్బాల చిరంజీవిరెడ్డి	వేట్ల కన్నం రెడ్డి	సిద్ది చిట్టి బాబు రెడ్డి	దారి	తాటాకు ఇల్లు	---
76	గ్రామ కంఠం	---	6-92	సోకుల రామి రెడ్డి తండ్రి కొమ్మిరెడ్డి	పుంజ	గోదావరి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	తాడి -4, పనస -1, జామా -1, అరటి -1
77	గ్రామ కంఠం	---	6-75	కెన్నెల మంగమ్మ భర్త సోమిరెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	---
78	గ్రామ కంఠం	---	6-90	అందాల కాంతమ్మ భర్త శివాజీ రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కాళ్ళ దారి	సిద్ది వెల్లెమ్మ	తాటాకు ఇల్లు	తాడి -2
79	గ్రామ కంఠం	---	6-30	చింతల సీతమ్మ భర్త కృష్ణ రెడ్డి	పుంజ	చింతల జాన్ బాబు రెడ్డి	పోకల రామ పార్వతి	భుజారి చిట్టి బాబు రెడ్డి	నడపాల వసుమతి	తాటాకు ఇల్లు , మేకల పాక	-----
80	గ్రామ కంఠం	---	6-28	కెద్బాల రామ పార్వతి భర్త రామ గోపాల రెడ్డి	పుంజ	చింతల సీతమ్మ	పోకల రమేష్ రెడ్డి	భుజారి చిట్టి బాబు రెడ్డి	నడపాల వసుమతి	తాటాకు ఇల్లు , వెదురు మెట్ గోడలు	-----
81	గ్రామ కంఠం	---	6-53	వెన్నెల లక్ష్మి భర్త శంకర్ రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	వెన్నెల బుల్లెమ్మ	దారి	వల్ల లక్ష్మణ్ రెడ్డి	తాటాకు ఇల్లు	మామిడి-5, తాడి-2, జామ-1
82	గ్రామ కంఠం	---	6-6	భుజారి శ్రీ రాములు రెడ్డి తండ్రి చిన్నం లచ్చి రెడ్డి	పుంజ	వల్ల బాబు రావు రెడ్డి	ఖాళీ స్థలం	దారి	వల్ల కనకమ్మ	పెంకుటిల్లు	-----
83	గ్రామ కంఠం	---	6-48	వల్ల సీతమ్మ భర్త గంగి రెడ్డి	పుంజ	వల్ల లక్ష్మణ్ రెడ్డి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	చింత-1, మామిడి-1
84	గ్రామ కంఠం	---	6-39	భుజారి బుల్లెమ్మ భర్త లచ్చి రెడ్డి	పుంజ	దారి	భుజారి ఎర్రం రెడ్డి	భుజారి పరిమి రెడ్డి	దారి	పెంకుటిల్లు	-----
85	గ్రామ కంఠం	---	6-28	కెద్బాల తిరుపతమ్మ భర్త ఆయిల్ రెడ్డి	పుంజ	భుజారి శ్రీ రామ కృష్ణ రెడ్డి	నడపాల వసుమతి	కెద్బాల మంగి రెడ్డి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	-----
86	గ్రామ కంఠం	---	6-53	గురుగుంట్ల సత్యనారాయణ రెడ్డి తండ్రి పెద్ద వీరప్ప రెడ్డి	పుంజ	దారి	ముర్ల కృష్ణ రెడ్డి	దారి	సిద్ది చిట్టి బాబు రెడ్డి	తాటాకు ఇల్లు	మామిడి -1
87	గ్రామ కంఠం	---	6-70	కెద్బాల చిరంజీవి తండ్రి కన్నం రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	కెద్బాల అనంత నాగ లక్ష్మి	సిద్ది రాధమ్మ	దారి	తాటాకు ఇల్లు	సీతాఫలం -2, నెమలి చెట్టు -1
88	గ్రామ కంఠం	---	---	స్కూల్	పుంజ	ఖాళీ స్థలం	కెద్బాల చిట్టి బాబు రెడ్డి	దారి	గుట్ట	ఆర్ సిసి బిల్డింగ్	------
89	గ్రామ కంఠం	---	6-89	కెద్బాల చిన్నం రెడ్డి తండ్రి మంగి రెడ్డి	పుంజ	దారి	భుజారి తమ్మి రెడ్డి	దారి	భుజారి ఎర్రం రెడ్డి	తాటాకు ఇల్లు	------
90	గ్రామ కంఠం	---	6-82	సిద్ది వసంత భర్త గోపాల రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	కొండ	కొండ	కొండ	తాటాకు ఇల్లు	------

బొగ్గు గనులు , ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూమిలో గాని వుండే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- ఎస్.సరళవందనం, స్పెషల్‌కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ప్రభుత్వ నిర్ణయాలపై న్యాయ సమీక్ష తగదు

- హైకోర్టుకు నివేదించిన చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాది
- ఏజీ వాదనల నిమిత్తం విచారణ రేపటికి వాయిదా



సాక్షి, అమరావతి: ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలపై న్యాయ సమీక్ష తగదని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ అగర్వాల్ హైకోర్టుకు నివేదించారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలు మంచివో.. కాదో దర్యాప్తు అధికారి (సీఐడీ) ఎలా నిర్ణయిస్తారని, ఈ విషయంలో దర్యాప్తు అధికారికున్న అధికారం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజల కోసం గత ప్రభుత్వం ఉచిత ఇసుక పథకాన్ని తీసుకొచ్చిందని, ఇది తప్పెలా అవుతుందన్నారు. అవకాశాన్ని అంటుతున్న ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకే ఉచిత ఇసుక పథకాన్ని అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ నిర్ణయానికి మంత్రి మండలి ఆమోదం కూడా ఉందని ఆయన తెలిపారు. ఉచిత ఇసుక విధానం వల్ల అనేక ప్రయోజనాలు ఉండటంతోనే ప్రభుత్వం ఆ విధానాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. దీన్ని కూడా తప్పుపడుతూ రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబుపై కేసు నమోదు చేయడం దారుణమన్నారు. ఇది రాజకీయ కక్ష సాధింపునకు పరాకాష్ట అని ఆయన తెలిపారు. ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్య ప్రజలు తప్ప ప్రభుత్వ పెద్దలెవరూ లబ్ధి పొందలేదన్నారు. అందుకు ఏ మాత్రం ఆస్కారం లేదని అగర్వాల్ తెలిపారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద గవర్నర్ అనుమతి తీసుకోకుండా చంద్రబాబుపై కేసు నమోదు చేశారన్నారు. ఉచిత ఇసుక విధానానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు సీఐడీ వద్దే ఉన్నాయన్నారు. చంద్రబాబు విచారణకు సహకరిస్తారని తెలిపారు. అందువల్ల ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టును అభ్యర్థించారు. చంద్రబాబు వాదనలు ముగియడంతో సీఐడీ తరఫున అడ్వొకేట్ జనరల్ వాదనల నిమిత్తం విచారణ శుక్రవారానికి వాయిదా పడింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉచిత ఇసుక పథకం పేరుతో కోట్ల రూపాయల మేర ఖజానాకు నష్టం కలిగించినందుకు సీఐడీ పలువురిపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ చంద్రబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై బుధవారం జస్టిస్ మల్లికార్జునరావు మరోసారి విచారణ జరిపారు.

స్మార్ట్ మీటర్లపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేం

- తేల్చి చెప్పిన హైకోర్టు ధర్మాసనం.. కౌంటర్ల దాఖలుకు ఆదేశం
- తదుపరి విచారణ వచ్చే నెల 20కి వాయిదా

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే విషయంలో ముందుకెళ్లకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని, విద్యుత్ పంపిణీ సంస్థలను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ దశలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేమని తేల్చిచెప్పింది. స్మార్ట్ మీటర్ల వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి, విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లను ఆదేశిస్తూ.. తదుపరి విచారణను డిసెంబర్ 20కి వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు, అనుబంధ పరికరాలను బిగించే కాంట్రాక్ట్‌ను షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌కు అప్పగించడాన్ని సవాల్ చేస్తూ టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై బుధవారం సీజే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఇది టెండర్‌కు సంబంధించిన వ్యవహారం కాబట్టి విజిలెన్స్ అథారిటీ వద్దకు ఎందుకు వెళ్లకూడదని ధర్మాసనం పిటిషనర్‌ను ప్రశ్నించింది. పిటిషనర్ తరపు న్యాయవాది కారుమంచి ఇంద్రనీల్‌బాబు వాదనలు వినిపిస్తూ.. కేంద్రం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధరకు స్మార్ట్ మీటర్లు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్ ధరకు అనుబంధ పరికరాల బిగింపు అదనమన్నారు. కేంద్రం ఒక్కో మీటర్ ధరను రూ.6 వేలుగా నిర్ణయించి, అందులో రూ.900లను సబ్సిడీ ఇస్తోందన్నారు. ఇది మీటర్ గరిష్ఠ ధర అని ఆయన తెలిపారు. అయితే కేంద్రం నిర్ణయించిన ధరలతో సంబంధం లేకుండా రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ సంస్థలు టెండర్లను ఆహ్వానించాయన్నారు. అధిక ధరలకు షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌కు టెండర్‌ను అప్పగించాయన్నారు. దేశంలో ఎక్కడా కూడా ఇంత ధర లేదని తెలిపారు. ఈ సందర్భంగా ధర్మాసనం పలు సాంకేతిక అంశాల గురించి స్పష్టత తీసుకుంది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి, డిస్కంలకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశిస్తూ విచారణను డిసెంబర్ 20కి వాయిదా వేసింది. ఈ సమయంలో ఇంద్రనీల్ స్పందిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని అభ్యర్థించారు. ఈ అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ దశలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చి చెప్పింది.

కేజీబీవీ విద్యార్థినులకు బంకర్ బెడ్లు

- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన అధికారులు
- డిసెంబర్ నెలాఖరుకు అందించే అవకాశం
- 352 విద్యాలయాల్లో 98 వేల మందికిపైగా విద్యార్థినులకు మేలు
- మందపాటి బొంతలతో సరిపెట్టిన గత ప్రభుత్వం



సాక్షి, అమరావతి: కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా (కేజీబీవీ)ల్లో మెరుగైన సదుపాయాల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్రంలోని 352 కేజీబీవీల్లో ఆరు నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదువుతున్న 98,560 మంది విద్యార్థినులకు మంచాలు అందించాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. విద్యార్థినులకు అన్ని రకాలుగా అనువుగా ఉండేలా స్టోరేజీ బాక్స్‌తో ఉండే రెండు లేదా మూండంచెల బంకర్ బెడ్లను అందించాలన్నారు. వీటిని డిసెంబర్ నెలాఖరుకు ఆయా పాఠశాలలకు అందించాలని యోచిస్తున్నారు. దీంతో 98,560 మంది విద్యార్థినులకు మేలు కలగనుంది. కేజీబీవీలకు గత టీడీపీ ప్రభుత్వం 2018లో మందపాటి బొంతలను మాత్రమే ఇచ్చింది. ఈ క్రమంలో విద్యార్థినులకు అందుతున్న వసతులపై సమగ్ర శిక్ష, కేజీబీవీ అధికారులు ఆరా తీశారు. ఇటీవల జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఈ డిసెంబర్‌లోగా మంచాలు అందించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఇప్పటికే కేజీబీవీల్లో చదువుతున్న బాలికల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వారికి ప్రతి నెలా హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి, అవసరమైన వారికి మాత్రలు అందజేసింది. ఆ పరీక్షల రిపోర్టును రికార్డు చేసేందుకు 'హెచ్‌బీ పర్సంటేజీ' కార్డులను సైతం ఆయా స్కూళ్లకు అందించింది.

చదువుకునేందుకు కూడా ఉపయోగపడేలా..

ఏపీలో 2004–05 విద్యా సంవత్సరంలో కేజీబీవీలను అందుబాటులోకి తెచ్చారు. తొలుత 6 నుంచి 8వ తరగతి వరకు ప్రారంభించారు. అనంతరం ఇంటర్మీడియెట్ వరకు పెంచారు. ప్రస్తుతం ఈ విద్యాలయాల్లో 98,560 మంది విద్యార్థినులు చదువుతున్నారు. వీరికి గత ప్రభుత్వం బొంతలు మాత్రమే అందించడంతో నేలపై పడుకోవాల్సిన దుస్థితి తలెత్తింది. పేదింటి ఆడపిల్లలు చదువుకునే విద్యాలయాల్లో వారికి మంచాలు అందించడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థినులు పడుకునేలా, వాటిపై కూర్చుని చదువుకునేందుకు అనువైన ఎత్తు ఉండేలా బంకర్ బెడ్లను తయారు చేయిస్తున్నారు. ఒకదానిపై ఒకటి ఉండి ఇనుముతో చేసిన బంకర్ బెడ్ల అడుగున విద్యార్థినుల పుస్తకాలు, ఇతర సామగ్రి దాచుకునేందుకు వీలుగా స్టోరేజీ బాక్స్‌లను సైతం బిగించనున్నారు.

క్లుప్తంగా...

రాష్ట్రంలో తేలికపాటి వర్షాలు

- బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఆవర్తనం

సాక్షి, అమరావతి: కోస్తాంధ్ర తీరానికి ఆనుకుని బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం... ప్రస్తుతం ఆవర్తనంగా కొనసాగుతోంది. దీని ప్రభావంతో బుధవారం కోస్తా జిల్లాల్లోని పలుచోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. మరో రెండు రోజులు రాష్ట్రమంతా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడ జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే అండమాన్ సముద్రం, దాని పరిసరాల్లో ఈ నెల 25వ తేదీ నాటికి మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఇది 26వ తేదీకి అల్పపీడనంగా, 27వ తేదీకి వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. దీంతోపాటు మరికొన్ని ఆవర్తనాలు, ఉపరితల ఆవర్తనాలు ఏర్పడే అవకాశం ఉండడంతో డిసెంబర్ మొదటి వారం వరకు రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.

కృష్ణా ట్రిబ్యునల్‌లో విచారణ జనవరి 22కు వాయిదా

చిలకలపూడి(మచిలీపట్నం): రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి వివిధ అంశాల్లో సమర్థవంతంగా ఎన్నికల విధులు పర్యవేక్షణకు 16 మంది నోడల్ అధికారులను నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రాజాబాబు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలు (స్వీప్) నిర్వహణకు నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్, సహాయకులుగా జిల్లా సహకారశాఖ అధికారి వివి ఫణికుమార్, జిల్లా వృత్తి విద్యశాఖాధికారి బీఎస్ఆర్‌వీ ప్రసాద్‌ను నియమించారు. శాంతి భద్రతలను, నిఘా పర్యవేక్షణ, భద్రత ప్రణాళిక నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్, సమన్వయ అధికారులుగా జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎ.శ్రీధర్, ఏఎస్పీ ఆర్.శ్రీహరిబాబును నియమించారు. ఓటర్ల జాబితా తయారీ సమన్వయ అధికారిగా డీఆర్వో పెద్ది రోజా, మేన్ పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిగా డెప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాసరావు, సమన్వయ అధికారులుగా ట్రెజరీ డీడీ ఎస్.రవికుమార్, ఎస్ఐసీ అధికా రి ఫణికృష్ణను నియమించారు. పోలింగ్ అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చే నోడల్ అధికారిగా డీఆర్డీఏ పీడీ పీఎస్ఆర్ ప్రసాద్‌ను నియమించారు. పోలింగ్ సామగ్రి నిర్వహణకు అధికారిగా జిల్లా పరిశ్రమల అధికారి ఆర్.వెంకట్రావు, రవాణా నిర్వహణ నోడల్ అధికారిగా డెప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎం.పురేంద్ర, జిల్లా ప్రజారవాణాధికారి ఎ.వాణిశ్రీ, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావును నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, ఐటీ నిర్వహణ నోడల్ అధికారిగా జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి ఫణికృష్ణ, ఈవీఎంల నిర్వహణ నోడల్ అధికారిగా డీపీవో నాగేశ్వరనాయక్, ఫణికృష్ణలను నియమించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి నోడల్ అధికారిగా జెడ్పీ సీఈవో వి జ్యోతిబసు, ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు నోడల్ అధికారిగా జిల్లా ఆడిట్ ఆఫీసర్ సూర్యభాస్కరరావు, డీసీవో ఫణికుమార్‌ను నియమించారు. బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ నోడల్ అధికారిగా సమగ్ర శిక్షా ఏపీసీ రాములునాయక్, మీడియా నిర్వహణకు డీఐపీఆర్వో ఎం.వెంకటేశ్వరప్రసాద్, కమ్యూనికేషన్ ప్రణాళిక నిర్వహణకు పశుసంవర్ధకశాఖ అధికారి ఎ. శ్రీనివాసరావు, జిల్లా ఆర్థిక గణాంకాధికారి ఎం.జగదీష్, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం, ఓటర్ హెల్ప్‌లైన్ నిర్వహణ కోసం జిల్లా చేనేత, జౌళిశాఖ అధికారి కె.అప్పారావును నోడల్ అధికారిగా నియమించారు. ఎన్నికల పరిశీలకుల కార్యక్రమాల సమన్వయ నోడల్ అధికారిగా డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పరిశ్రమలు స్థాపించేలా యువతకు ప్రోత్సాహం

డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమావేశంలో కలెక్టర్ ఢిల్లీరావు


కరపత్రాలను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, బ్యాంకు అధికారులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పరిశ్రమలు స్థాపించేలా యువతను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అధికారులు, బ్యాంకర్లకు సూచించారు. యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడంతోపాటు మరికొంత మందికి ఉపాధి కల్పించే సామర్థ్యం కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం కలెక్టర్ ఢిల్లీరావు అధ్యక్షతన 6వ జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్షా కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశాలు నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై చర్చించిన అనంతరం జిల్లాలో బ్యాంకింగ్‌కు సంబంధించిన కీలక సూచికల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023–24 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధనలో భాగంగా సెప్టెంబర్ 30 నాటికి ప్రాధాన్య రంగానికి 67 శాతం, ప్రాధాన్యేతర రంగానికి 181 శాతం రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. రుణ లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు సమగ్ర కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఎంఎస్ఎంఈ రుణాలకు సంబంధించి 73 శాతం పంపిణీ పూర్తయిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయడం ద్వారా ఆర్థిక అసమానతలను తొలగించాలని కోరారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వారికి చేరేలా కృషి చేయాలన్నారు. జగనన్న తోడు, ఏపీ టిడ్కోకు సంబంధించిన దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించి.. గడువులోగా రుణ మంజూరు జరిగేలా చూడాలని ఆదేశించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కింద చేపట్టనున్న కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో వివిధ బ్యాంకుల సౌజన్యంతో రూపొందించిన సమాచార కరదీపికను కలెక్టర్ ఢిల్లీరావు, బ్యాంకుల ఉన్నతాధికారులు, లీడ్ బ్యాంకు ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో ఆర్‌బీఐ ఏజీఎం ఎం.జెడ్.రహ్మాన్, డీసీసీ కన్వీనర్ ఎం.శ్రీధర్, నాబార్డు డీడీఎం ఎం.చౌసాల్కర్, ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.నాగమణెమ్మ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.రుక్మాంగదయ్య, పరిశ్రమల అధికారి సుధాకర్, ఉద్యాన అధికారి బాలాజీ కుమార్, వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కామన్ సర్వీస్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి

గొల్లపూడి సహకార బ్యాంక్‌ను సందర్శించిన ఢిల్లీ బృందం


కో ఆపరేటివ్ బ్యాంక్ వద్ద ఢిల్లీ బృందంతోపాటు సహకార రంగ శాఖ అధికారులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): గొల్లపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (కో ఆపరేటివ్ బ్యాంక్) కార్యాలయంలో నిర్వహిస్తున్న కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ)ను సద్వినియోగం చేసుకోవాలని మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్ సెక్షన్ ఆఫీసర్ సురేష్‌కుమార్ మీనా కోరారు. విజయవాడలోని కో ఆపరేటివ్ బ్యాంక్‌ల్లో నిర్వహిస్తున్న కామన్ సర్వీస్ సెంటర్ సేవల అమలు తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు మినిస్ట్రీ కో ఆపరేషన్ డిపార్ట్‌మెంట్ (న్యూ ఢిల్లీ) నుంచి ఆయన ఏఎస్ఓ నితీష్ కుమార్ ప్రసాద్‌తో కలిసి బుధవారం గొల్లపూడిలోని కో ఆపరేటివ్ బ్యాంక్‌ను సందర్శించారు. వారితోపాటుగా జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసర్ త్రినాథ్, డెప్యూటీ రిజిస్ట్రార్ (పీఏసీఎస్) ఎస్.సత్యనారాయణరెడ్డి, డీసీఏఓ సీహెచ్ శైలజ, డివిజనల్ ఆపరేటివ్ ఆసీసర్ పి.కిరణ్‌కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు డి.సత్యనారాయణరెడ్డి, పి.రాజశేఖర్, ఎస్.లక్ష్మి, ఆప్కాబ్ ఏజీఎం డి.సింధుజ, పి.నరసింహ, పీడీ సెల్ నుంచి జగదీష్, కేడీసీసీ బ్యాంక్ భవానీపురం బ్రాంచి మేనేజర్ ఎండీ జరీన, సూపర్‌వైజర్ ఎ.దుర్గారావు, సీఎస్‌సీ ప్రతినిధులు రాజాబాబు ఉన్నారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మీనా బ్యాంక్‌లో కస్టమర్లకు సీఎస్‌సీ ద్వారా ఏయే సేవలను అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కాగా సీఎస్‌సీ ద్వారా పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, లైసెన్స్‌లు, పింఛన్లు, ఆర్టీఐ ఫైలింగ్, కరెంట్ బిల్లులు, ఈ–స్టాంప్ జారీ, బీమా, డిజిటల్ పేమెంట్స్, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర విద్యా కోర్సులు వంటి ఇతర సేవలను బ్యాంక్ ఖాతాదారులకు అందచేస్తున్నట్లు సంఘ చైర్మన్ బొర్రా వెంకట్రావు, సంఘ సభ్యులు టి. సుబ్బారావు, ఇ.దానమ్మ, సీఈవో జేవీ రవికుమార్ వివరించారు.

ఏఐతో అన్ని రంగాలు పరిపుష్టి

ఏపీ ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు ఆచార్య రామమోహనరావు


మాట్లాడుతున్న ఏపీ ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు ఆచార్య రామమోహనరావు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అన్ని రంగాలు పరిపుష్టం కానున్నాయని ఏపీ ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు ఆచార్య కె.రామమోహనరావు అన్నారు. కేబీఎన్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రసాయనశాస్త్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర, ప్రస్తుత ప్రగతి, రానున్న పరిస్థితులు అంశంపై జాతీయ సదస్సు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభసభకు ఆచార్య రామమోహనరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచంలో అన్ని రంగాల్లో కంప్యూటర్స్ ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయని చెప్పారు. రసాయనశాస్త్రంలో ఏఐ ద్వారా వివిధ అంశాల్లో అనేక అద్భుతాలను సృష్టించే అవకాశముందని పలువురు చెబుతున్నారన్నారు. దీనిపై మరింత పరిశోధనలు జరగాలన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.రామశేఖరరెడ్డి మాట్లాడుతూ మందుల తయారీకి సంబంధించి అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించటం ద్వారా మరింత మేలైన ఫలితాలు సాధించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఔషధ ఆవిష్కరణలో, వాటి పనితీరును అంచనా వేయటానికి విస్తృతమైన సమాచారాన్ని విశ్లేషించటానికి ఆర్టిఫిషియల్ ఇంటలెజెన్స్ చాలా ఉపయోగపడుతుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ రసాయనశాస్త్రంలో ఏఐ అంశంపై మరింత లోతైన చర్చ జరగాలన్నారు. సదస్సులో అధ్యయన పత్రాల సంచికను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం రీసెర్చ్ విభాగ డీన్ ఆచార్య రంజిత్ తాపా, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (హైదరాబాద్) శాస్త్రవేత్త డాక్టర్ సురేందర్‌సింగ్, గీతం విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగ ఆచార్యులు డాక్టర్ అంకోసేన్ తదితరులు ఆయా సెషన్స్‌లో ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ కృష్ణవేణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ భాగ్యకుమార్, అధ్యాపకులు డాక్టర్ కిరణ్‌కుమార్, కేపీటీ విజయభాస్కర్, ఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

26న ఆర్యవైశ్య కార్తిక వనసమారాధన


లోగో ఆవిష్కరిస్తున్న దృశ్యం

భవానీపురం(విజయవాడపశ్చిమ): వాసవి ఫౌండేషన్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో భవానీపురం పున్నమిఘాట్ వద్ద ఈ నెల 26న ఆర్యవైశ్య వైభవం పేరుతో కార్తిక వనసమారాధన నిర్వహిస్తున్నామని ఆయా సంస్థల ప్రతినిధులు తెలిపారు. ఆలీవ్ ట్రీ హోటల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆర్యవైశ్య వైభవం లోగోను ఆవిష్కరించి ఆర్యవైశ్యులందరూ ఒక్కటేనని చెబుతూ సంఘీభావం తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య ఫౌండేషన్ చైర్మన్ వీవీకె నరసింహారావు మాట్లాడుతూ వనసమారాధనలో రాజకీయ పార్టీలకు అతీతంగా వివిధ పార్టీల్లో ఉన్న ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు. డూండీ రాకేష్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాస్, కొణిజేటి రమేష్, దర్శి వాసు మాట్లాడారు.

హత్య కేసులో నిందితుడికి శిక్ష

పట్నంబజారు(గుంటూరు): వృద్ధురాలిపై అత్యాచారం, దాడి చేసి హత్య చేసిన నిందితుడికి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతోపాటు, జరిమానా విధిస్తూ ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి నీలిమా తీర్పు వెలువరించారు. లాలాపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2022లో లాలాపేట పోలీసు స్టేషన్ పరిధిలోని మూర్తిఫ్యాషన్స్ వీధిలో నివాసం ఉంటున్న వృద్ధురాలిని నల్లచెరువుకు చెందిన తాతిపోతుల శివశంకర్ వృద్ధురాలు ఒంటరిగా ఉన్న సమయంలో ఆమె నివాసంలోకి వెళ్లి అత్యాచారం చేసి, అనంతరం హత్య చేసి పలు వస్తువులు దోచుకుని పరారయ్యాడు. ఈమేరకు కేసు నమోదుచేసిన లాలాపేట పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితుడిని 24 గంటల్లోపు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రాసిక్యూషన్ వాదనల అనంతరం బుధవారం పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరం సంబంధిత దర్యాప్తు పత్రాలు కోర్టుకు సమర్పించారు. శివశంకర్ నేరం చేసినట్లు రుజువు కావడంతో ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి నీలి నిందితుడికి పది సంవత్సరాల జైలు శిక్ష, రూ. 5వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పోలీసుల తరపున వెంకట్ రెడ్డి, శ్రీక్రాంత్ వాదనలు వినిపించారు. లాలాపేట పోలీసులు సకాలంలో సాక్షులను కోర్టులో హాజరు పరిచారు.

జర్నలిస్టులు ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోండి

జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 23వ తేదీ నుంచి అందుబాటులోకి రానుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ మీడియా సంస్థల్లో పని చేస్తూ అక్రిడిటేషన్ కలిగిన జిల్లాకు చెందిన జర్నలిస్టులు జీవో నంబర్ 535 ప్రకారం జర్నలిస్టుల హౌసింగ్ స్కీమ్ కింద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారు తమ వివరాలను www.ipr.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ వెబ్‌సైట్ ఈ నెల 23 నుంచి 2024 జనవరి 6వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ 45 రోజుల్లోగా సంబంధిత వివరాలతో దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అక్రిడిటేషన్ వివరాలను, జర్నలిస్ట్‌గా వారి వృత్తి అనుభవాన్ని ప్రాథమికంగా పరిశీలించి అర్హుల జాబితా తయారు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ జాబితాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ కమిషనర్, ఎక్స్ అఫీషియో సెక్రటరీ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించిన అనంతరం జిల్లా కమిటీలు జర్నలిస్టుల అర్హతను పరిశీలించి ఇళ్ల స్థలాలు కేటాయించడానికి సరైన స్థలాలను జిల్లా పరిధిలోనే గుర్తిస్తారని తెలిపారు. ప్రభుత్వం జర్నలిస్టుల సేవలను గుర్తించి ఇస్తున్న ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలోని స్కిల్‌హబ్‌లో ఈ నెల 27వ తేదీ నుంచి ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఎన్టీఆర్ జిల్లా అధికారి పి.నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన వారికి ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు చూపిస్తామని పేర్కొన్నారు. 8, 9, 10 తరగతులతో పాటుగా ఐటీఐ, ఇంటర్, డిప్లమో, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత పొందిన వారితో పాటుగా ఫెయిల్ అయిన వారు అర్హులన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. అర్హతలు, ఆసక్తి ఉన్న వారు ఈ నెల 27వ తేదీలోగా 83282 52829 నంబరులో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): రింగ్ రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ పాత 5వ నంబర్ బస్సు రూట్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ గుణదల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.హరిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత ఐదో నంబర్ రూట్, అశోక్‌నగర్, వెల్లంకి రామ్మోహనరావు రోడ్డు, దాసరి రమణ నగర్, నవోదయ కాలనీ, అమ్మ కల్యాణ మండపం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

ఆది దంపతులకు నృత్య నీరాజనం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై రాజగోపురం ఎదుట కళావేదికపై బుధవారం పలువురు చిన్నారులు తమ కూచిపూడి నృత్యంతో ఆది దంపతులకు నృత్య నీరాజనాలను అర్పించారు. విజయవాడ ప్రణవం ఆర్ట్స్ అకాడమీకి చెందిన ఎం.ప్రణతి, సీహెచ్ అతులిత, తేరాల వర్షిక, ప్రజ్ఞవి, హిరణ్యలు పలు కీర్తనలకు చక్కటి హావభావాలతో కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు. అమ్మవారి పంచహారతుల సేవ అనంతరం నిర్వహించిన నృత్య ప్రదర్శనను భక్తులు ఎంతో ఆసక్తిగా వీక్షించారు. అనంతరం ఆలయ అధికారులు చిన్నారులకు అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు.

వైభవంగా సహస్ర లింగార్చన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామి వారికి విశేష పూజలను నిర్వహించారు. బుధవారం ఉదయం 9 గంటలకు నటరాజస్వామి వారి ఆలయం సమీపంలోని వేదిక వద్ద సహస్ర లింగార్చన జరిపారు. ఆలయ అర్చకులు స్వామి వారి సహస్ర లింగాలకు పంచామృతాలతో అభిషేకాలను నిర్వహించి విశేషంగా అలంకరించారు. బుధవారం నిర్వహించిన సహస్ర లింగార్చనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం అమ్మవారి పంచహారతుల సేవ అనంతరం సహస్ర దీపార్చన సేవ, ఊంజల్ సేవ నిర్వహించారు. ఆయా సేవల్లో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు.

శ్రీదత్తసాయి శివకామేశ్వరీ పీఠంలో కార్తిక పూజలు




మధురానగర్(విజయవాడసెంట్రల్): అయోధ్యనగర్ శ్రీదత్తసాయి శివకామేశ్వరీ పీఠంలో బుధవారం శ్రీధర్మపరిషత్ మహాసంస్థానమ్ ఆధ్వర్యాన కార్తిక మాసోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. ఆలయ అర్చకులు స్వామివారికి ప్రీతికరమైన మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన, రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో దీపారాధనలు చేశారు. కార్యక్రమాలను పీఠం వ్యవస్థాపకుడు అవ్వా హేమసుందర వరప్రసాద్ పర్యవేక్షించారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): దుర్గాపురం శ్రీ అయ్యప్పస్వామివారి మందిరంలో బుధవారం కార్తిక మాసం పురస్కరించుకుని శ్రీ మణికంఠ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. గురుస్వామి స్వామివారికి విశేషంగా అభిషేకాలు, పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు, స్వాములు పాల్గొని స్వామివారికి పూజలు చేశారు.

చికిత్స పొందుతూ హోటల్ కార్మికుడి మృతి



ప్రసాద్ మృతదేహం

పాయకాపురం(విజయవాడరూరల్): పైపుల రోడ్డు వద్ద ఓ క్యాంటీన్‌లో పని చేస్తూ అనారోగ్యం కారణంగా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ డి.కె.ప్రసాద్(40) అనే కార్మికుడు మంగళవారం మృతి చెందాడు. నున్న పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రసాద్ అనే వ్యక్తి ఈ నెల 15న క్యాంటీన్‌లో కార్మికుడిగా పనిలో చేరాడు. అతడు ఆరోగ్యం బాగోనందున చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విజయవాడ ప్రభుత్వాస్పత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు నున్న పోలీసులు నాన్ మెడికల్ లీగల్ కేసు నమోదు చేశారు. మృతుడి వివరాలకు ప్రభుత్వాస్పత్రిలో లేదా నున్న పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

శరవేగంగా నగరాభివృద్ధి

- వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్
- బెంజిసర్కిల్ వద్ద ఫ్లైవే వెంబడి పార్క్ పనులకు శంకుస్థాపన



పార్క్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న అవినాష్, చిత్రంలో మేయర్ భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్ దుర్గ తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): నగరంలో నాలుగున్నరేళ్లుగా శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే నగరంలో అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బెంజిసర్కిల్ నుంచి రమేష్ హాస్పిటల్ వరకు రెండో ఫ్లై ఓవర్ కింద 800 మీటర్లు రూ.2.93 కోట్లతో అభివృద్ధి చేయనున్న పార్క్ నిర్మాణ పనులను నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి అవినాష్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రీనరీ, ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో రూ.వందల కోట్లు వెచ్చించి రోడ్లు, పార్కులు అభివృద్ధి చేయడంతో పాటు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేపట్టామన్నారు. నగర ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా రెండు ఫ్లై ఓవర్లను నిర్మించామని తెలిపారు. కాలనీలు, కొండ ప్రాంతాలు అనే వ్యత్యాసం లేకుండా, నగరం మొత్తం అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందన్నారు.

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

గత టీడీపీ ప్రభుత్వంలో ఎంపీ, మేయర్, కార్పొరేటర్లు అందరూ ఆ పార్టీకి చెందిన వారే అయినప్పటికీ అభివృద్ధి చేసింది ఏమీ లేదని అవినాష్ విమర్శించారు. కనీసం ఐదేళ్లలో ఒక ఫ్లై ఓవర్ నిర్మాణం కూడా పూర్తి చేయలేక పోయారని ఎద్దేవా చేశారు. అంతకంటే దౌర్భాగ్యం ఉంటుందా అని ప్రశ్నించారు. తమ అనుకూల మీడియాను అడ్డుపెట్టుకుని, లేని అభివృద్ధిని గ్రాఫిక్స్‌లో చూపించి ప్రజలను మభ్యపెట్టారన్నారు. కానీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత శంకుస్థాపనలు చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవాలు చేశామన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలుసునని, ప్రతిపక్షాలు ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్లు అంబడిపూడి నిర్మలాకుమారి, భీమిశెట్టి ప్రవల్లిక, రెహానా నాహీద్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీం, 8, 9 డివిజన్ల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జిలు యలమంచిలి జయప్రకాష్, వల్లూరు ఈశ్వరప్రసాద్, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు



సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న అవినాష్, నాయకులు

పటమట(విజయవాడతూర్పు): వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టాక కులమతాలు, పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. బుధవారం ఆయన 9వ డివిజన్, మోడ్రన్ సూపర్ మార్కెట్ పక్కన రోడ్డులో ఉన్న 65వ సచివాలయంలో పరిధిలో జరిగిన ఆంధ్రకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో అవినాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవినాష్ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సచివాలయ పరిధిలోని 1,248 మందికి రూ.4 కోట్ల 70 లక్షల లబ్ధి చేకూరిందని, దీనికి సంబంధించిన డిస్ ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు.

వైఎస్ జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రం సుభిక్షం..

ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయనడానికి ఈ సచివాలయమే నిదర్శనమన్నారు. స్థానికంగా, పక్కనే ఉన్న చంద్రబాబు నాయుడు కాలనీలో అధిక శాతంలో టీడీపీ అభిమానులు ఉన్నప్పటికీ అర్హతే ప్రామాణికంగా ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో డివిజన్‌కు కేవలం వందలోపే పెన్షన్లు ఇచ్చేవారని, అవి కూడా జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి, వారికి లంచాలు ఇచ్చి ఆ పార్టీకే ఓటు వేస్తామని బతిమిలాడితే ఇచ్చేవారని విమర్శించారు. తాము సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రంలో సమూల మార్పులు తీసుకొచ్చాము కాబట్టే ధైర్యంగా నేడు ప్రజల ముంగిటకు వచ్చి చేసిన మంచి చెబుతున్నామని, అదే గత ప్రభుత్వంలో మీరు ఏమి చేశారో చెప్పగలరా అని టీడీపీ నాయకులను ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్క హామీ అయిన అధికారంలో ఉన్న ఐదేళ్లలో అమలు చేశారా అని నిలదీశారు. వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని లేకపోతే గతంలా 50 ఏళ్ల వెనక్కు వెళతుందన్నారు. ప్రజల సంపూర్ణ మద్దతుతో రాబోయే ఎన్నికల్లో 175కి 175 స్థానాల్లో వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయమని అవినాష్ ధీమా వ్యక్తం చేశారు. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 9వ డివిజన్ ఇన్‌చార్జి, ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు వల్లూరు ఈశ్వర ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌చార్జి గద్దె కళ్యాణ్, మండల అధ్యక్షుడు రిజ్వాన్, నాయకులు సుబ్బరాజు, కాళీ, శ్రీనివాస్, నాగరాజు, కన్నబాబు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యానికి మేలు



మురళీకృష్ణను సత్కరిస్తున్న లయోల సిబ్బంది

గుణదల(విజయవాడతూర్పు): ఒత్తిడిని అధిగమించి మెరుగైన ఆరోగ్యం సమకూరాలంటే యోగా, ప్రాణాయామం వంటి ప్రక్రియలు దోహదపడతాయని ఎన్టీఆర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్.మురళీకృష్ణ అన్నారు. ఆంధ్ర లయోల కళాశాల ఆవరణలో యోగాసనాలపై అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఆధునిక సమాజంలో వృత్తి, వ్యాపార, ఉద్యోగాల్లో ఉండే ప్రజలంతా ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఈ ఒత్తిడి కారణంగా మానసిక రుగ్మతలతో పాటు శారీరక బలహీనతలు తలెత్తుతున్నాయని చెప్పారు. వీటిని అధిగమించాలంటే యోగా, ప్రాణాయామం వంటి ప్రక్రియలు అవలంభించాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే పెద్దల మాటను పాటించాలని కోరారు. విద్యార్థులు యోగా చేయటం వలన ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. మానసిక ఒత్తిడి దూరమై జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. ఆత్మవిశ్వాసం పెరిగి మంచి ఫలితాలు సాధించగలుగుతారని చెప్పారు. ప్రతి రోజు యోగా చేయటం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్లో యోగాకు ప్రత్యేక స్థానం ఉందని, ప్రతి ఒక్కరూ దీని ఆవశ్యకతను తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇంటర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ రాజు, డిగ్రీ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు శుభ, పూనమ్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అత్తింటి వేధింపులపై ఫిర్యాదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): వివాహితను వేధింపులకు గురి చేస్తున్న అత్తింటి వారిపై కొత్తపేట పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫ్రైజర్‌పేట పెద్దిరాజు వీధికి చెందిన నాగోతి గాయత్రి, చలపతిరావులు భార్యభర్తలు. వీరికి 20 ఏళ్ల కిందట వివాహం కాగా ఇద్దరు సంతానం. కొంతకాలంగా గాయత్రిని చలపతిరావుతో పాటు అత్త, మావయ్య, బావ, ఆడపడుచులు వేధింపులకు గురి చేయడమే కాకుండా ఇంటి నుంచి వెళ్లిపోవాలని హింసించసాగారు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

సహకార కేంద్ర బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

పెనమలూరు: ప్రజలకు సహకార కేంద్ర బ్యాంకు అందిస్తున్న సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెదపులిపాక సొసైటీ సీఈఓ బి.రఘు అన్నారు. పెదపులిపాక గ్రామంలో కీర్తన కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో కళాజాతా నిర్వహించిన సందర్భంగా బుధవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, నాబార్డు సహకారంతో డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ బ్యాంకుల్లో పొదుపు ఖాతా ప్రారంభించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రజలు సహకార కేంద్ర బ్యాంకు అందిస్తున్నసేవలు, సౌకర్యాలు పొందాలని సూచించారు. పోరంకి సొసైటీ పరిధిలోనూ కళాజాతా నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు మంచినేని పరమేష్, వీఏఏ స్మైలీ, రైతులు పాల్గొన్నారు.

● కపోతాల కనువిందు



నగరంలోని పాత శివాలయం ఆవరణలో పెద్ద సంఖ్యలో పావురాలు కనువిందు చేస్తున్నాయి. ప్రతి రోజు నగర వాసులు పావురాలకు ఆహారం అందిస్తారు. ఈ క్రమంలో బుధవారం పావురాలకు ఆహారం ఇస్తున్న చిత్రాన్ని సాక్షి కెమెరా క్లిక్‌మనిపించింది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

కార్మికుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం



మాట్లాడుతున్న వెంకట రమణారావు

ఆటోనగర్(విజయవాడతూర్పు): జవహర్ ఆటోనగర్‌లోని కార్మికుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆటోమొబైల్ అసోసియేషన్(ఏటీఏ) అధ్యక్షుడు రాజనాల వెంకటరమణారావు అన్నారు. ఏటీఏ సర్వసభ్య సమావేశం బుధవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా రాజనాల మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా ఏటీఏ కార్మికుల పక్షంగా నిలబడి పనిచేస్తోందన్నారు. ఈ అసోసియేషన్‌లో 2,400 మంది సభ్యులు ఉన్నారన్నారు. పాలకవర్గం మరో 50 మందికి పైగా ఉన్నారన్నారు. అసోసియేషన్ ప్రతి ఏడాది కార్మికులకు ఉచితంగా మెడికల్ క్యాంప్‌లు నిర్వహిస్తోందని చెప్పారు. కార్మికుల నైపుణ్యత కోసం వివిధ కంపెనీలతో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. ఆటోనగర్‌లో నిర్మిస్తున్న తాగునీటి ట్యాంకు నిర్మాణ పనులు పూర్తి కావస్తుందని, త్వరలో కార్మికవాడకు తాగునీరు వస్తాయన్నారు. మౌలిక వసతుల కల్పనకు సంబంధించి ఉన్నతాధికారులతో మాట్లాడి అభివృద్ధిలో ముందుకు పోతామన్నారు. కొత్త ఆటోనగర్‌లో అంతర్గత రోడ్ల సమస్యను త్వరలో పరిష్కారం అవుతుందని చెప్పారు. సమావేశంలో అజెండా అంశాలన్నింటిని సభ్యులకు వివరించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు రాజనాల సమాధానం ఇచ్చారు. గత రెండేళ్ల జమా ఖర్చులను కోశాధికారి సయ్యద్ షాసాహెబ్ హుస్సేని చదివి వినిపించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి రావి రామచంద్రరావు, అర్జా సత్యన్నారాయణ, గంధం వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

హోంగార్డులకు యూనిఫాం అందజేత



గన్నవరం: స్థానిక పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న హోంగార్డులకు యూనిఫాంను డీఎస్పీ జయసూర్య చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ మాట్లాడుతూ హోంగార్డుల సంక్షేమం, ఆరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చెప్పారు. వారికి మెరుగైన వేతనాలతో పాటు ఉన్నత సదుపాయలను కల్పిస్తున్నామన్నారు. స్టేషన్‌లో పనిచేస్తున్న హోంగార్డులకు యూనిఫాం పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చిన సీఐ పి.కనకరావును డీఎస్పీ అభినందించారు. అనంతరం హోంగార్డులతో పాటు గన్నవరం సర్కిల్ పరిధిలోని అధికారులు, సిబ్బందికి భోజనాలు ఏర్పాటు చేశారు. సీఐ పి.కనకరావు, ఎస్ఐలు శ్రీనివాసరావు, నాగరాజు, నవీన్, సత్యనారాయణ, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో వనసమారాధన

విజయవాడరూరల్: నున్న గ్రామం చినకంచిలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగులు కార్తిక వనసమారాధన కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో బుధవారం జరుపుకొన్నారు. తొలుత సంప్రదాయబద్ధంగా ఉసిరిచెట్టు వద్ద దామోదర పూజను భక్తిశ్రద్ధలతో చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వనసమారాధనకు హాజరైన రిటైర్డ్ ఉద్యోగుల దంపతులు తమ పాతజ్ఞాపకాలను నెమరవేసుకొంటూ ఆటపాటలతో సంతోషకరమైన వాతావరణంలో గడిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పీఎస్ఎస్ఎస్ శాస్త్రి మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో ఇలాంటి వనసమారాధన కార్యక్రమాలను నిర్వహించుకోవడం ద్వారా అనుబంధాలు బలపడతాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ కోశాధికారి నాగరాజు, సిటీ అసోసియేషన్ కార్యదర్శి కేఎస్ హనుమంతరావు, ఉపాధ్యక్షుడు జనార్దన్‌సింగ్, కార్యదర్శి కొల్లి రామచంద్రరావు, కార్యవర్గ సభ్యులు పుల్లయ్య, రామ్మోహనరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



పోలీస్ అధికారులతో సమీక్షిస్తున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్ అధికారులతో బుధవారం సమీక్షించారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో రోడ్డు ప్రమాదాల నివారణకు రద్దీగా ఉన్న పలు ప్రాంతాలను గుర్తించి, ప్రయాణికుల సౌకర్యార్థం ట్రాఫిక్‌ను తగ్గించి ప్రమాదాలకు నివారణగా చర్యలకు పలు సూచనలు చేశారు. ఈ మేరకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎల్లప్పుడు రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రజల శ్రేయస్సు ప్రధానమని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు, సదుపాయాలు, చర్యలు తీసుకోటానికి వీఎంసీ సిద్ధంగా ఉందని అన్నారు. సమావేశంలో ఏడీసీపీ(ట్రాఫిక్) ప్రసాద్, ఏసీపీ(ట్రాఫిక్) వెంకటనారాయణ, ఏసీపీ(సౌత్) రవికిరణ్, ఏసీపీ(సెంట్రల్) భాస్కర్, కృష్ణలంక సీఐ ఎంవీ దుర్గారావు, వీఎంసీ డెప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ సిరన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(పార్క్స్) ఏఎస్ఎన్‌ప్రసాద్ పాల్గొన్నారు

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు



పోలీస్ అధికారులకు సూచనలిస్తున్న డీసీపీ విశాల్ గున్ని

పటమట(విజయవాడతూర్పు): నగరంలో ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి విజయవాడ కమిషనరేట్ పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఈస్ట్ జోన్ డెప్యూటీ పోలీస్ కమిషనర్ విశాల్ గున్ని, సెంట్రల్ ఏసీపీ భాస్కరరావు ఆధ్వర్యంలో పోలీసుల బృందం బుధవారం బెంజిసర్కిల్–పటమటలంక తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా డీసీపీ విశాల్ గున్ని మాట్లాడుతూ విజయవాడ అవుటర్ రింగ్ రోడ్డు పనులు పూర్తయితే నగరంపై కొంత వరకు ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఈ సందర్భంగా ఎక్కువగా ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రదేశాలను, రోడ్డు ఆక్రమణలను గుర్తించామని స్వల్ప మార్పులు చేసి ట్రాఫిక్‌ను నిరోధించేందుకు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించామని తెలిపారు. అధికారులందరితో కలిసి ట్రాఫిక్ సమస్యపై చర్చించి వారి సలహాలను తీసుకుంటామని, ప్రజలు, వాహనదారులు కూడా సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని, పబ్లిక్, పోలీస్‌ల ఇద్దరి సహకారంతోనే ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. అంతకుముందు పరిసర ప్రాంతాలైన ప్రధాన కూడళ్లను, బెంజ్ సర్కిల్, బందర్ రోడ్డు, ఏలూరు రోడ్డు, నేషనల్ హైవేపై సిగ్నల్స్‌లను పరిశీలించి అధికారులకు, సిబ్బంది తగు సూచనలు అందించారు. ఈ పర్యటనలో ట్రాఫిక్ ఏడీసీపీ డి.ప్రసాద్, 2వ ట్రాఫిక్ ఏసీపీ జె.వెంకట నారాయణ, సౌత్ ఏసీపీ డాక్టర్ బి.రవికిరణ్, ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సంకల్ప బలం ఉంటే వైకల్యం దూరం



పరికరాల పనితీరును వివరిస్తున్న విద్యార్థులు

గుణదల(విజయవాడతూర్పు): సంకల్ప బలంతో శారీరక బలహీనతలను, వైకల్యాన్ని అధిగమించవచ్చని ఆంధ్ర లయోల కళాశాల భౌతికశాస్త్ర విభాగాధిపతి జి.సహాయ భాస్కరన్ అన్నారు. ఆంధ్ర లయోల ఇంజినీరింగ్ కళాశాలలో దివ్యాంగుల కోసం సహాయ పరికరాలు అనే అంశంపై ప్రాజెక్ట్ ఎక్స్‌పోను బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. శారీరక బలహీనత ఉన్న విద్యార్థులు పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. దృష్టి లోపాలు, అంధత్వం ఉన్న విద్యార్థుల కోసం ఇంజినీరింగ్ విద్యార్థులు నూతన పరికరాలు రూపొందించడం అభినందనీయమన్నారు. అంధ విద్యార్థులకు విద్య వ్యవస్థలో ఉపయోగపడే దిశగా నూతన కంప్యూటర్, వాయిస్ మానిటర్, వర్చువల్ మౌస్‌ను ఆవిష్కరించడం హర్షణీయమని కొనియాడారు. ఈ కంప్యూటర్ అసిస్టెంట్ వాయిస్ కమాండ్స్ ద్వారా పని చేస్తుందని తెలిపారు. మాట్‌ల్యాబ్ టెక్నాలజీని ఉపయోగించి విద్యార్థులు ఈ పరికరాన్ని రూపొందించారు. ఇది దృష్టి లోపాలు ఉన్న విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. అనంతరం విద్యార్థులు ఈ అధునాతన కంప్యూటర్ పనితీరును వివరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఫాదర్ జోజిరెడ్డి, ప్రిన్సిపాల్ ఓ.మహేష్, అసిస్టెంట్ డైరెక్టర్ ఫాదర్ బాలస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుటుంబం నుంచే లింగ సమానత్వం రావాలి



మాట్లాడుతున్న దిశ పోలీస్‌స్టేషన్ సీఐ వాసవి

పటమట(విజయవాడతూర్పు): లింగ సమానత్వం అనేది కుటుంబ వ్యవస్థ నుంచే రావాలని, ప్రతి తల్లి కూడా తమ బిడ్డలను ఆడ మగ అనే తేడా లేకుండా పెంచాలని దిశా పోలీస్‌స్టేషన్ సీఐ వాసవి అన్నారు. స్టెల్లా కాలేజ్‌లో డిగ్రీ విద్యార్థినులకు లింగ సమానత్వం– ఒత్తిడిని జయించటం అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ వాసవి మాట్లాడుతూ.. స్త్రీ, పురుషుల మధ్య తేడాలు ఉండకూడదని, దీనిపై ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందని, లింగ నిర్ధారణ చేయటం నేరమని, అలాగే మహిళలు లింగ అసమానత్వం వల్ల హింసను ఎదుర్కొంటే చట్టాల ద్వారా శిక్షలు పడతాయన్నారు. మహిళలు, పిల్లల హక్కులు కాపాడటంలో వారికి భద్రత కల్పించటం రాష్ట్రంలో దిశ పోలీస్ స్టేషన్లు ఎంతగానో కృషి చేసి ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. మహిళలు బాలల హక్కులు పరిరక్షించటంలో యువత భాగస్వాములు కావాలని, ఆపద వచ్చినప్పుడు, 1098 కు లేదా 181కు ఫోన్ చేస్తే వారికి భద్రత కలిస్తామని తెలిపారు.

సమతుల్య ఆహారం తీసుకోవాలి..

మానసిక నిపుణురాలు మానస మాట్లాడుతూ అసమతౌల్యపు ఆహార అలవాట్లు, నిద్ర లేకుండా మేల్కోవటం, మొబైల్‌కు అడిక్ట్ అవటం, ఎక్కువసేపు మేల్కొని ఉండటం, జంక్ ఫుడ్ అధికంగా గా తీసుకోవటం వంటి పలు కారణాల వల్ల గుండె జబ్బులు అధికం అవుతున్నాయన్నారు. ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బులు వస్తున్నాయంటే అందుకు ఒత్తిడి ప్రధాన కారణమని, ఒత్తిడిని ఎదుర్కోవటానికి యోగ, మెడిటేషన్ చేయాలని సమతుల్య ఆహారం తీసుకోవాలని చెప్పారు. సరైన జీవన సరళిని అలవర్చుకోవటం ద్వారా ఒత్తిడిని జయించవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బాలల–మహిళల హక్కులు పరిరక్షించటం లో కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో చైల్డ్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ రమేష్, సెక్రటరీ, ప్రకాష్, ఇంటర్మీడియెట్ కో ఆర్డినేటర్ స్వప్న ఉన్నాం, పద్మావతి, శ్రావణ కృష్ణకుమారి పాల్గొన్నారు

ఆయుర్వేద ఆస్పత్రి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

కంకిపాడు: ఆయుర్వేద ఆసుపత్రి అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోలవెన్ను ఆయుర్వేద ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ పి.నీలిమ అన్నారు. కోలవెన్ను మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శొంఠి మాధవరావు ఆస్పత్రి ప్రాంగణంలో రాశివనం, నక్షత్రవనం, తులసీవనం ఏర్పాటుకు మొక్కలను బుధవారం అందించారు. కార్యక్రమంలో ఆయుర్వేద ఆస్పత్రి వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

✻ సందర్భం

గతంలో ఎం.ఎల్.ఏ అయిన ఒక పెద్ద హీరో స్త్రీల గురించి అసభ్యంగా మాట్లాడి అసెంబ్లీలో సంజాయిషీ ఇచ్చాడు. డెబ్బయి ఏళ్లు దాటిన ఒక సీనియర్ నటుడు నోరు పారేసుకుని పరువు పోగొట్టుకున్నాడు. పార్లమెంట్ సభ్యుడుగా ఉన్న మరో నటుడు స్త్రీల దుస్తుల గురించి సుద్దులు చెప్పి నిరసన ఎదుర్కొన్నాడు. ఇప్పుడు తమిళ నటుడు మన్సూర్ అలీఖాన్. సెలబ్రిటీలుగా ఉన్నవారు ఎంతో బాధ్యతగా ఉండి యువతకు మార్గం చూపేలా ఉండాలి. వారు ఇలా తగలడితే స్త్రీలతో ఎలా వ్యవహరించాలో ఇంటినే బడిగా మార్చి తల్లిదండ్రులు నేర్పించాల్సి ఉంటుంది. అయితే ఇంటి ఆడవారికి తండ్రి, భర్త గౌరవం ఇచ్చి మాట్లాడుతున్నారా అనేది ప్రశ్న.

మగవారూ... భాష జాగ్రత్త



త్రిష



మన్సూర్ అలీఖాన్

అతడో ప్రసిద్ధ నటుడు. 'మా బ్లడ్డు వేరు మా బ్రీడు వేరు' అంటుంటాడు. కాని ఒక సభలో అభిమానులను చూసి పూనకం వచ్చి స్త్రీల గురించి అశ్లీల మైన వ్యాఖ్యలు చేశాడు. వందల సినిమాల్లో తండ్రిగానో బాబాయిగానో వేసిన ఒక నటుడు 'స్త్రీల మీద మీ అభిప్రాయం ఏమిటి?' అని సభలో యాంకర్ అడిగితే పరమ రోతగా సమాధానం ఇచ్చాడు. ఇక నటుడుగా, రియల్టర్‌గా గుర్తింపు పొందిన మరో పెద్ద మనిషి పార్లమెంట్ మెంబర్ అయ్యాక పార్లమెంట్‌లో నిలబడి మరీ 'స్త్రీల దుస్తుల వల్లే వారికి సమస్యలు వస్తున్నాయి' అన్నాడు.

స్త్రీలను ఏదో ఒకటి అనేయొచ్చు, అంటే వాళ్లు పడతారు, అనడానికే మేము పుట్టాము అనే చులకనభావం పురుష సమాజంలో నరనరాన జీర్ణించుకుని పోబట్టే ఈ ప్రతిఫలాలు. అదృష్టవశాత్తు ఇలాంటి వ్యాఖ్యలకు వెంటనే నిరసన పెల్లుబుకుతున్నా పురుషుల నోటి దురుసు తగ్గడం లేదు. తాజాగా తమిళ నటుడు మన్సూర్ అలీఖాన్ ఇటీవల త్రిషతో 'లియో' సినిమాలో నటించిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ 'ఆమె హీరోయిన్ అని తెలిశాక (గత సినిమాల్లో తాను చేసిన) బెడ్‌రూమ్ సీన్ ఉంటుందని ఆశపడ్డాను' అని వ్యాఖ్యానించాడు. 'ఇది సినిమా లాంగ్వేజ్' అని మన్సూర్ అనుకుని ఉండొచ్చుగాని దానిలోని అశ్లీల ధ్వనికి త్రిష రియాక్ట్ అయ్యింది. 'ఇతనితో ఇంకెప్పుడూ సినిమాల్లో నటించను' అని చెప్పింది. ఆ తర్వాత చినికి చినికి గాలివానై ఇప్పుడు మన్సూర్ మీద కేసు బుక్ అయ్యేంతగా వెళ్లింది. మగవాళ్లు 'సరదాగా మాట్లాడుతున్నామని' అనుకుంటూ కూడా స్త్రీలను కించపరిచే వ్యాఖ్యలు చేస్తారు. సరదాగా కించపరచడం ఏమిటో... కించపరచడం ఎలాంటి సరదానో వీరే చెప్పాలి.

ప్రసిద్ధులే దారి తప్పితే

రాజకీయ నేతలు, సినిమా నటులు, క్రీడాకారులు, వ్యాపారవేత్తలు... ఇలా సమాజంలో గుర్తింపు పొందినవారు స్త్రీల పట్ల మరింత గౌరవంతో మెలగుతూ ఆదర్శంగా నిలవాలి. కాని చాలాసార్లు రాజకీయ నాయకుల దగ్గరి నుంచి అన్ని రకాల ప్రముఖులు ఏదో ఒక సందర్భంలో చులకన మాటలు మాట్లాడుతూ కుసంస్కారాన్ని ప్రదర్శిస్తున్నారు. ఉత్తరాదిలో మంత్రులు 'మేం వేసిన రోడ్లు ఫలానా హీరోయిన్ బుగ్గల్లా ఉంటాయి' అంటూ వదరుతుంటారు. సల్మాన్ ఖాన్ 'సుల్తాన్' సినిమాలో కుస్తీ వీరుడిగా నటించి 'ఈ సినిమాలో కుస్తీలు చేస్తే రేప్ జరిగినంత పనయ్యింది నాకు' అని వ్యాఖ్యానించి మొట్టికాయలు తిన్నాడు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ఒక మాజీ మంత్రి ప్రస్తుత మంత్రిగా ఉన్న నటిపై దారుణమైన వ్యాఖ్యలు చేసి కోర్టు కేసును ఎదుర్కొనబోతున్నాడు.

బాల్యం నుంచి భావజాల ప్రభావం

'కుటుంబంలో తండ్రి (మగాడు) ముఖ్యం' అనే భావన బాల్యం నుంచి పిల్లల్లో ఎక్కించడం ద్వారా పురుష సమాజం తన ఆధిక్యతను స్త్రీలపై ఆధిపత్యాన్ని కొనసాగించేలా చేస్తుంది. తండ్రిని 'మీరు' అని, తల్లిని 'నువ్వు' అని అనడంలో ప్రేమ, గౌరవం, దగ్గరితనం ఉన్నా 'నువ్వు' అనడం వల్ల 'లెక్క చేయవలసిన పని లేదు' అనే భావన కలిగితే కష్టం. తిట్లు, బూతులు అన్నీ స్త్రీలను అవమానించేవే. వాటిని విని, పలికి స్త్రీల పట్ల అలా మాట్లాడవచ్చు అనుకుంటారు మగవారు. ఇంట్లో చెల్లెని, అక్కని, తల్లిని తండ్రి అదుపు చేసే తీరు చూసి, తామూ బయట స్త్రీలను అలాగే అదుపు చేయవచ్చనుకుంటారు. ఫైటర్ జెట్స్‌ను స్త్రీలు నడుపుతున్న ఈ కాలంలో కూడా 'మేమేమీ గాజులు తొడుక్కోలేదు', 'మూతి మీద మీసముంటే రా'లాంటి పౌరుష వచనాలను పురుషులు ఇంకా పలికేటంత వెనుకబాటుతనంలో ఉండటం విషాదకరం. శారీరక పరిమితులు ఉన్నంత మాత్రాన స్త్రీలు బలహీనులు, పురుషులు బలవంతులు కాబోరు.

తల్లిదండ్రులూ జాగ్రత్త

అబ్బాయిలను ఆడపిల్లలను గౌరవించేలా పెంచడం, టీనేజ్‌లో ఉన్న అబ్బాయిలకు సరైన కౌన్సెలింగ్ ఇవ్వడం ఇప్పటి తల్లిదండ్రుల తక్షణ కర్తవ్యం. చట్టాలు పకడ్బందీగా ఉన్న ప్రస్తుత రోజుల్లో తెలిసో తెలియకో అహంకారంతోనో పరుష వ్యాఖ్య, అసభ్య చేష్ట నేరుగా కాని సోషల్ మీడియాలోగాని చేస్తే వారు ప్రమాదంలో పడతారని హెచ్చరించాలి. చైతన్యం పెరిగింది. అబ్బాయిలూ భాష జాగ్రత్త.

న్యూస్ మేకర్

ఫైనల్ మ్యాచ్‌లో మన జట్టు ఓటమి చెందిన బాధలో ఆమె పెద్దగా ఎవరికంటా పడలేదుగానీ... ఆ తరువాత మాత్రం 'ఎవరీ అమ్మాయి?' అనుకున్నారు చాలామంది. గెలుపు తరువాత ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు పక్కన ప్రముఖంగా కనిపించిన ఆ అమ్మాయి పేరు... ఊర్మిళా రోసారియో. ఎవరీ ఊర్మిళ?

అవును... మన అమ్మాయే!





తల్లిదండ్రులతో ఊర్మిళ



వన్స్ అపాన్ ఏ టైమ్... కుటుంబ సభ్యులతో... (కింది వరసలో మధ్యలో)

ఊర్మిళా రోసారియో ఆస్ట్రేలియన్ క్రికెట్ టీమ్ మేనేజర్. ఆమె తల్లిదండ్రులు ఐవీ, వాలెంటైన్ రోసారియోలది కర్ణాటకలోని మంగళూరుకు సమీపంలోని కిన్నిగోలి ప్రాంతం. ఐవీ, వాలంటైన్‌లు ఖతార్‌లోని దోహాలో ఉద్యోగం చేస్తున్న కాలంలో ఊర్మిళ జన్మించింది.

ఊర్మిళకు చిన్నప్పటి నుంచి ఆటలు అంటే చాలా ఇష్టం. స్కూలు రోజుల్లో క్రికెట్ కంటే బాస్కెట్‌బాల్, టెన్నిస్ బాగా ఆడేది. బంగీ జంపింగ్ అంటే ఇష్టం. ఖతార్ టెన్నిస్ ఫెడరేషన్‌లో మూడు సంవత్సరాలు పనిచేసింది.

కార్నెగీ మెలన్ యూనివర్శిటీలో బీబీఏ చేసిన ఊర్మిళ ఆ తరువాత ఆస్ట్రేలియా మహిళా క్రికెట్ జట్టుకు మేనేజర్‌గా పనిచేసింది. ఒక నాన్-ఆస్ట్రేలియన్‌కు టీమ్ మేనేజర్ బాధ్యతలు అప్పగించడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. ఫుట్‌బాల్ ప్రపంచకప్ నేపథ్యంలో క్రికెట్ నుంచి కొన్ని నెలల పాటు విరామం తీసుకొని ఖతార్‌లో ఫుట్‌బాల్ స్టేడియం నిర్వాహణ బాధ్యతలు చూసుకుంది.

ఆ తరువాత మళ్లీ ఆస్ట్రేలియాకు వచ్చింది.

ఆస్ట్రేలియా మహిళా క్రికెట్ జట్టు మేనేజర్‌గా ఊర్మిళ పని తీరు, హిందీ, కన్నడ, కొంకణి... మొదలైన భారతీయ భాషలలో నైపుణ్యం వరల్డ్‌కప్ టూర్‌లో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు మేనేజర్‌గా ఎంపిక చేయడానికి కారణం అయింది.

ఏడు సంవత్సరాల క్రితం ఊర్మిళ తల్లిదండ్రులు దోహా నుంచి మన దేశానికి వచ్చారు. కాఫీ ఎస్టేట్ కొనుగోలు చేసి కర్ణాటకలోని సకలేష్‌పూర్‌లో స్థిరపడ్డారు.

'క్రికెట్‌తో ఒకప్పుడు నాకు పెద్దగా పరిచయం లేదు. అలాంటి నాకు క్రికెట్‌తో ఇంత అనుబంధం ఏర్పడడం ఆశ్చర్యంగా ఉంది' అని నవ్వుతూ అంటుంది ఊర్మిల.

నవ్వడం సరే,
క్రికెట్ టీమ్ మేనేజర్ అంటే మాటలా?

ఒక్కమాటలో
చెప్పాలంటే...
'రెస్పాన్సిబుల్ ఫర్ ఎవ్రీథింగ్'
దీనిలో వందకు వంద మార్కులు కొట్టేసింది ఊర్మిళ.

ఊర్మిళ గత మార్చిలో తల్లిదండ్రులను చూడడానికి మనదేశానికి వచ్చింది. ఊర్మిళ ఇక్కడ ఉంటే కాఫీ ఎస్టేట్‌లో చిన్న చిన్న పనులు కూడా చేస్తుంది. ఆమె పక్కన ఉంటే తల్లిదండ్రులకు పండగే. కూతురి ఉన్నతి గురించి పెద్దగా మాట్లాడకపోయినా 'ఫైనల్ మ్యాచ్ చూడడానికి అహ్మదాబాద్‌కు వెళ్లాలనుకున్నాం. దురదృష్టవశాత్తు మా ఎస్టేట్ దాటి వెళ్లలేకపోయాం' అంటున్నారు ఊర్మిళ తల్లిదండ్రులు.

ఫైనల్ మ్యాచ్ మిస్ అయితే ఏమిటి?
ఏదో ఒకరోజు కాఫీ ఎస్టేట్‌కు ఊర్మిళ వస్తుంది కదా!
ఆ మ్యాచ్‌ను కళ్లకు కడుతుంది కదా! ఇక దిగులెందుకు!!

ఈ వెడ్డూరం చూశారా!

వెడ్డింగ్ విత్ టికెట్!

కొంతమంది ఎంతోఘనంగా జరుపుకునే తమ పెళ్లి వేడుకల వీడియోలను అమ్ముకుంటూ డబ్బులు సంపాదించడం ఇప్పటి ట్రెండ్‌గా మారింది. ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు తమ పెళ్లి వీడియోలను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. వీరిలానే సెలబ్రిటీ హోదాలేని వారు సైతం విదేశీయులకు పెళ్లి టికెట్లు అమ్మి వెడ్డింగ్ పర్యాటకానికి తలుపులు తెరుస్తున్నారు.

భారతదేశ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. అందుకే చాలా మంది విదేశీయులు ఇక్కడి సంస్కృతిని తెలుసుకునేందుకు ఆసక్తి కనబరుస్తుంటారు. విదేశాలతో పోలిస్తే ఇండియాలో ఎంతో శాస్త్రోక్తంగా పెళ్లిళ్లు జరుగుతాయి. ఈ పెళ్లిళ్లను చూసేందుకు విదేశీయులు చాలా ఉత్సాహం చూపుతారు. పెళ్లి సంప్రదాయాలు, రకరకాల రుచికరమైన వంటకాలను టేస్ట్ చేసేందుకు తహ తహలాడుతుంటారు. అందుకే ఏ మాత్రం అవకాశం చిక్కినా వెంటనే వచ్చి ఇండియాలో వాలిపోతుంటారు. ఇందుకు ఎంత డబ్బు ఖర్చు పెట్టడానికైనా వెనుకాడరు. ఈ అభిరుచినే మన భారతీయ జంటలు, వెడ్డింగ్ ప్లానర్స్ సొమ్ము చేసుకుంటున్నారు. దీనికోసం ప్రత్యేకంగా వెబ్‌సైట్లూ నడుపుతున్నారు. వెడ్డింగ్ ఇన్విటేషన్‌ను టికెట్‌గా చూపిస్తూ నిశ్చితార్థం నుంచి, మెహందీ, సంగీత్, హల్దీ ఇలా ఒక్కో వేడుకకి ఒక్కో రేటుని చెబుతూ పర్యాటకులను ఆకర్షిస్తున్నారని వెడ్డింగ్ ప్లానర్స్ చెబుతున్నారు.



జాయిన్ మై వెడ్డింగ్...

పెళ్లి చేసుకునే జంట సొంతంగా జాయిన్ మై వెడ్డింగ్ పేరుతో అకౌంట్‌ను క్రియేట్ చేస్తారు. ఈ వెబ్‌సైట్‌లో పెళ్లికొడుకు, పెళ్లికూతురు ఇద్దరి ఫోటోలు, పెళ్లి తేదీ, ఎన్నిరోజులు వేడుకలు జరుగుతాయి.. ఏ రోజు ఏ కార్యక్రమాలు నిర్వహిస్తారు... వంటి వివరాలను అప్‌లోడ్ చేస్తారు. పెళ్లిలో పెట్టే భోజనం వెజ్, నాన్‌వెజ్, మందు, చిందు ఉంటే అదీ చెబుతారు. ఇవేగాక డ్రెస్ కోడ్, అక్కడ మాట్లాడే భాష, వేడుక జరిగే ప్రదేశం అడ్రస్‌తోపాటు ఫోన్ నంబర్, బ్యాంక్ అకౌంట్ నంబర్‌ను ఇస్తారు. విదేశీ పర్యటనలో ఉన్న వారికి ఈ పెళ్లి తేదీలు జత కుదిరితే టికెట్స్ బుక్ చేసుకుని వచ్చేసి మరీ పెళ్లి బ్యాండ్ బాజా, బారాత్‌లను ఎంజాయ్ చేస్తున్నారు.

ఒక్కరోజుకి పన్నెండు వేలపైనే...

ఎంతో ఆడంబరంగా జరిగే మన వివాహ వేడుకలను చూడడానికి పర్యాటకులు రోజు కోసం 150 డాలర్ల టికెట్‌ను సంతోషంగా కొనేస్తున్నారు. మన రూపాయలలో పన్నెండు వేలకు పైనే. ఇక పెళ్లి పూర్తి తతంగం మొత్తం అంటే రెండు రోజులు చూడాలంటే 250 డాలర్లు చెల్లించాలి (రూ.20 వేలకుపైన). ఒకటీ, రెండూ కాదు ఐదు రోజుల పెళ్లి చూడాలంటే ప్రత్యేక వెడ్డింగ్ ప్యాకేజీ టికెట్ కొనాల్సిందే. ఇలా పదిమంది విదేశీ అతిథులు పెళ్లికి వచ్చారంటే పెళ్లిలో కొన్ని ఖర్చులకు సరిపడా డబ్బు సమకూడినట్లే! అందుకే ఎక్కువ మంది వెడ్డింగ్ టూరిజంపైన ఆసక్తి కనబరుస్తున్నారు.

తొలిసారి...

హంగేరియన్- ఆస్ట్రేలియన్ సంతతికి చెందిన ఒర్సి పర్కాణి తొలిసారి 2016లో 'జాయిన్ మై వెడ్డింగ్' పేరిట వెబ్‌సైట్‌ను క్రియేట్ చేసింది. అప్పుడు ఇది ఒక చిన్న స్టార్టప్. కానీ ఇప్పుడు ఇది ట్రెండ్‌గా మారింది. ఈ ఏడాది ఆగస్టు 19న పర్యాటక మంత్రిత్వ శాఖ వెడ్డింగ్ టూరిజంను ప్రారంభించింది. వెడ్డింగ్ టూరిజం ద్వారా భారతీయులేగాక, విదేశీయులు సైతం ఇక్కడికి వచ్చి ఇక్కడి సంప్రదాయాలకు తగ్గట్టుగా పెళ్లి వేడుకలు జరుపుకోవచ్చని చెబుతూ వెడ్డింగ్ టూరిజాన్ని ప్రోత్సహిస్తోంది. బీచ్ వెడ్డింగ్, నేచర్ వెడ్డింగ్, రాయల్ వెడ్డింగ్, హిమాలయన్ వెడ్డింగ్ థీమ్‌ల పేరిట ప్రచారం నిర్వహిస్తోంది. ఈ ట్రెండ్‌కు మంత్రిత్వ శాఖ ప్రోత్సాహం బూస్టర్‌గా పనిచేసి ఇండియాలో వెడ్డింగ్ వ్యాపారం వృద్ధిలోకి రాబోతుంది. ఇంకెందుకాలస్యం... మీ ఇంట్లో జరిగే పెళ్లివేడుకలకు వెడ్డింగ్ టూరిజంను జోడించి మరింత కలర్‌ఫుల్‌గా జరుపుకోండి.

సెర్మనీ గైడ్...

విదేశీయులను పెళ్లికి పిలవడమేగాక, వారికి అతిథి మర్యాదల్లో లోటు లేకుండా చూసుకోవడం ఈ వెడ్డింగ్ టూరిజం ప్రత్యేకత. వేడుక లో జరిగే ప్రతి విషయం, పర్యాటకులకు వచ్చే సందేహాలు నివృత్తి చేసేందుకు సెర్మనీ గైడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు." ప్రస్తుతం రాజస్థాన్, ఢిల్లీ, ముంబైలలో ఈ వెడ్డింగ్ టూరిజం పెరుగుతోంది. రాజస్థాన్‌లోని చిన్నటౌన్లలో జరిగే వేడుకలకు విదేశీయులు ఆసక్తి చూపుతున్నారు. జోధ్‌పూర్, జైపూర్, జైసల్మేర్, ఉదయ్‌పూర్‌లలో జరిగే రాయల్ ఇండియన్ వెడ్డింగ్స్‌కు డిమాండ్ ఇంకా ఎక్కువగా ఉంది" అని వెడ్డింగ్ ప్లానర్స్ చెబుతున్నారు.

బ్యూటిప్స్

ముడతలు మచ్చలు పోవాల్సిందే...



కళ్లకింద ఏర్పడిన నల్లటి వలయాలు, ముడతలు, మచ్చలు అందమైన ముఖారవిందాన్ని పాడుచేస్తాయి. ఈ చిట్కాలు పాటిస్తే మీ సమస్యకు పరిష్కారం దొరికినట్లే...



- రాత్రి పడుకునేముందు కొద్దిగా అలోవెరా జెల్‌ను తీసుకుని కళ్ల కింద రాసి మర్దన చేసి పడుకోవాలి. ఉదయాన్నే నీటితో కడిగేయాలి.
- విటమిన్ ఇ ఆయిల్ కొల్లాజెన్ బూస్టర్‌గా పనిచేసి కళ్లకింద రక్తప్రసరణ చక్కగా జరిగేందుకు తోడ్పడుతుంది. రాత్రి పడుకునే ముందు విటమిన్ ఇ ఆయిల్‌ను కళ్లకింద రాసి మర్దన చేయాలి.



- పై రెండూ అందుబాటులో లేని వారు కనీసం కొబ్బరి నూనెను అయినా



కళ్లకింద రాసుకుని మర్దన చేసుకోవాలి. ఉదయాన్నే కడిగేయాలి. ఈ మూడింటిలో ఏ ఒక్క చిట్కానైనా క్రమం తప్పకుండా పాటిస్తే కొద్దిరోజుల్లోనే ముడతలు, మచ్చలు పోయి ముఖారవిందం బాగుంటుంది.

గెలుపు దారి

వ్యాపారానికి సంబంధించిన ఐడియాలు ఏకాంతంగా కూర్చొని ఆలోచిస్తేనే వస్తాయి... అనే గ్యారెంటీ లేదు. వ్యాపార విజయాలు ఫలానా వయసుకు మాత్రమే పరిమితం... అనే నియమాలేవీ లేవు. నగలు అంటే బంగారమే... అనే శాసనం ఏదీ లేదు. ఇందుకు ఉదాహరణ ముంబైకి చెందిన హేమా సర్దా...

వెదురు నగల వెలుగుల్లో...

కొన్ని సంవత్సరాల క్రితం... ఢిల్లీలో జరిగిన హస్తకళల ప్రదర్శనకు హాజరైంది హేమా సర్దా. వినూత్నంగా కనిపించిన అస్సామీ బ్యాంబూ జ్యువెలరీని కొనుగోలు చేసింది. ఈ వెదురు నగలు తనకు ఎంతగా నచ్చాయంటే 65 సంవత్సరాల వయసులో 'బ్యాంబు అండ్ బంచ్' రూపంలో డైరెక్ట్-టు-కన్జ్యూమర్(డీ2సీ) బ్రాండ్‌కు శ్రీకారం చుట్టేంతగా. అస్సాంలోని గిరిజనులు తయారు చేసిన అందమైన వెదురు నగలను తన బ్రాండ్ ద్వారా విక్రయిస్తుంది హేమ. మన దేశంలో జువెలరీ అంటే బంగారం, వెండి... అనే అభిప్రాయాన్ని తన బ్రాండ్ ద్వారా మార్చే ప్రయత్నం చేస్తోంది. బయటి ప్రపంచానికి అంతగా తెలియని వెదురు నగలను ప్రాచుర్యంలోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది.

రకరకాల ప్రాంతాలలో తమ ప్రొడక్స్‌కు సంబంధించి ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేసింది. మౌఖిక ప్రచారం ద్వారా వెదురు నగల అమ్మకాలు ఊపందుకున్నాయి.

పదిహేను వేలతో వ్యాపారం ప్రారంభించి తన బ్రాండ్‌ను లాభాల బాట పట్టించింది హేమ. వ్యాపార వృద్ధికి సోషల్ మీడియాను ప్రధాన వేదికగా మలుచుకుంది. తమ బ్రాండ్‌కు చెందిన వెదురు నగల చిత్రాలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసేది. దీంతో ఎక్కడెక్కడి నుంచో ఆర్డర్లు రావడం మొదలైంది.

సంప్రదాయ వెదురు ఆభరణాలకు మోడ్రన్ ట్విస్ట్ ఇచ్చి కొనుగోలుదారులను ఆకట్టుకునేలా చేయడంలో హేమ విజయం సాధించింది. నాణ్యమైన వెదురును కొనుగోలు చేసి అస్సాంలోని ట్రైబల్ ఆర్టిస్ట్‌ల దగ్గరికి పంపుతుంది.

'అరవై అయిదు సంవత్సరాల వయసులో మార్కెట్ తీరుతెన్నులను గురించి తెలుసుకోవడం కష్టమే కావచ్చు. ఈ వయసులో అవసరమా అని కూడా అనిపించవచ్చు. అయితే నేను ఎప్పుడూ అలా అనుకోలేదు. కొన్నిసార్లు ప్రయాణమే పాఠాలు నేర్పుతుంది. నా విషయంలోనూ ఇదే జరిగింది. మొదట్లో మా బ్రాండ్ పెద్దగా సక్సెస్ కాలేదు. జరిగిన తప్పులను సవరించుకొని ముందుకు వెళ్లాను' అంటుంది హేమ.

కోడలు తాన్య సహాయంతో మార్కెట్ ప్లేస్‌లను లొకేట్ చేయడం నుంచి సోషల్ మీడియా మార్కెటింగ్, ఫొటోగ్రఫీ వరకు ఎన్నో విషయాలు నేర్చుకుంది హేమ.

'నాణ్యమైన నగల అలంకరణకు బంగారమే అక్కర్లేదు అని చెప్పడానికి బ్యాంబూ జువెలరీ ఉదాహరణ. డబ్బు సంపాదన కోసం ఈ వ్యాపారం ప్రారంభించలేదు. వినూత్నమైన కళను ప్రజలకు చేరువ చేయాలనేది నా ప్రయత్నం' అంటుంది హేమా సర్దా.



హేమా సర్దా

